REGISTERED NO. 1118

విడివత్రిక అణా.

ఆంధ్రులకు అద్వితీయమగు
మ్యూచువల్ భీమాసంస్థ
ఏజన్సీ ఆర్గనైజరుపదవులకు, భీమా నదుపాయములకు పేరెన్నిక గాంచినది
హిందూస్థాన్ మ్యూచువల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్.,
మచిలీపట్టణము.

త్వరలో వస్తున్నది!
జయా ఫిల్ము వారి

"మహానంద"
(శ్రీమతి కృష్ణవేణి)

కావలెను.
చీరెలు, చద్దార్లు, డ్రేపర్సు మున్నగు పట్టు గడ్డలును, ఉన్ని సడ్డలు, జీతము, కమిషన్ పద్ధతిపై అమ్ముటకు ఏజెంట్లు కావలెను. పూర్తి వివరములకొరకు దిగువ అడ్రెసునకు వ్రాయుడు
BHARAT KNITTING WORKS, (Regd)
Ludhiana, (Punjab)

కావలెను.
విశాఖపట్టణం డిస్ట్రిక్టుబోర్డు
విశాఖపట్నం జిల్లాబోర్డువారిచే విశాఖపట్నమునందు సెంట్రల్ ఆయుర్వేదిక్ ఫార్మసీ నెలకొల్పబడినన్న సందర్భమున ఆయుర్వేద వైద్యశాఖలో ఈదిగువ ఉనహరింపబడిన ఉద్యోగములందు పని చేయుటకొరకువారి వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
(1) మెడికల్ ఆఫీసరు: ఫార్మసీ పనిలో అనుభవము కలిగి ఏ తరగతిక్రింద రిజిస్టరు కాబడినవారు అవసరము. జీతము స్కేలు రు 40–3/2–70.
(2) ఇద్దరు కంపౌండర్లు: నిర్ణీతమైన అర్హత కలిగినవారు అవసరము- బోర్డు వారిచే యేర్పాటుచేయబడు జీతము స్కేలునకు,
(3) ఫార్మసీ పని తెలిసిన యిద్దరు అప్రెంటెంట్లు. జీతము స్కేలు రు 12–1/2–18.
(4) హైయర్ బుక్ కీపింగ్ లేక దానితో సమానమైన అర్హత కలిగిన ఒక సుమస్తా అకౌంటెంటు
జీతము స్కేలు రు 30–3/2–45–2½/2–50
నెం. 1, 2 ఐటెంలు తాలూకు ఉద్యోగములకు ఫార్మసీపనిలో అనుభవము కలిగి ఏ తరగతి క్రింద రిజిస్టరు కాబడిన (యల్. ఐ. యం.) లకును మూడు తరములుమండి యింటిసైద్యవృత్తి కలిగినవారికిని ప్రాముఖ్యత యొసగబడును.
దరఖాస్తులు ఈ దిగువ సంతకము చేసినవారికి 1939 సంవత్సరము ఏప్రిల్ 25-వ తేదిన గాని అంతకు ముందుగాని చేరునట్లు పంపబడవలెను.
జిల్లాబోర్డు ఆఫీసు, విశాఖపట్నము. 5-4-1939.
పియల్. నరసింహారాజు, ప్రెసిడెంటు, విశాఖపట్నం జిల్లాబోర్డు.

31h 226

ANDHRA PATRIKA DAILY.

Post Box No. 212 — Founder - K. NAGESWARA RAO — Telephone No. 2544

సంపుటము ౨౬ Vol. 26 | చెన్నపట్టణము 1939-వ సం॥ ఏప్రిల్ నెల 12-వ తేది బుధవారము MADRAS WEDNESDAY 12th APRIL 1939 | సంచిక ౧౦ No. 10

అమృతాంజనము
40 సంవత్సరముల ప్రఖ్యాతిగల
అమృతాంజనము



లక్షలకొలది ప్రజలచే ఉపయోగింపబడుచున్నది!
అన్నినొప్పులను బాధలను అరికట్టు భారతీయ పోలీసు భటుడు
అమృతాంజనము వ్యాప్తమగుచున్నది.

వేలము.
రాసప్పచెట్టి వీధిలో నెం. 1 మొదలు 80-వ వరకు ముఖ్యమైన బజారు అంగళ్లు, ఈవినింగ్ బజారు వీధిలో నెం. 33 మొదలు 54 వరకున్ను, వీరరాజ మొదలి వీధి, మద్రాసులో నెం. 2/264 మొదలు 270 వరకున్ను (చాపలబజారు వగైరా సుమారు నెల 1-కి 1,400 రూపాయిలు అద్దెల నొసగు కొట్లు) 1939-వ సంవత్సరం ఏప్రిల్ నెల 17-వ తేది సోమవారమునాడు సాయంత్రము 5 గంటల 15 నిమిషములకు ఆ కొట్లవద్దనే తేనఖాదారుని సలహాల ననుసరించి ముత్రే అండ్ కో, 5 నెంబరు తంబుచెట్టివీధి, మద్రాసువారిచే బహిరంగముగా వేలము వేయబడును.

కావలెను.
ఆంధ్ర జిల్లాలలో
జిల్లా ఆర్గనైజర్లు, ఇన్‌స్పెక్టర్లు కావలెను. కొద్ది వ్యాపారము పూచీ ఇవ్వవలసి యున్నది. ధారాళమైన ప్రతిఫలము పద్ధతులు. శాశ్వతమైన సంబంధము. ముందు మంచిలాభము. ఇతర వివరములకొరకు ఈ దిగువ అడ్రెసునకు వ్రాయుడు: జే. ఏ. చౌదరిగారు,
ఏజెన్సీల సూపరింటెండెంటు,
ఇంగుపల్లి. (కృష్ణా జిల్లా) లేక
విజయలక్ష్మి జనరల్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
హెడ్డాఫీసు: 4/105, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

మానసోల్లాసినీ మాత్రలు
30 మాత్రలు 0-10-0
పోస్టుఖర్చులు రు. 0-9-0.
వెలసులభము! గుణ మధికము!
(పోస్టుఖర్చులు ప్రత్యేకము)
శరీరములో ఉష్ణాధిక్యముచే కలిగెడి పైత్యకాలకు ఈమాత్రలు దివ్యామృతము. అజీర్ణము, అరుచి, ఆవులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము) చెక్కిళ్లు, సర్వాంగములయందు జలతుయము, పిక్కలు, పార్శ్వములు, శిరస్సు, వ్రేళ్లు, అస్థులు మొదలగు వానియందు గలిగెడి నొప్పులను బోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు దెచ్చును.
ఈ మాత్రలు మేహవాత నొప్పులను వెంటనే మాన్పును. ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుభవ బౌషధ మనుటచేత పరమహంసక్రియ యని చెప్పవచ్చును. ఒక సారి వాడిచూచిన నిజము తెలియగలదు.
చిరునామా:—
ఆయుర్వేద వైద్యనిలయం,
ఎలకట్టు, నిడుమోలుపోస్టు, (కృష్ణాజిల్లా)

మీరు యెక్కడఉన్నను పరవాలేదు
మీరు మాకంపెనీయొక్క రోజుకు ఒకఅణా పాలిసీలను విక్రయించి మీరాబడిని పెంపొందించుకొనవచ్చును. ఈసరికే 27,000 పాలిసీలకు పైగా అమలులో నున్నవి. మా పాలిసీహోల్డర్లకు డబ్బును కూడబెట్టు అందమైన గడియారములను మేము ఇచ్చెదము.
పూర్తి వివరములకొరకు నేడే వ్రాయుడు.
బ్రాంచి మేనేజరు,
ది పీపిల్సు ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
30, మూర్‌స్ట్రీట్, జి. టి., మద్రాసు.

ది సౌత్ ఇండియా కో-ఆపరేటివ్
ఇన్సురెన్సు సొసైటీ లిమిటెడ్,
హెడ్ ఆఫీసు: మద్రాసు.
(కో-ఆపరేటివ్ సొసైటీస్ ఆక్టుక్రింద రిజిస్టరు కాబడినది)
ప్రెసిడెంటు:- గౌ॥ వి. రామదాస్ పంతులుగారు, బి. ఏ., బి. యల్.
డబ్బు పెట్టుబడి
వృద్ధాప్యమునందు మీకు, మీపై ఆధారపడి యున్నవారికి ద్రవ్యసదుపాయము నొసగ యెత్నేటును సంపాదించుటకు మా పాలిసీలు మీకు తోడ్పడును.
మరియు ఈ సొసైటీ పాలిసీని మా పేరిట ఉంచినచో తక్కువ వడ్డీ యేర్పాటుతో ముఖ్యమైన నగరములందు మీరు ఇల్లు కొనదలచినయెడల మేము ద్రవ్యసదుపాయము చేయుట కెంతేయు సంతసించెదము.
వివరములను తెలిసికొనగలరు.
వి. వెంకటాచలం, యం. ఏ., బి. యల్.,
కార్యదర్శి.

వరవిక్రయము
ప్రత్యేక అనుబంధము
వచ్చే గురువారం
ఆంధ్రపత్రిక
ఆంధ్రప్రభ
జనవాణి
ఆంధ్ర (వార) సంచిక పత్రికలలోనూ,
శనివారము
ప్రజాబంధు
వాహినీ
పత్రికలలో
వెలువడుతుంది

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్,
మచిలీపట్టణము.
సీజన్ డిపాజిట్లు
3¼%
వంతున తీసుకొనబడుచున్నవి.
వివరములకు హెడ్ ఆఫీసుకుగాని, బ్రాంచీలకు గాని వ్రాసిన బడయగలరు.

మలేరియాజ్వరం నిస్త్రాణ తగ్గినది
ఒకతూరి శరీరోష్ణము తగ్గినచో కృశించిన నీ నరములకు, కండరములకు తిరిగి దార్ఢ్యము కలుగవలెనని వైద్యులు నీకు చెప్పుచున్నారు.
అయితే సామాన్య ఆహారము నీవు జీర్ణించుకొన లేకున్నావు. ఆహారము అంటేనే నీకు అయిష్టము కలుగుచున్నది.
చులకనగా జీర్ణమగు ఆహారము హార్లిక్సునందు కలదనియు, అది నీకు ఆకలి పుట్టించి, కృశించిన నీ శరీరములకు పూర్తిగ పోషణ నొసగుననియు నైపుణ్యులు తెలిసికొనిరి. నీవు యెక్కువ తూకమును పొందగలవు. ఇంకను శక్తిసామర్థ్యములు చేకూరును.
నేడే హార్లిక్సును కొనుడు. అన్నిచోట్ల దొరకును.

భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)
ద్వితీయముద్రణము
శ్రీ కా. నాగేశ్వరరావుగారు
చిరకాలముశ్రమించి, టీకా, తాత్పర్య, విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు అందమైన గ్లేజుకాగితములమీదముచ్చటగా ముద్రింపబడియున్నది. 550 పుటలగ్రంథము. ఖద్దరుగుడ్డబైండు. గీతాధ్యయనము చేయువారికి మహోపకారకమైన పుస్తకము.
వెల ఒకరూపాయి మాత్రమే.
కాపీలు మాఏజంట్లవద్ద దొరకును.
కలయువారు — మేనేజరు,
ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు.

వసంతలక్ష్మి మోకరము
రసాయనము ప్రమేహరోగములకు మరియు
ఆర్థరసాయనశాల, ముక్త్యాల

ఇటువంటి చిత్రం ఇంతవరకు తెలుగులో రాలేదు.
ఆంధ్రులందరూ చూచి మెచ్చుకొంటున్నారు.
1-వ తేదీ, అన్నిచోట్ల విడుదలైనది.

అద్భుతమైన 2-వ వారము
శ్రీ దుర్గాకళామందిరము,
బెజవాడ.
8-4-39 శనివారం మొ॥
వాహినీ పిక్చర్సువారి
వందేమాతరమ్
తెలుగుటాకీ
ముఖ్య పాత్రధారులు:
మిస్టర్ నాగయ్య, మిస్ కాంచనమాల

బాద్‌షాహి
వెంట్రుకలరంగు
ప్రకటింపబడినట్లుగా పనిచేయని వెంట్రుకల రంగులను తెప్పించుకొని, వాటి అసంతృప్తి చెందినవారికి ఇదివరప్రసాదము. మా తల వెంట్రుకల రంగు నెరసిన వెంట్రుకలను తప్పక నలుపుచేసి, సహజసిద్ధముగ నుండునట్లు చేయును. వెంట్రుకలు నెరసినందున ముసలివానివలె కన్పించినచో, మా వెంట్రుకల రంగును ఒకతూరి వాడి సహజ సిద్ధమైన వెంట్రుకలను కలిగియుండుడు.
ఒకబుడ్డి ఖరీదు 1 రూపాయి, పోస్టేజీప్రత్యేకం.
C. C. Mahajan & Co, Bombay. 2.

మూలశంఖ
శస్త్రచికిత్స అవసరము లేకుండా
గ్యారంటీగా పనిచేయును
రక్తము కారుచున్నను, కారకపోయినను, నూతనముగా కలిగినదైనను, చిరకాలమునుండి తున్నదైనను, పైభాగమునన్నను, లోపలిభాగమునన్నను, ఎట్టిస్థితిలోనున్నను అర్ధ-మాత్ర ఒకసారి పూసినచో అమోఘముగా పనిచేయును. బాధ, దురద, మంట, చీము, నెత్తురుకారుట, వెంటనే ఆగిపోవును. మూడుదినములు వాడినంతనే యెంతటి మొండిదైన మూలశంఖు గాని, భగందరము గాని శస్త్రచికిత్స లేకయే పూర్తిగ కుదురును. వేలకొలది వ్యాధిగ్రస్థులకు దీనివలన గుణము కన్పించుటచే ఇతరులను సూడ వారు సిఫారసు చేయుచున్నారు. ఎందరకపోయినచో, సొమ్ము వాపసుచేయబడును. ఖరీదు రు 2/-
AROGYA SADAN, Durgadevi St., BOMBAY 4.

విశ్వకర్మజయంతి

పెరవలి, ఏప్రిలు 10:—

చైత్ర శుద్ధ పూర్ణిమనాడు ఈ గ్రామ బ్రహ్మ నంద భజన సమాజమువారిచే విశ్వకర్మజయంతి జరుపబడినది. ఉదయం విశ్వకర్మ, గాయత్రి పటముల ఊరేగింపు, మధ్యాహ్నము మహాప్రసాదపూజ, రాత్రి హరికథ జరిగినవి.

(ఇ. వి.)

WANTED

Agency Manager on Rs. 100/- P. M. for a Banking Concern to invest loan (very body without security.

Post Box 2410, Calcutta.

మీ ఆడపిల్లల ఆరోగ్యము

ఆడపిల్లలు 12 సంవత్సరములవయసు, గుండు వారి స్త్రీధర్మముల నిర్వర్తించు మార్పుమీందు సమయము గనుక, వారి శరీరతత్వములను గూర్చి వారప్పుడు మిక్కిలి జాగ్రత్త పడవలయును. అంత్రములు - (Bowels) తాతీ ధర్మమును చక్కగా నెరవేర్చినచో గాని మంచి ఆరోగ్యము కలుగదు. అంత్రచలనమునకు కఠినపదార్థములను పోడిన పోలి కలుగును. 'కాలిఫోర్నియా అత్తి పండ్ల సిరపు' (California Syrup of Figs) ఫలరసాయన మనుచేత అంత్రముతేష్ణ సహజమైన కదలికను సురక్షితముగా కల్పించును. త్రాగుటకు మంచి రుచిగలది. పెద్దలకు నిర్ణయమునకు సులభమైనది. పిల్లలకు వత్తరము బాగా డాక్టర్ల పేర్పును పొందినది. పెద్దలకును అంత్రచలనము కలిగించుటలో ఇది అపోషమైనది. కుటుంబమంతయు సురక్షితముగా నుండవలెనన్న నేడే 'కాలిఫోర్నియా అత్తిపండ్ల సిరపు' (California Syrup of Figs) ను కొని వాడుడు.

C S F 23

SWAIKA'S "DOG" BRAND LINSEED OIL

అన్నిరకముల పెయింటులతోను కలియును. త్వరగా ఆరిపోవును. పెయింటు తొక్కువకాలముండును. అందుచే ఐ. యస్. జి. సైనికశాఖ హెడ్ క్వార్టర్స్, రైల్వేలు విశేషముగా దీనిని వాడుచున్నారు.

స్వైకా ఆయిల్ మిల్సు, కలకత్తా.

మదరాసు యేజెంట్లు:—

ది బాంబాయి కంపెనీ, లిమిటెడ్., 169, బ్రాడ్వే, మదరాసు.

హాయిగా క్షౌరము చేసుకొనుటకు

కేరళ షేవింగు స్టిక్

ప్రతాప కస్తూరిమాత్రలు

మిక్కిలి శీఘ్రము, సులభము గలవి. 1-2 మాత్రలను త్రుప్పుగానిచ అజీర్ణము, వాయువు, జలుబు, జ్వరము, దగ్గు, తిమ్మిరి, కలరా, పెయిదలను హరించి అద్భుతముగా ఖండించును. 800 మాత్రల వీసా రు 0-4-0 డజన్ వీసాలు రు 2-8-0 పోస్టేజ్ ప్రత్యేకము.

(2) పి. సి. వి. అండ్ కంపెనీ, ఆయుర్వేదపరిశోధకులు - పెరిమిలి - జిల్లా రాజమండ్రి.

తిరువూరు ప్రాథమిక ఉపాధ్యాయులు

వార్షికమహాసభ

(స్వకీయవిలేఖరి)

తిరువూరు, ఏప్రిలు 10:—

మొన్న ఉదయం పైనుహాసభయొక్క విషయ నిర్ణాయకసభ శ్రీ లాంబి వెంకటాచార్యులు, బి. ఏ. బి. ఇ. డి. గారి అధ్యక్షతక్రింద జరిగెను. మహాసభ సాయంత్రం జేసులహార్మయ్య, యం. యల్. ఏ. గారి అధ్యక్షతక్రింద జరిగెను. వందేమాతర గీతము పాడబడెను. తిరువూరుకేంద్ర, తిరువూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘముల వారు స్వాగతపత్రములు సమర్పించిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులు యం. రాజరత్నం, బి. ఏ. బి. ఇ. డి. గారు తమ స్వాగతోపన్యాసమందు, యీతాలూకా విద్యాపరిస్థితులు తెలిపిరి. 40 బోర్డుస్కూళ్లు, 45 మిషన్ స్కూళ్లు, 30 ఎయిడెడుస్కూళ్లు ఈ తాలూకాలో ఉన్నవి. డిప్టీ ఇనస్పెక్టరు ఉపాధ్యాయులనే సహాయమందుచున్నారు. కాని చాలామంది విద్యార్థుల తలిదండ్రులు విద్యయొక్కవిలువ నెఱుంగక పోవుటవలనను, ఆర్థికపరిస్థితులవల్లను పిల్లలబోజరు సరాసరి సంఖ్యతక్కువగా గ్రాంటులు తిగ్గి ఉపాధ్యాయులు కష్టపడుచున్నారు. టపాలయిబ్బందులు వేతనములలోటు, మరియితర కారణములవల్ల ఈ ఉపాధ్యాయులు అనేకకష్టములు పడుచున్నారని రాజరత్నంగారు తెలిపిరి.

జేసుల హార్మయ్యగారు తమ అధ్యక్షోపన్యాసమందు ఇట్లు తెలిపిరి:— "ఇప్పటి బానిస విద్యావిధానములోని లోపములు మనము తెలియుదును. అందువలననే గాంధీ మహాత్ముడు మన్నువారు వార్ధావిద్యావిధానమును ఈ మధ్య జేసినారు. ఆ విధానము ఆచరణలో పెట్టినదాని లాభములు పూర్తిగా తెలియవు. మన జిల్లాలో ఒక పాఠశాలయందు ప్రవేశపెట్టవలసియున్నాను. అక్కడ బాగుగా కలిగినచో అన్నిచోట్ల గూడ అది అమలుపెట్టబడును.

ఈ తాలూకాలో విద్యా వ్యాప్తి చాలా తక్కువగా నున్నది. విద్యాశక్యతకై చోదించుట మీ విధి. మీ ధర్మమును మీరు సక్రమముగా నెరవేర్చవలెను. అసంతృప్తి చెందకుండా, ప్రభుత్వమువారికి సహాయము చేయవలెను."

తర్వాత డిప్యూటీ ఇనస్పెక్టరు ఒంగోలు సుబ్బారావు, బి. ఏ. యల్. టి. గారు ఉపాధ్యాయులకర్తవ్యము గురించి ఉపన్యసించిరి.

వార్ధా విద్యా విధానము వెంటనే అమలు జరుపవలసిన దనియు, ప్రాథమిక ఉపాధ్యాయులకు ప్రభుత్వపు ఖర్చుమీద ఆ విషయమై ట్రెయినింగు ఇప్పించవలసిన దనియు, ఉపాధ్యాయుల కుటుంబములలోని పిల్లల విద్యఖర్చు ప్రభుత్వము భరించవలెననియు, జీతాలు, గ్రాంటులు గురించి తీర్మానములు చేసిరి.

ప్రధాన కార్యదర్శి పత్రి కృష్ణమూర్తిగారు వందనములు సమర్పించిరి.

ప్రథమకృష్ణాజిల్లా ఆయుర్వేదవైద్య మహాజనసభ

పెడన, ఏప్రిలు 9:—

పై మహాసభకు పెడనలో ఆహ్వానసంఘ మేర్పడినది. ది 16-4-1939 వ తేదీని శ్రీమాన్ కవిరాజప్రతివాది భయంకర కృష్ణమాచార్యులు గారి అధ్యక్షత్యమున పైనుహాజనసభ పెడనలో జరుపుటకు నిశ్చయించి యీక్రిందివారిని అధికారవర్గముగా ఎన్నుకొనవలెను. ఆహ్వాన సంఘాధ్యక్షులు అడిని బాబిరాజుగారు, ఆర్గనైజర్లు మరా శ్రీ వైద్యవిశ్వాక్ కంఠం పెట్టు విష్ణువర్ధనరావు, వైద్యరాజకోరుమిల్లి పార్థసారథి. ప్రధానకార్యదర్శి వైద్యవిద్వాన్ గూడూరు రామలింగేశ్వరశర్మగారు. భోజనాదివసతులు ఆహ్వానసంఘముల వారు ఉచితముగా ఏర్పరుచుచు ప్రతినిధిరుసుము రు 0-8-0 నిర్ణయించిరి.

ఆయుర్వేద ప్రచారము

తెనాలి, ఏప్రిల్ 9:—

ఆయుర్వేద ప్రచారక సమితివారి యాజమాన్యమున తెనాలి తాలూకా సంగెలంకు గ్రామమునందు 6-4-39 వ తేదీ సాయంకాలం 6 గంటలకు కన్నెగంటి సూర్యనారాయణమూర్తి సోదరీగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. జిల్లాకు పరిసర గ్రామములనుండి పరిశీలకు వైద్యులు వచ్చిరి. దేశీయ వైద్య ప్రముఖులు చాలా మంది వచ్చిరి. మలబారు వాస్తవ్యులు పూడిజ్ఞానవాగస్పతి, పి. ఆనంద పంక్షిక్, ప్రాజ్ఞాచార్య ప్రా. డి. రంగాచార్యులు. ఆనాటి హోమ్. పి. శ్రీనివాసరావు యం. బి. బి. యస్. యల్. యస్. యం. సుబ్బరామయ్య, లక్ష్మీనరసింహారావు, ఇంటి సుబ్బారావు, రామకోటీశ్వరరావుగార్లు ఆయుర్వేద వైద్యమును గురించి, దాని అనుభవమునుగురించి విపులముగా ఉపన్యసించిరి. 400 మందికి పైగా ప్రజలు పాల్గొని వైద్య ప్రతిజ్ఞాపత్రములపై సంతకములు చేసిరి. కడుపుకట్టి సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతన సభ ముగిసినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుల రాజీనామా

(స్వకీయవిలేఖరి)

బందరు, ఏప్రిలు 7:—

తూర్పు కృష్ణా కాంగ్రెసులోని బీద తాలూకాలనదగిన దివి, బందరు, కైకలూరు తాలూకాలవారికిన్ని, బందరు పట్టణమువారికిన్ని సదరు జిల్లా సంఘములో యెట్టి గౌరవ ప్రదమయిన హక్కులను కలుగజేయక పోవుటయేగాక నిరంకుశముగా నిర్దాక్షిణ్యముగా చీలదీసి పాలించవలెనను బ్రిటిషువారి సిద్ధాంతమును అనుసరించుచున్నారని నమ్మి అట్టి జిల్లా సంఘముతో సంబంధము వదలుకొనుచు మందిదని తలచి యీదిగువ వారు రాజీనామా యిచ్చినారు. యర్రంశెట్టి కృష్ణమూర్తి బందరుతాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటు, రెడ్డిగారు నరసింహారావు, గూడూరు రామలింగేశ్వర సుబుకల్ గారు బందరుతాలూకా కాంగ్రెసు కార్యదర్శి విన్నకోటివెంకటస్వామి నాయుడుగారు, మత్తి వెంకటేశ్వర్లు కోగూరు రిత్తయ్య. యల్లంరాజు వెంకట్రావు పిన ఏలనాగభూషణం, విన్నకోట రామలింగం, గుక్కపాటి నాగేశ్వరరావు, పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి బందరు మున్సిపల్ కౌన్సిలరు దుట్టా శంకయ్య కైకలూరు తాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటు, మోచర్ల వెంకట సుబ్బారావుగార్లు.

కడపజిల్లాలో క్షామనివారణపనులు

(స్వకీయవిలేఖరి)

కడప, ఏప్రిలు 8:—

క్షామనివారణకై ఏర్పాటుచేసినరోడ్లు మరమ్మతులు, బావులమరమ్మతుపనులు ఈజిల్లాలో 1939-40 సం॥ నాటికి 20 శాతం జనసంఖ్యకు 7 నెలలు పనులకల్పించునని ప్రభుత్వమువారు అంచనా వేసియున్నారు.

రాయచోటితాలూకా లక్కిరెడ్డిపల్లెగూరల్ మెడికల్ ఫ్రాక్టీషనర్ గారిని దెన్నపట్టణములో పబ్లిక్ హెల్త్ట్రైయినింగు పొందుటకై అనుమతి ఇచ్చినటులు తెలియుచున్నది.

కమలాపురం తాలూకా పాలగిరిగ్రామమునకు చేరిన పెద్దఖర్దీన్ సాహెబ్ అనువేడుక గంజాయి కలిగియున్నందులకు కామలాపురం సబ్ మేజిస్ట్రేటుగారు రెండునెలలు కఠినశిక్ష మోపగిరి.

నిరుద్యోగులకువ్యవసాయ కాలనీ

(స్వకీయవిలేఖరి)

కడప, ఏప్రిలు 8:—

నిరుద్యోగసమస్యను పరిష్కరించుటకై రాజంపేటతాలూకాలో పెట్టిగుంట గ్రామమునందలి ఉపయోగపెట్టుకొనని విశాలమగు 800ఎకరముల భూమిని వ్యవసాయకాలనీగా మార్చుటకై ఏర్పాటులు గావింపబడుచున్నవి.

అగ్రికల్చరల్ డిప్యూటీడైరెక్టరుగారైన శ్రీయుతవిజేయరావుగారును, అసిస్టెంటుడైరెక్టరుగారైన శ్రీ ఆర్. స్వామిరావుగారును అచ్చటికిజెళ్లి ఆభూమినిచూచివచ్చియున్నారు. వారు అందుకై ఒకస్కీమును తయారుచేయుచున్నారు. త్వరలోనే ఈస్కీమును అమలుపెట్టబడునని తెలియుచున్నది.

శికందరాబాదు

బ్రహ్మోత్సవము

(స్వకీయవిలేఖరి)

శికందరాబాదు, ఏప్రిల్ 6:—

శికందరాబాదు ఇమాంబాలియందు వెలసిన శ్రీ రంగనాథస్వామివారి బ్రహ్మోత్సవము యీ నెల తొమ్మిదవతేది (చైత్ర బహుళ పంచమి) మొదలు 19 వ తేదివరకు మహా వైభవముగా జరుగగలదు.

పదునొకండుదినములును వేర్వేరు వాహనముల పై స్వామికి సేవగావింపబడును. స్థానిక వర్తకప్రముఖులు సంఘములుగా చేరి దినమునకొక్కరు చొప్పున సేవజేయింప తగు యేర్పాట్లు చేయుచుదురు.

ఈ పదునొకండు రోజులు ఉదయము, సాయంకాలము, రెండువేళల తిరువీధి యుత్సవము, మధ్యాహ్నము తిరుమంజోత్సవమును గావింపబడును. దేవాలయ ధర్మకర్తలు, స్వామిని సేవించి, తీర్థప్రసాదముల స్వీకరింప భక్తుల నాహ్వానించుచున్నారు.

* * *

హైదరాబాదులో జాతర

మద్యనిరోధక ప్రచారము

(మా ప్రత్యేకవిలేఖరి)

హైదరాబాదు, ఏప్రిల్ 6:—

ఘతేదర్వాజా (లోపలిపట్టణము)కు దగ్గరగా నున్న బోలారమందిరము ప్రాముఖ్యమైనదియు, ప్రాచీనమైనది గూడాను. ఇచట ప్రతిసంవత్సరము జాతర సాగును. వేలకొలది యాత్రికులు దర్శన భాగ్యమును పొందుదురు. ఏడురోజులు ఉత్సవము జరిగినను రథోత్సవదినమునకు ప్రాముఖ్యత కలదు. ఆరోజు హైదరాబాదు నిజాం రాజ్యపు నగరములనుండియే గాక చుట్టుప్రక్కల నుండి గూడ జనము తండోపతండముగావచ్చును. నగర ప్రముఖులు, ప్రభుత్వాధికారులు ప్రత్యేకముగా ఆహ్వానింపబడుదురు. గౌరవనీయులైన న్యాయవాదులగు పండితి వేంకట్రావులం. ఏ. గారు ఈ దేవాలయమునకు ధర్మకర్తలు. ప్రభుత్వ గృహపరిశ్రమశాఖ పక్షమున ప్రదర్శనము గావింపబడెను.

ఈ అవకాశమును వృథా పోనీయక మద్యపాన నిరోధక కేంద్రసంఘపక్షమున యక్షిణీదీక్ష ఉపన్యాసము గావింపబడెను. కేంద్ర సంఘ ప్రచారకులగు శ్రీయుత మాణిక్యరావుగారు సభికులకు కేంద్రసంఘము నెరుకపరచిరి. మరుగు రెండుగంటలు 'హరిదాసీ'యను పేరుపొందిన కథను యక్షిణీదీపముద్వారా ప్రదర్శించిరి - పొఖ్యజీవనము గడుపు కుటుంబములోని ఒక వ్యక్తిత్రాగుట కలవడినచో కుటుంబమంతయు నెటుల విపత్తులకు పాలై నాశనమందునో - స్పష్టపరిచిరి.

తాడేపల్లిగూడెము తాలూకా రైతుసంఘము

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 11:—

ఈతాలూకా రైతుసంఘ సభ్యుల ఎన్నిక మే 8 వ తేదీని జరుగనవనియు, నామినేషనులు ఏప్రిలు నెలాఖరులోగా, తాలూకా రైతు సంఘాధ్యక్షులు, శ్రీదమ్మలపాటి వెంకట్రావుగారికి పంపవలెననియు, 25 మంది ప్రాథమిక సభ్యులుగల ఏరియాకు 1 తాలూకా సభ్యుడు స్థానము కలదనియు, వివరములకు తాడేపల్లి గూడెం తాలూకా రైతుసంఘం ఆఫీసు సేవకుల్ వాచ్ ఎంపారియంలోనికి వచ్చిన తెలుసుకొనవచ్చునని కార్యదర్శి కాప్రేడు నంపూరి సత్యనారాయణగారు తెలుపుచున్నారు.

1 రూపాయికి రు 5,000 లు

మరియు

రు 5,000 లు వరకు ఉచిత భీమా-సౌకర్యము

హిందూస్థాన్ బాండ్ కొని

జరుగబోవు సంపకమునందు పాల్గొనుడు

ప్రీమియం లేదు బకాయిపడుటం ఉండదు.

వేలకొలది ప్రజలకు ఇప్పటికే లాభించినది.

పూర్తి వివరములకు, ఏజెన్సీపద్ధతులకొరకు దిగువ అడ్రెసునకు వ్రాయుడు:

THE HINDUSTAN INSURANCE CO., LTD.,
Nisbet Road, Lahore.

కాన్థరిడెన్

తలనూనె

అత్యుత్తమమైన సువాసన తలనూనె మరియు వెంట్రుకల టానిక్

చుండు, వెంట్రుకలు రాలిపోవుట, వెంట్రుకలు త్వరలో తెల్లబడుట మున్నగు అన్ని వెంట్రుకల జబ్బులకు అమోఘముగా పనిచేయును.

BENGAL CHEMICAL
Calcutta :: :: Bombay.

మద్రాసు ఏజెంట్లు: యస్. చేశాయ్ గౌండర్ అండ్ కో., 41, బందర్ స్ట్రీట్.

స్క్వీబ్స్ ఎగ్ స్పెసిఫిక్

అనగా గుడ్డుము లేదుమార్కు ఔషధము

50 సంవత్సరములనుండి

ప్రఖ్యాతిగాంచినమందు

మలేరియా జ్వరముచే బాధపడిన ఇద్దరు రోగుల విషయమై డాక్టర్లు నిరాశజెందిరి. అట్టివారికి "స్క్వీబ్స్" స్పెసిఫిక్ స్వస్థత కలిగించెను.

సి. డి. ఎల్. ప్రయోగ్రో
హైదరాబాదు, దక్కను

మలేరియా, ఇన్ఫ్లుయింజా

మొదలగు జ్వరములకు అమోఘమైనది.

మూడితీలను మూటి మోసపోకుడు

MADON SONS & COMPANY
Qualified Chemists
BOMBAY. NO. 2.

విజయసింధూరము

[illegible]

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు

దృఢ ఆరోగ్యముకొరకు

ఆరోగ్యమును కాపాడుకొనుటకు బోరన్‌విటా బాగుగ తోడ్పడును. అది జీర్ణశక్తికి తోడ్పడి శరీరమునకు పోషణ నొసగును. జీవిత సౌఖ్యములు నొందుటకు మీరు ఆరోగ్యవంతులుగ నుండవలెను. ప్రతిరోజు బోరన్‌విటాను సేవించి శక్తిని, పెంపొందిరచుకొనుము.

ఈ చిత్రము—పూర్తి విజయ బోరన్‌విటా పబ్బు, 14,000 మంది డాక్టర్లు సిఫారసుచేసిన ఆహారపానీయము.

పూర్తి వివరములకొరకు:—టి. టి. కృష్ణమాచారి, 11-14, ఆర్మీనియన్ వీధి, మద్రాసు

"క్రికెట్ ఆటగాండ్రకు బోరన్‌విటా అత్యుత్తమైన పానీయమని నా అనుభవముగుఱుతిట్టి చెప్పుచున్నాను. అది రుచికరమైనది. శక్తిదాయకములను అద్భుతముగ చేకూర్చును."

BV-16 అఖిలభారత క్రికెట్ యోధుడు ముస్తక్ అలీ.

Cadbury's BOURN-VITA

అందరికి ఆహారము, పానీయము

ఆంధ్రదేశవార్తలు

మార్కాపురం

కూనీపైదీ పరారు

(స్వకీయవిలేఖరి)

మార్కాపురం, ఏప్రిలు 10:—

లోగడ భార్యను కత్తితో పొడిచి చంపిన వెంకటాపురం వాస్తవ్యుడు మహమ్మదీయ కులమునకు చెందిన చిన్ని ఖాసింసాహెబ్ (తండ్రి మదార్ సాహెబ్) అను వాడకు 304 శిక్షను ప్రకారం అరెస్టుకాబడి యీ తాలూకాకు చెందిన ఖుర్రగొండపాలెం సబ్‌జైలులో రిమాండు లోయుంటూ 6-4-39 వ తేదీ సాయంత్రం పోలీసు వారి స్వాధీనంలోనుంచి తప్పిపోయినాడట. దీనినిగురించి యీ జిల్లాలోని అన్ని పోలీసు స్టేషనులకు యాదాస్తులు పంపబడినవి. పోలీసువారు పత్తాదీయుచున్నారు. కాని యింత వరకు దొరకలేదు.

మార్కాపురం డిప్యూటీ తహసీల్దార్ శ్రీ. వి. శ్రీనివాసయ్యంగారు వి. రెడ్డి. గారు యర్రగొండపాలెం వెళ్లి దర్యాప్తుచేయగా పదరు పైదీ పంటచేసుకొంటూ పోలీసువారు దగ్గరలేని సమయము చూచుకొని ఒక నులకమంచము సహాయముతో సుమారు 10 అడుగుల యెత్తుగల గోడను దాటి పారిపోయినట్లు తెలియవచ్చినది.

విశాఖపట్టణం

జిల్లాకాంగ్రెసు సంఘఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, ఏప్రిలు 9.—

ఈనెల ఒకటి, రెండు తేదీలలో జరిగిన జిల్లా కాంగ్రెసు సంఘఎన్నికల పోటీలలో వోట్లు లెక్కింపబడి, నేటివరకును తేలిన ఫలితముల నీదిగువ నుదహరింపబడినవి.

శృంగవరపుకోట తాలూకా, లాము నియోజకవర్గం.—శ్రీ కుడ్డల పైడితల్లిగారు, విజేతగిరి.—శ్రీ గొర్రిపాటి చినపెద్దిరు నాయుడుగార్లు.

గొలుగొండ తాలూకా, చోడవరం.—శ్రీ రాజా సాగి సత్యనారాయణ రాజుగారు.

పిఠవిల్లి తాలూకా-అప్పలరాజపురం.—శ్రీ. పుత్రేవు రామచంద్రరావు, చిలపన్న పాలెం శ్రీ. సీతావిస్సన్నాయుడు, గోడవరం. శ్రీ. ఎడుపూరి సింహాచలం, సరిపల్లి సత్యనారాయణ రాజుగార్లు.

పాలూరు అర్బను 2 స్థానములకు; శ్రీ సుతాపల్లి రమణయ్య, చందకశెంకరనారాయణగార్లున్నూ ఎన్నికోబడినటుల జిల్లాఎన్నికల కార్యాలయమందు ప్రకటింపబడినవి.

సూజవీడు

విందు

(స్వకీయవిలేఖరి)

సూజవీడు, ఏప్రిలు 10 —

సూజవీడు గవర్నమెంటుహాస్పిటలు డాక్టరు శ్రీ డి సత్యనారాయణనాయుడుగారు అనంతపురమునకు ట్రాన్సఫరు చేయబడిరి శ్రీ జిల్లా రియాయుర్రమందరగువ శ్రీ డాక్టరుగారి గౌరవార్థ మొకవిందు జరిగినది.

విద్యాదీపములు

గవర్నమెంటు వారి యాజమాన్యమున నడుపబడు ప్రాథమికోన్నత సూజవీడు ఎజ్యుకేషనల్ స్కీము క్రింద ఆత్మరక్షణగా కార్యక్రమము దాల్చి, అప్పుడే పనిలోపల్లి దైనది. 6 వ తేది రాత్రి సుంకీలు దీపములు వెలుగునను, హారుల కొనందు కలిగించుచున్నవి. ఈ యాసందర్భముతో బొట్టు ప్రజలలో నొకవిధమగు ఆనందోత్సాహ ప్రబలిపోవును న్నట్లు అనేకవిధములుగ తెలియుచున్నది. విద్యుద్దీపములు అన్నిచోటులలోనున్నా లేక పోవుటయు మన్నవిధులలోనున్నవి, ప్రధానవీధులలో కుడ్యరూపముగా ఎక్కడనో ఒకచోటనున్న అప్రధానములను జనులకాకర్షకములు విరివిగానే కొన్నిచోటులలో అమర్చుకొనుచున్నవి. దీపములును, గెంపబడినవి. కనిన పంచాయితీబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు విజయమొందిన 8, 9 వార్డులలో ఏకగ్రీవములనో కొన్నిచోటులలో దీపములే లేవు. కొన్నిటిలో స్వల్పముగనున్నవి. ఇట్లుండగా అభ్యర్థులు కొన్నిచోటులలో అడుగడుగునకు దీపములే.

సాహిత్యగోష్ఠి

సూజవీడు శ్రీ రా వారి హైస్కూలులో హిందీఅధ్యాపకులుగానున్న శ్రీ డి కనక సూర్యప్రకాశరావుగారు నిన్న సాయంకాలము మాయిస్కూలు హాళ్లులో గవర్నమెంటు ఉద్యోగులు జరిగిన సాహిత్యపరుల గోష్ఠిలో "ప్రాచీనాధునిక నాటకసంప్రదాయములు" నుగురించి ఉపన్యాసము సంగరి. సమీప పట్టణములోని కవులు సాహిత్యపరులు [illegible] వచ్చిరి.

సాలూరు

సంపూర్ణరామాయణము పట్టాభిషేకము

(స్వకీయవిలేఖరి)

సాలూరు, ఏప్రిలు 9:—

అనకాపల్లి కాపురస్థులగు జె. లక్ష్మీనృసింహం అను హరిదాసురాలు సుమారు ఒక నెలదినములనుండి పెద్దకోమటివీధిలో రామాయణ హరికథాకాలక్షేపము చేయుచుండె నని ఆంధ్రపత్రికలో ప్రచురించబడియే యుండెను. అయ్యని 2-4-39 తో పూర్తియయినది. సంపూర్ణరామాయణము పట్టాభిషేకము జరుపబడెను. సుమారు 1000 మంది దీపలకు అన్నదానము చేయబడెను. ఈ ఉద్యమమునందు ముఖ్యముగా పాల్గొని సానుకూల మొనర్చినవారు శ్రీ కె. వెంకటనర్సయ్యనాయుడు మరుపాడు సత్యనారాయణ, గరిమిన సత్యనారాయణ, గంజేటి రాములు, సాలూరు జగన్నాథంగార్లు యింకను మరికొందరు రామభక్తులు గలరు. అందు లకై భక్తులు యావన్మందియు బ్రశంసనీయులు.

అమ్మకపుపన్నుకు అసమ్మతి

మన్యరాష్ట్ర ప్రభుత్వమువారు విధించిన అమ్మకపుపన్నుకు అసమ్మతి దబ్బుచు హర్తాలు చేయబడెను. నగరమందు సమస్తవ్యాపారము బందుచేయబడి సాలులు మూయబడెను.

పంచాయితీబోర్డు

ఈ పంచాయితీబోర్డు గత జూన్ నుండి సూపర్సీడు కాబడెను. స్పెషల్ ఆఫీసరుగా కొకరు నియమింపబడికి. సూపర్సీడు కాలపరిమితి పూర్తి కానున్నది. తిరిగి కొంతకాలము పొడిగింపెడరేమోయని అనుమానముగా నున్నది. గాన ప్రజలు పేర్కొంచి తామే పంచాయితీబోర్డును యెన్నికలు జరిపి పాలించుకొనుటకు ఉద్యుక్తులై ప్రభుత్వమువారికి సూపర్సీడు రద్దుచేయగోరుచు చాలవరకు తంతివార్తలను, అర్జీలను పంపియుండిరి. దానిపైనో, మరి యేకారణముపైనో తే 5-4-39 దీని జిల్లా పంచాయితి ఆఫీసరుగారు యిచ్చుటకు వచ్చి హెచ్చింపబడిన సన్నులను గూర్చి విచారించుటకై అంగుకు సంబంధించిన వారికి నోటీసులు అగత్యవరకు అంపబడినను యేమియు దర్యాప్తుచేయక వెళ్లిపోయినట.

మిడిల్‌స్కూల్ రిక్రియేషన్ క్లబ్బు వర్ధంతి

ఈయున్నవము 2-4-39 దీని సాలూరు మిడిల్ స్కూలులో ప్రధానోపాధ్యాయులగు శ్రీయుత పి. రమణయ్యపంతులు బి.యిడి. గారి యాజమాన్యమున జయప్రదముగ సాగెను. పార్వతీపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీయుత సోమశేఖరరావుపంతులు యమ్. ఎ. యల్. టి. గారును, బొబ్బిలి సంస్థానోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీయుత రావి గంటి రామచంద్రరావుపంతులు యం. ఏ., యల్. టి. గారున్ను సాలూరు సంస్థానము దివాన్‌గారైన శ్రీ యస్. సూర్యనారాయణ దేవుగారు, పురప్రముఖులు అనేకులు విచ్చేసిరి. సభయున్ను అల్పాహారవిందున్ను ముగిసిన పిదప బడిపిల్లలచే, మధుసేవ మొదలగు 3 నాటకములలోని ప్రధానాంకములు నాటక మాడబడెను. ఇందు కడుశ్రద్ధ వహించి తయారుచేసినవారు ప్రధానోపాధ్యాయులకు చేయూతగా తెలుగు పండితులగు బ్రహ్మశ్రీ దేవళ లక్ష్మీనారాయణ శర్మ, యస్. బి. సుబ్బారావుపంతులుగార్లున్ను మొదలగు ఉపాధ్యాయులుగూడ గలరు.

తిరుత్తని

జాతీయ వారోత్సవములు

(స్వకీయవిలేఖరి)

తిరుత్తని, ఏప్రిలు 10:—

తిరుత్తని పౌర కాంగ్రెసుసంఘ కార్యదర్శి యగు శ్రీయుతులు యం. కప్పస్వామి మొదలియారు గారి యేర్పాటు ననుసరించి ఈ యూరి యందును జాతీయవారమహోత్సవములు జరుపబడుచున్నవి.

ఈ మహోత్సవములను పురస్కరించుకొని శ్రీయుతులు యం. కప్పస్వామి మొదలి, వి. కె. కృష్ణమాచార్యులాదిగాగల స్థానికకాంగ్రెసు ప్రముఖులు జాతీయపతాకారోహణము గావించుచు, ఖద్దరు వ్యాప్తిని గూర్చియు, కాంగ్రెసు ఆదేశములను గూర్చియు, అస్పృశ్యతానివారణలను గూర్చియు అనుదిన మాయావాగ్ధోరణులలో మహోపన్యాసము లాలంచుచు కాంగ్రెసు ప్రచార మొనర్చుచు ప్రబోధములు గావించుచున్నారు.

పురాణపఠనము

ఈ యూరియందలి సుప్రసిద్ధవర్తకప్రముఖులగు శ్రీయుతులు మోదుగూరు మునిరత్నంశెట్టి, కృష్ణమశెట్టిగారల నిర్వహణమున వార్షికోత్సవ మిల్లువద్ద పండితోత్తమ పురుషులై తిరుగళ మొదలియారు గారివలన నిత్య పురుషైను రోజులందు యు సాయంకాలపురాణపఠనకాలక్షేపములు జరుగుచున్నవి. ఈ పురాణపఠన మింకను ఒక్కమాసము దినములు జరుగునట్లు ఏర్పాట్లు కావింపబడి యున్నవి. ఇందుకు ప్రజలెక్కువగ ఆకర్షింపబడుచున్నారు.

ఆకస్మికమరణము

మా తిరుత్తని యం. యస్. యం. రైలు స్టేషనులో జమేదారునుండి మహమ్మదుగౌసు ఆను నప్పటికిమైదేంద్ల ఊరుకుల మహమ్మదీయుడు ఉద్యోగముండుచేయ నిన్న రాత్రి 6½ గంటలకు [illegible] మరణించెను. ఊరియందలి వర్తకులు, ఉద్యోగులందరిగా గలవారు శక్తికొలది మృతునకు గౌసుకుటుంబమునకు ద్రవ్యసాహాయ్యమునిచ్చి శవఖననాది కార్యములను గావించిరి.

అన్నదానములు

శ్రీరామజయంతి మహోత్సవములను పురస్కరించికొని 6 వ తేదికి శ్రీయుతులు సాళ్వజనరాజులుగారు వారి యింటివద్ద వేయిమంది దీపలకును, మోదుగూరు సోదరులగు శ్రీయుతులు మునిరత్నంశెట్టి, కృష్ణమశెట్టిగారలు 7 వ తేదిరాత్రి పండుపేలమంది దీపలకును సంతృప్తిగ అన్నదానమునర్చి భూతృప్తి గావించిరి.

గుడ్ ఫ్రైడే

ఈ యూరియందలి దొరవారి పేరులోని మిషన్ డిస్టు మిషన్ బాలికాపాఠశాలలో నిన్నటిదినం సాయంత్రము 4-30 గంటలకు తిరుపతి కేవస్థానం ఎస్టేటు పెటిట్కంటు లెవిన్యూ స్పెషలాఫీసరు వారగు శ్రీయుతులు యం. రాజరత్నం బి. ఏ. గారి యేర్పాటు ననుసరించి గుడ్‌ఫ్రైడే మహోత్సవము జరుపబడెను. క్రైస్తవజాతికి చెందిన స్త్రీ పురుషులు మాత్రమేగాక హిందూ సంఘమునకు జెందినవారును అనేకులు వచ్చియుండిరి ఈ మహోత్సవమును పురస్కరించికొని చెన్నపురినుండివచ్చిన శ్రీయుతులు జి. డి. డానీ క్యులర్ వేదనాయకంగారు "థిర్థి" అను కవియను గూర్చి కొలక్షేప మొనర్చి ఏసుక్రీస్తు పవిత్ర జీవనచరిత్రను సజ్జీకరించిరి.

అమ్మకాలపన్నుకు వ్యతిరేకము

ఈ యూరి కంతిమూగుకు నుండెడి అగ్రహారం గ్రామములోని విస్వాలయమునందు నిన్నటి దినం సాయంత్రము 5 గంటలకు శ్రీయుతులు కే. మాధవరెడ్డిగారి యాధ్యక్షతన జరిగిన ప్రజల సభలో నన్నరాష్ట్ర ప్రభుత్వము వారు విధించిన [illegible] అమ్మకాల పన్నుకు [illegible] తీర్మానము [illegible] కావింపబడెను.

అనంతపురం

రివిన్యూ స్పోర్టు

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, ఏప్రిలు 10:—

జిల్లా రివిన్యూ శాఖోద్యోగులసంఘము తరఫున నిన్నటిదినము రెక్రూటుస్కూలు బయలులో పందెములు జరిగెను. సుమారు నూరుమంది పోటీచేసిరి. టెన్నిసు, బ్యాడ్‌మింటన్ మొదలగు ఆటలుగూడ ఆడబడెను. ఈ సంవత్సరము కలెక్టరు ఆఫీసువారికిని, పేటిపరీక్షకు సబ్‌కలెక్టరు గ్రిఫిత్స్‌గారికిని లభించెను. రివిన్యూ క్లర్కువారు బహుమతుల నొందినవారికిని పెద్దలకును అల్పాహారవిందు నొసగి గౌరవించిరి. శ్రీ కమల సత్యనారాయణగారు బహుమతులను వారివారికి పంచిపెట్టిరి.

మునిసిపాలిటీలో కాంగ్రెసు కౌన్సిలర్లు

అనంతపురం మునిసిపాలిటీ ఎన్నికలు జరిగి అధ్యక్షవరణమైనప్పటినుండి కాంగ్రెసుపార్టీవారు తొమ్మండుగురిలోను ఏకమత్యములేక ఒకరికొకరు వైమనస్యములు పెంచుకొని కౌన్సిలు పాలనము సక్రమముగ జరుగక తుదకు ఛేర్మన్ గారగు శ్రీ యస్. సుబ్బయ్యగారు తమ అధ్యక్షస్థానమునకు రాజీనామా నిచ్చుచు మండల కాంగ్రెసువారికి పంపిరి. ఆ విషయమై విచారించి రిపోర్టు చేయుటకై రాష్ట్రసంఘముచే నియమింపబడిన శ్రీ కళా వెంకటరావు ఎం. ఎల్. ఎ. గారు మొన్నటిదినము ఇచటికివచ్చి కాంగ్రెసు ఆఫీసులు సభ్యులనందరినీ చేర్చి వారు మైత్రితో మెలగి కాంగ్రెసు సంస్థకు ప్రతిష్ఠ చేకూర్చి పరిపాలన సాఫుగా చేయుటకెనని హితబోధగినట్లును, కాని వారిలో అట్టిభావ మేదియు కనుపడనందున ప్రత్యేకముగ ప్రతియొకరివద్దను కారణములను తెల్పు స్టేటుమెంటుల గైకొనిరని తెలియుచున్నది. పర్యవసాన మెట్లుండునో తెలియదు.

జూదగాండ్రు పట్టుబడుట

అనంతపురం పాత గ్రామములో నెవరో జూదమును జరుపుచుండినట్లు తెలుసుకొని టౌన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారు 8 వ తేదీరాత్రి వారి గృహము సోదాచేయ ఏబదిరూపాయలు దొరకినట్లును, తొమ్మిదిమందిని అరెస్టుచేయబడినట్లును తెలిసినది. జూదము నిర్వహించుచుండిన పెద్దమనిషి దొరకక పరారీ యగుటచే వానిని పత్తాదీయ ప్రయత్నం జరుగుచున్నదట.

చిత్తూరు

జంతుబలి నిషేధప్రచారము

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, ఏప్రిలు 10:—

చిత్తూరు జీవకారుణ్యసంఘ కార్యదర్శి శ్రీ మోహనవేలుశెట్టిగారును, శ్రీ మునిసామిపిళ్లగారును కలసి మొన్నటిదినము పూతలపట్టుకు చెందినందు కొత్తకోట గ్రామమునకు వెళ్లి యా పరిసరగ్రామస్థుల కహింసా తత్వమును బోధించి జంతుబలికలగ గల్గెడి దోషములను గూర్చి వివరించిరి. మరియు, నచ్చట వారిజనులకు ప్రత్యేకముగ మాంసాహారం బన్నివిధముల సహితంబని చెప్పి వారికిమీదట నట్టి వర్జనీయాహారంబును వదలిన వారి చేతియన్నమును తాము దినుటకు సందేహులుగ నున్నామనిన్ని తెలిపిరి.

పిదటనే కట్టమంచి గ్రామసందుమాడ ప్రచారము చేసిరి.

చెను. ఊరియందలి వర్తకులు, ఉద్యోగులందరిగా గలవారు శక్తికొలది మృతునకు గౌసుకుటుంబమునకు ద్రవ్యసాహాయ్యమునిచ్చి శవఖననాది కార్యములను గావించిరి.

అన్నదానములు

శ్రీరామజయంతి మహోత్సవములను పురస్కరించికొని 6 వ తేదికి శ్రీయుతులు సాళ్వజనరాజులుగారు వారి యింటివద్ద వేయిమంది దీపలకును, మోదుగూరు సోదరులగు శ్రీయుతులు మునిరత్నంశెట్టి, కృష్ణమశెట్టిగారలు 7 వ తేదిరాత్రి పండుపేలమంది దీపలకును సంతృప్తిగ అన్నదానమునర్చి భూతృప్తి గావించిరి.

గుడ్ ఫ్రైడే

ఈ యూరియందలి దొరవారి పేరులోని మిషన్ డిస్టు మిషన్ బాలికాపాఠశాలలో నిన్నటిదినం సాయంత్రము 4-30 గంటలకు తిరుపతి కేవస్థానం ఎస్టేటు పెటిట్కంటు లెవిన్యూ స్పెషలాఫీసరు వారగు శ్రీయుతులు యం. రాజరత్నం బి. ఏ. గారి యేర్పాటు ననుసరించి గుడ్‌ఫ్రైడే మహోత్సవము జరుపబడెను. క్రైస్తవజాతికి చెందిన స్త్రీ పురుషులు మాత్రమేగాక హిందూ సంఘమునకు జెందినవారును అనేకులు వచ్చియుండిరి ఈ మహోత్సవమును పురస్కరించికొని చెన్నపురినుండివచ్చిన శ్రీయుతులు జి. డి. డానీ క్యులర్ వేదనాయకంగారు "థిర్థి" అను కవియను గూర్చి కొలక్షేప మొనర్చి ఏసుక్రీస్తు పవిత్ర జీవనచరిత్రను సజ్జీకరించిరి.

అమ్మకాలపన్నుకు వ్యతిరేకము

ఈ యూరి కంతిమూగుకు నుండెడి అగ్రహారం గ్రామములోని విస్వాలయమునందు నిన్నటి దినం సాయంత్రము 5 గంటలకు శ్రీయుతులు కే. మాధవరెడ్డిగారి యాధ్యక్షతన జరిగిన ప్రజల సభలో నన్నరాష్ట్ర ప్రభుత్వము వారు విధించిన [illegible] అమ్మకాల పన్నుకు [illegible] తీర్మానము [illegible] కావింపబడెను.

ధర్మవరము

కమర్షల్ బ్యాంక్ అండు ట్రస్టు లిమిటెడ్డు బ్రాంచి ప్రారంభోత్సవము

(స్వకీయవిలేఖరి)

ధర్మవరం, ఏప్రిలు 10:—

మొన్న సాయంకాలము పేటలో కమర్షల్ బ్యాంక్ ట్రస్టు లిమిటెడ్డుయొక్క బ్రాంచి ప్రారంభోత్సవమును జరుపబ్యాంకు డైరెక్టరు లేర్పాటు చేసియుండిరి. శ్రీ ఎమ్. నారాయణరావుగారు, బి. ఏ., బి. ఎల్. ఎమ్. ఎల్. సి) ప్రారంభకు కలుగను, శ్రీ ఎం. లక్ష్మీనారాయణరావుగారు ఎం. ఏ. ఎల్. టి. రిటైర్డు డి. ఇ. ఒ. అధ్యక్షులుగను పైయున్నవ నిర్వహణమునకై యాహ్వానింపబడియుండిరి. ఈసందర్భమున కారులలో ముఖ్యులగువారు చాలమంది వచ్చియుండిరి. తొలుత శ్రీ అక్కిపెద్ది సుబ్బయ్యపంతులు గారు నాటి కార్యక్రమోద్దేశములనుగూర్చి వివరించి శ్రీ ఎం. నారాయణరావుగారిని ఎం. ఎల్. ఎ. ప్రారంభోత్సవము నొనర్ప గోరిరి. వారట్లే చేయునెడ్చుచు, బకవ్యక్తులకు నాధారపడు నిట్టి సంస్థలకంటె పలువురపై నాధారపడునపే దీపలకొపయోగపడుననియు నందులో జేరిన సభ్యులందలు శ్రద్ధవహించి దీని నభివృద్ధికి గృషిచేయవలెననియు గోరిరి. తర్వాత నన్నకుడు శ్రీ లక్ష్మీనారాయణరావుగారు గూడ నుపన్యసించిరి. కడపట శ్రీ రామానందుల వెంకటేశయ్యగారు తాలూకా కాంగ్రెసుసంఘ కార్యదర్శి ఈపురమున నిదివరకే కో-ఆపరేటివ్ బ్యాంకు, కో-ఆపరేటివ్, లోనండు సేల్ సొసైటి, పీపర్స్ సొసైటి బ్యాండు మార్టిగేజ్ బ్యాంకు, మ్యూచియల్ బెనిఫిట్ ఫండాఫీసులు స్థాపింపబడినవనియు, ఇవన్నియు ఒకే వ్యక్తుల యాధారముపై నడచుచున్న వనియు, ఈబ్యాంకుమూడ శ్రీ అక్కిపెద్ది సుబ్బయ్యగారి (రిటైర్డు డిప్యూటీ కలెక్టరు) యాధ్వర్యమున చక్కగ నడుచునునియు, ఎన్నిబ్యాంకులున్నను వడ్డీరేటు తగ్గింపలేదనియు, అది తగ్గించినగాని ప్రజల కనుకూలము గలుగదనియు జెప్పుచు నందరికి వందనము లర్పించిరి. అందరికిని పండ్లు తాంబూలములు పంచిపెట్టబడెను. నిన్న 12 మంది క్రొత్తగా షేర్‌హోల్డర్లుగా చేరిరి.

తొలకరివర్షము

నాలుగైదు దినములనుండి యెండల తీవ్రత హెచ్చైనది. మేఘముల విజృంభణము హెచ్చుగా నుండుటచే దీనికితోడుగా తాపమతిశయించినది. ఇచట నిన్నవర్షము ప్రారంభించినదిగాని అంతలోనే యాగిపోయినది. ఈ తాలూకాకు చేరిన కుర్లపల్లె ప్రాంతమునను, అనంతపుర పరిసరములను జాడాపు ఒక దుక్కివర్షము పడినది

గ్రామప్రజల సౌకర్యము

గ్రామస్థులకు నీటిసప్లయి యొనర్పు నీకుగ్రింద ప్రభుత్వమువారు ఈతాలూకాకు చేరిన నాగలూరు గ్రామములో క్రొత్తగా బావి త్రవ్వించుచున్నారు. ఇందుకై 650 రూలు మంజూరైనట్లు తెలిసినది.

వినుకొండ

శ్రీరామ కళ్యాణోత్సవము

(స్వకీయవిలేఖరి)

వినుకొండ, ఏప్రిలు 8:—

ఈ గ్రామములో శ్రీరామనవమి చాలా చక్కగా జరిగినది. నూకల ఆంజనేయులు, గోసు నంట్లు ఆదివారాయణ, పాలావాది హనుమయ్య, పన్నిధి వెంకటసుబ్బయ్యగార్ల యింట్లివద్దను పెద్ద పందిళ్లు వేసి శ్రీరామ నవమిరోజున చక్కగా కళ్యాణోత్సవము జరిపి మజ్జిగ పానకము దీపలకు అన్నిచోట్లను అన్నదానము జరిపి.

కోఆపరేటివ్ సొసయిటీ

యీతాలూకాలో కోఆపరేటివ్ సొసయిటీలు చాలా తక్కువగా యున్నవి. పున్నగ్రామములలో నూడా సరిగా విచారణలేకుండా వున్నవి. అన్నికుండాల గ్రామములో వుండే సొసయిటిని యెవ్వరును యెన్నడును అధికారులు వెళ్లి చూచి విచారించియుండలేదు. యీ గ్రామము అనేకవిధ సమాజము కొంతలో వున్నంగు వి యే వ్యక్తులు నన్నగు. యి వ్వరు సంటూరులో డిప్యూటీ రిజిస్ట్రారుగా వున్న శ్రీ బి. యస్. పెయిమీరుగారు విచారించి సుకాముచేసి అగ్గికుండాల వెళ్లి సొసయిటిని తనిఖీచేసి అచ్చట పొలములు వారిగట్టులును విచారించి శ్రద్ధతో పనిచేసే వారని తెలియుచున్నది. ఇటులనే యీ తాలూకాలోని గ్రామములలో మరికొన్ని సొసయిటీలను పెట్టించవలసినవని ప్రజలు రిజిస్ట్రారువారితో చెప్పగోగా వారు విచారించి రికార్డులు తెప్పించి సరియైన యేర్పాటులు చేసెదనని చెప్పిరి.

పచ్చిసుక్క కొటు

కొండ్రముట్లు గ్రామ కాపునస్థులు రామిశెట్టి సుబయ్య, నడిపాటి వంగయ్య, బయిలదుల కోటమ్మ అను ముప్పురను వారి గ్రామములో యీ రోజు పురుషులు 6 గంటలప్పుడు ఒకపిచ్చి కుక్క కరిచెను. గ్రామములోని వారందరు దానిని పంటాసే చంపివేసిరట. యీ కుక్క కరచిన ముగ్గురును వంటాసే యిచ్చట ఆసుపత్రికి తీసుకొనిరి. ఇక కుక్కకరిచిన యీ [illegible] గారు తగు చికిత్సచేసి పూర్తిగా కుదురుటకు మందులిచ్చి పంపిరి. గ్రామము యి ప్రజలు ఆ మందులు వేసుకొనుచున్నారు. యీ విధముగ పిచ్చికుక్కలు కరచినచో జరుగు ప్రమాదము [illegible] కలదు.

శ్రీకాకుళం

అన్నదానము

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 10:—

మార్కెటునందు గతివారము దేవులనుండి స్థానిక వర్తకసంఘము వారి యాజమాన్యమున, అనుదినము నాలుగైదువందల మంది దీపవారలకు కంటి స్రుడ్డివారలకు అన్నదానము విరివిగా చేయుచున్నారు.

శ్రీతారాములకు ఖద్దరు వస్త్రములు

ఈజాతీయవారము ప్రసిద్ధము దినమున శ్రీ కాకుళ మార్కెటు మందిరము వారు జరుపుచున్న శ్రీసీతాకల్యాణ మహోత్సవ సందర్భమున పాట్నూరు దాలయ్యశెట్టిగారు, ఖద్దరు మిగుపర్కములను శ్రీసీతారాముల్లక్ష్మణులకు జన్నిన మంగళసూత్రాది పరికరములతోబాటు సమర్పించిరి.

సత్ఖరి ధర్మ వైద్యాలయము

డాక్టరు సత్ఖరి వెంకట్రావుపంతులు యల్. యం. అండ్ యస్. గారు స్వంతముగ నొక ఆధునికమైన విశాలమైన చావడితోను, గదులతోను, ఇన్‌పేషెంటు డిపార్టుమెంటుకు 24 మంచములకు సరిపడునట్లును కట్టిరి.

బీదలకు ఉచితముగా వైద్యసహాయ మొసంగుచున్నారు. ఒకలేడీ, డాక్టరును ఒకమిడ్ వైఫును 4 గురు కంపౌండర్లును, కలిగి పొందూరులో బ్రాంచినిపెట్టి, పనిచేయుచున్నారు.

కాంగ్రెసు కార్యక్రమములందుమాడ వీరు శ్రద్ధకలిగి బీదలకు సహాయమును చేయుచుందురు.

చేనేత మగ్గములకు విద్యుద్దీపములు

పట్నమందు యిదివఱకు, ముఖ్య వీధులలోనే విద్యుద్దీపములు పెట్టియుండిరి. ఇపుడు సందులలోను పెట్టినారు. చేనేతమగ్గముచే నేసుకొనువారికి తక్కువ ఖర్చుపైని విద్యుద్దీపములు యిస్తరనియు వారు అంగీకరించిరనియు తెలియుచున్నది.

భాస్కరానంద ఆశ్రమము

సందిగాము, ఏప్రిలు 10:—

భాస్కరానంద ఆశ్రమముయొక్క ప్రారంభోత్సవము కృష్ణాకలెక్టరు టి. భాస్కరరావుగారు ఏప్రిలు 15 వ తేదీ జరిపెదరు.

(స్వ. వి.)

జగ్గయ్యపేట క్లబ్బు

సందిగాము, ఏప్రిలు 10:—

జగ్గయ్యపేట క్లబ్బునకు బిల్లికంటి బ్రాహ్మణ చంద్రరావుగారు కార్యదర్శిగా ఎన్నుకొనబడిరి.

(స్వ. వి.)

అత్యుత్తమమైన

వజ్రములకు,

సవనాగరిక ఆభరణములకు

సమ్మతమైన స్థలము.

"బాపలాల్"

"రామకోటి" బిల్డింగ్

రత్తన్ బజారు

పార్కు టౌన్, మదరాసు.

మా కంపెనీ 216, సైనాబజారునుండి పైన అడ్రెసునకు మార్చబడినది.

మా షాపు, ఆదివారములలోగూడ తెరచియుండును.

నమ్మకమునకు, నాణ్యమునకు పూచీ కలిగిన గడియారము కావలెనంటే

The PRODUCT of HIGHLY SKILLED WATCH CRAFT

సిసలైన వెస్టు యెండ్ సెకండస్ నే కోరుడు

ఈ ప్రత్యేకలక్షణములు గమనింపుడు. పూర్తిగ జ్యూయల్సు కలిగిన లివర్ మూవ్‌మెంటు అందమైనట్టియు, చిరకాలం మన్నునట్టియు గట్టి డిజైను కలిగిన కేసులు. తెలుపైన డయల్సు, అరేబిక్ అంకెలు గాని బొమ్మలో ఉన్నట్టి క్రొత్తరకం అంకెలుగాని కలిగినది

'Secundus' Tonneau—Regular Style 'A'

'Secundus' Tonneau—New Style 'B'

సెకండస్ టూనో

"ఏ" లేక "బి" రకము

మౌంటెడ్ స్టీల్ ... రు 25

గోల్డ్ గోల్డు ... రు 30

9 క్యారట్ గట్టిబంగారు రు 55

అనేకరకాల ఆకారములలోను, సైజులలోను దొరకును.

15 JEWELS

ఉచిత క్యాటలాగును కోరుడు.

వెస్ట్ యెండ్ వాచ్ కంపెనీ,

బొంబాయి - - - కలకత్తా.

వాల్కార్ట్ సెంట్రిఫ్యూగల్ పంపులు



VOLKART BROS
ENGINEERS

వాల్కార్ట్ బ్రదర్సు

ఇంజనీర్లు.

మద్రాసు, కోయంబత్తూరు, బెంగుళూరు, బెజవాడ.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ చర్య

మహాత్ముని ఖండనము

తాము చేయుచున్న దేమిటి- హిట్లరును నిందించు టెందుకు?

ఢిల్లీ సభలో గల్లంతు

న్యూఢిల్లీ, ఏప్రిలు 9.—

దక్షిణాఫ్రికాయందలి భారతీయులను మూర్ఖముగా నూడెలులలో నివసించునట్లు నిర్బంధించుట కనుటి ప్రభుత్వమువారు ప్రవేశపెట్టుచున్న చట్టనిర్మాణమును ఖండించుటకుగాను నేటి సాయంత్రము శ్రీయుత సరోజినీదేవి గారియధ్యక్షతన సమావేశపరచబడిన బహిరంగసభయందు మహాత్మా గాంధీగారు మాటలాడుటకు లేచుటకు పెద్ద గందరగోళము, అల్లరి వ్యాపించెను ఈ సమావేశము ఇండియన్ ఓవర్సీస్ అసోసియేషను వారి యాధ్వర్యమున సమావేశపరచబడెను.

సభాకార్యక్రమము ప్రారంభము కాగానే, సభయందు కొలాహలము లేచి, ఈ సభకు మునున్న హైమ్రాబాదులోనే హిందువులకు ప్రాణిక పౌరత్వములు నిరాకరింపబడుచుండగా, ఎన్నియో పాలమైన్లు మారుమన పెచ్చుటనోయున్న దక్షిణాఫ్రికాలోనున్న భారతీయులస్థితినిగురించి, అసమ్మతి దలుపుటకు సభ నేర్పరుచుటయం దర్థమేమని ప్రశ్నించిరి.

శ్రీమతి సరోజినీదేవిగారు మాధార మెంపబడు ఆంధ్ర దక్షిణాఫ్రికాయందలి భారతీయుల దౌర్భాగ్యపరిస్థితిని అధ్యాయములను ఘటించుటకు సమావేశపరచబడెననియు, మరేమి యుమును గురించినైన నితరులు అసమ్మతులే దెలుపగోరినచో వేరుగ నొకసభ నేర్పరుచుకొన వచ్చునని యు నుడివిరి

పిమ్మట పండిత వ్యాపారియాశాస్త్రిగారు, దక్షిణాఫ్రికా భారతీయులగురించి ఒక తీర్మానమును ప్రతిపాదించిరి.

కాని, ఆ ప్రతిపాదనను బలపరచుటకు రాజా ఆలీగారు లేచినపుడు సభలో పెద్దగందరగోళము ప్రారంభమయ్యెను. "అధ్యక్షా! ఆ" "హైదరాబాదు ముర్దాబాద్" అను కేకలు మిన్నుముట్టెను.

సభలో చాలమంది పెద్దమనుష్యులును, అధ్యక్షులును, సభ్యులు సమాధానపరచుటకు ప్రయత్నించిరి. కాని, ఫలితము లేకపోయెను. సభలో ఆత్యధికసంఖ్యాకులుగ నున్న ఆర్యసమాజస్థులు రజా ఆలీగారి మాటలను తాము విడనాడుకొనవలే పని పట్టుపట్టిరి. సుమారు గోడలక్రింపట రజా ఆలీగారు హైదరాబాదు హిందువుల ఆందోళనను ఖండించుచు ప్రసంగించెననియు అందుచే దాన్ మాతని యుపన్యాసమును వినదలచలేదనియు సభ్యులు సమాధాన మొసగిరి.

సుమారు 15 నిమిషముల సేపు ఈ విధముగ గల్లంతు జరిగెను. మచుకు పర్ రజాఆలీగారిని ప్రతిపాదనను బలపరుపనీయనే లేదు.

రజాఆలీగారు కూర్చొన్నతరువాత సభలో శాంతి కుదిరెను.

పిమ్మట స్వామి భవానీదయాళ్ గారు తీర్మానమును ఆమోదించిరి.

నీటు గోవిందదాసుగారు బలపరచిరి.

తీర్మానము తుదకేకగ్రీవముగ నంగీకరింపబడెను.

భారతీయులు పట్టణమునకు చెలుపల కొన్ని ప్రాంతములలోనే తప్ప గృహముల కట్టుకొన రాదనియు, నివసింప రాదనియు, యూనియను ప్రభుత్వమునా రిపుడు ప్రవేశపెట్టిన చట్టము, భారతీయులకు భారతదేశమునకును దుష్పరిణామము నవమానమునియు, దక్షిణాఫ్రికాలో నివసించుచున్న భారతీయుల పౌరసత్వ హక్కులకు భంగికర మనియు, ఖండించుచు, దక్షిణాఫ్రికాలోని తమ సోదరులకు భారతీయు లన్ని విధములు తోడ్పడవలె ననియు, భారతీయుల హక్కుల కొరకుటకు భారత ప్రభుత్వము వారు వెంటనే అవసరమగు కార్య దీక్షకొనవలె ననియు ఈ తీర్మానమున హెచ్చరించిరి.

నీల్ గోవిందదాసుగారు ప్రసంగించుచు, శ్వేతేతర జాతులవారందరు కలసి దాసనోల్లంఘన మొనర్చినదే గాని, భారతీయుల హక్కులు సంరక్షింపబడునని భావించుట కవకాశము లేదనిరి.

గాంధి మహాత్ముడు, పండిత గోవిందవల్లభ పంతు, పర్ కె. పి. రెడ్డి, పర్ పి. ఎస్. శివ, పర్ మహారాజసింగ్, ఎ. నై. చింతామణిగారు సభా కార్యక్రమము జయప్రదముగ నిర్వహింపబడవలెనని ఆనందము సందేశములు పంపిరి. గాంధిమహాత్ముడు తన సందేశమునం గిటుల దెలిపెను:—

హిట్లరును నిందించిరి-

తాము చేయుచున్న దేమిటి

"దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారి రిపుడు దలపెట్టిన చట్టము నాదనుసుచో, ఆదేశమునందలి భారతీయ శిబిరము క్రమక్రమముగా లాక్షిక లక్షణ గుణములు మాసిపోవునట! జేనూత్రమును బంధియు లేని చెట్లు, తమ సద్యలు తాము నడవ కొనుచుండునట! ఉండబడెడు గ్రామమునర్చు పంచాయతీ ఆలని సభ్యుల నుండియు నేడు పని సాటిపోయుచుండి. నేడు దక్షిణాఫ్రికాప్రభుత్వమువారు చేయుచున్న కార్యము 1914 సం॥ కేపుటౌన్ ఒడంబడికను, తరువాతి యూనియన్ ప్రభుత్వము వారి నేకపక్ష వ్యాయము లానర్చిన ప్రకటనలను, సంప్రాయములను భగ్న మొనర్చుటగాదా?"

(అ. ప్రె.)

భారతీయ పారిశ్రామికులకు దేశాయిగారి హెచ్చరిక

రక్షణవిధానమును స్వార్థమున కుపయోగించుకొనకుడు

న్యూఢిల్లీ, ఏప్రిలు 8.—

భారతీయ వాణిజ్యసంఘ సమ్మేళనమువారికి ఢిల్లీనగరమున నూతనముగ నిర్మింపబడిన స్వంత భవన ప్రారంభోత్సవ సందర్భమున శ్రీ ఎల్. డి. దేశాయి గారు ప్రసంగించుచు, రక్షణ విధానమును స్వార్థముకొరకు దుర్వినియోగ మొనర్చుకొనరాదని పారిశ్రామికులను హెచ్చరించిరి.

ఈభవనము, లాలా శ్రీరాముగారిచే వారిలాంఛనాపవిత్రమే నిర్మింపని యొసగబడెను.

దేశాయిగారు గృహప్రవేశోత్సవ మొనర్చుచు దేశమునందలి సామ్యమును ప్రజలయందే నిలిపియు, ఘటనకుగాను, ప్రజలు కొంతవంకు హెచ్చునెలు చెల్లించుకొనవలసివచ్చినను మంచిదే గాని అప్పుగాదని తెలిపి దేశీయపరిశ్రమలకు రక్షణ విధానమును బలపరచిరి. కాని, రక్షణసుంకముల చే ఏర్పడిన అవకాశము నుపయోగించుకొని పారిశ్రామికులు, వలలను హెచ్చించి, ప్రజలనుండి హెచ్చుసొమ్ము గ్రహించుకొనుటను ప్రఘుళ్ళింపనవసరమని, అత్యావసరమగు సందర్భకాలమునకు మాత్రము, రక్షణ కుంకుమ కాలమునకు రక్షణము కోరరాదనిరి.—తక్కువవ్యయముతో వస్తువుల తయారుచేయుచున్నట్లు నటించుచు, స్వల్పలాభముతో సంతృప్తి చెందియును సాధ్యమైనంతవరకు రక్షణసుంకముల వదలుకొనుటకు సిద్ధపడవలెను. ఆవిధముగ ప్రవర్తించినచో గాని, భారతదేశమునూడ త్వరలో స్వయం సమృద్ధమై అమెరికాలోవలె ప్రజలు విశేష కాలము సుఖప్రదమగుజీవితము గడపవలెను. అని దేశాయిగారు హెచ్చరించిరి.

భవనమునకు నియమింపబడిన ధర్మకర్తల తరపున సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు, దేశాయిగారిని ప్రారంభోత్సవ మొనర్చవలెననికోరుచు, భారతీయవాణిజ్యసమేళనము పై భారతప్రభుత్వ ఆర్థికసభ్యుడు సల్కర్ వకోపోద్దేశములనుగూర్చుల నుదాహరించి, ప్రభుత్వమువారి విశేషసంపదలను ఆంగ్లేయులు కొల్లగొట్టుకొనిపోవుట కొనసుచున్న కేకుమ్మకును బయల్పరచుచుండుటచే ఆర్థికసభ్యునికి ఆగ్రహము గల్గినదనియు, దీనినిబట్టి సమ్మేళనమువారి ప్రయత్నములు ఫలవంతములనుచున్నవని యూహింపవచ్చునని యు నుడివిరి. గతవత్సరపుఅధ్యక్షులగు అజంఖాన్ మహాతాగారును ప్రస్తుతవత్సరపు అధ్యక్షులు బిర్లా రత్నసభాపతి మదలియారుగారును, సమ్మేళనమునకు గృహదానమును స్వీకరించిరి.

(అ. ప్రె)

జపానుతో వర్తక ఒడంబడిక

భారతప్రభుత్వమువారి సర్కులరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:—

జపానుతో గల వర్తకపు ఒడంబడికను, కొనసాగించుటయా, మార్చుటయా, అనుచో ఎటుల మార్చవలెను అనువిషయములనుగురించి, రాష్ట్రీయ ప్రభుత్వములయొక్కయు, వర్తకసంస్థలయొక్కయు అభిప్రాయములు తెలియగోరుచు, భారత ప్రభుత్వము వారి కొక సర్కులరు పంపినటుల దెలియుచున్నది. ప్రస్తుతమున్న ఒడంబడికలు 1940 సం॥ మార్చి 31 తేదీకి ముగియును. రాష్ట్రీయ ప్రభుత్వములును వర్తక సంఘములును తమ యభిప్రాయములను మే 15 తేదీలోగా భారతప్రభుత్వమువారికి అందచేయవలెను.

(అ. ప్రె)

కిసాన్ సత్యాగ్రహము

పదిమంది అరెస్టులు

లాహోరు, ఏప్రిలు 10:—

కిసాన్ సత్యాగ్రహము సందర్భమున నేడు 10 మంది అరెస్టుచేయబడిరి.

సత్యాగ్రహులు నేడు తమ నివాసము నుండి దూరగేంపుగా బయలుదేరక, ఒక్కరొకరుగా బయలుదేరి, పట్టణమున నొకచో కలిసికొని అక్కడనుండి పూరేగింపు సాగించిరి. కాని వారు అసెంబ్లీని సమీపింపక పూర్వమే పోలీసువారిచే అరెస్టుచేయబడిరి. (అ. ప్రె.)

లక్కపరిశ్రమ చట్టము

పాట్నా, ఏప్రిలు 8.—

బీహారులక్క అనులక్కను తయారుచేయుపరిశ్రమను విక్రయమునియమించి బలపరచి ప్రోత్సహించుటకుగాను, బీహారు మంత్రివర్గమువారు రాసవసభలో నొకచట్టమును ప్రతిపాదింపనున్నారు. ఈచట్టముప్రకారము లక్కసాగ్రామినులు వ్యాపారులు అందరునొకసంఘముగ చేరి లైసెన్సు పొందవలెను. లక్కను, పేలిమినిబట్టి వేర్వేరుతరగతులుగ విభజించుటకు నిబంధనలేర్పరచబడును.

లక్కను తయారుచేయు రాష్ట్రీయులన్నియు కలసి పనిచేయుచో, భారతదేశమున లక్కపరిశ్రమను బాగుగ నభివృద్ధిపరచుటకు వీలగుననియు మంచిధరలను గూడ రాబట్టవచ్చుననియు తలంపబడుచున్నది. (అ ప్రె.)

పాటియాలలో రాజకీయసంస్కరణములు

మహారాజువద్దకు శిక్కులరాయబారము

లాహోరు, ఏప్రిలు 8:—

నె 1988 సం॥ హిందూమహమదీయులకు ప్రతికూలముగ సాగింపబడుచున్న కార్యక్రమమును గురించి శిక్కుల అభిప్రాయములను ఎరిగించుటకుగాను, సర్దారు బహాద్దరు సర్దారు సర్ సుందరసింగ్, సర్దారు బహాద్దరు దర్శాంధసింగ్ (పంజాబు అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు) గార్లు పాటియాల మహారాజువద్దకు రాయబారముగ జని శిక్కుల వైఖరిని వివరించిరి.

హిందూమతము 1988 అనగా బ్రిటిషు ఇండియాలోని క్రిమినల్ లా అమెండుమెంటు బిల్లుపంటిదా రాయబారులకును మహారాజుగారికిని గంటన్నరసేపు చర్చజరిగెను. రాజ్యాంగసంస్కరణములను గురించియు, ఆక్షేపితమగు హిందూమతమును సవరించు విషయమును గురించియు చర్చింపబడెను రాజ్యాంగ సంస్కరణలను ప్రారంభించు విషయము ప్రభుత్వము చాలరోజులుగా ఆలోచించుచున్నదని రాయబారవర్గమునకు తెలుపబడెను. (అ. ప్రె.)

మతవిద్య లేకపోతే మహమ్మదీయులకు చాలనష్టం

గౌ॥ సర్ శికందరు హయతుఖాన్ గారి అభిప్రాయము

జలందరు, ఏప్రిలు 10.—

"మహమ్మదీయుల మత, సాంఘికాభివృద్ధి మతశిక్షణము మీద ఏ నే ఆధారపడి ఉంటుంది. కనుక, మతశిక్షణములేని విద్యావిధానము మహమ్మదీయులకు చాల హానికరము." నిన్న పంజాబు ప్రధాని సర్ శికందర్ హయతుఖాన్ గారు పైవిధముగ ప్రకటించిరి.

శికందరు హయతుఖాన్ గారింకను ప్రసంగించుచు భావిసంతతికి మాతృదేశీయులను బాలికలను ముఖ్యముగ మతశిక్షణ మవసరమనిరి. మతశిక్షణాభావమే ప్రపంచమునందు నేడు వ్యాపించియున్న అశాంతికి కారణమనిరి. (అ. ప్రె.)

ఉర్దూ భాష భారతజాతికంతకు ఏకభాష

సర్ సికందరుగారి ఉద్బోధ

జలందరు, ఏప్రిలు 9.—

ఉరుదూభాష భారతదేశపు మహమ్మదీయుల యొక్కరిభాషయేకాదు, భారతీయులందరకును సంబంధించిన జాతీయభాష. డా. సర్ మహమ్మదు ఇక్బలుగారి మృతివార్షికోత్సవ సందర్భమున నేడు జరుపబడిన మహాసభ కధ్యక్షతవహించిన పంజాబుప్రధాని యగు సర్ శికందర్ హయతుఖాన్ గారు నుడివిరి.

శికందరుహయతుఖానుగారింకను ప్రసంగించుచు, ఇక్బలుకవీంద్రుని అనుసరించి ప్రజలందరును మతద్వేషములను తమ హృదయములనుండి పోగొట్టి సాభ్రాతృత్వమును పెంపొందింపవలెనని విజ్ఞప్తిచేసిరి. (అ. ప్రె.)

చక్రవర్తి క్షయరోగనివారణనిధి

బెంగాల్ గవర్నరుగారి ఉపన్యాసము

కలకత్తా, ఏప్రిల్ 10:—

చక్రవర్తి క్షయరోగనివారణనిధి సందర్భమున బెంగాల్ నిధి సంఘసభ ప్రభుత్వమందిరమున జరిగెను. సభకుగింపుసమయమున బెంగాల్ గవర్నరుగా నుపన్యసించుచూ హిందూదేశమున చక్రవర్తి క్షయరోగనివారణనిధి వసూలుచేయుటలో కలకత్తాయే హెచ్చు నిధి ని వసూలు గానించినదని తెల్పిరి

ఆనిధిని వసూలుచేయుటయందు శ్రీ॥ శ్రీ॥ బ్రాబోర్న్ ప్రభువుగారు హెచ్చు ఆసక్తి ప్రకటించిరని పర్ బాబ్జీగారు (బెంగాల్ గవర్నరు) పలికి ప్రసంగించిరి. బ్రాబోర్న్ ప్రభువు సంతోషమూర్తులగార్ల మరణములకు తమ సంతాపసూచనను ప్రకటించుచూ రెండు తీర్మానములను నామోదించిరి.

నిధిలోనికి 1939 సం॥ ఏప్రిల్ 1 వ తేదీకి ముత్తింగసూర్యయినవి రూపాయలు 7,49093-3-0. (అ ప్రె)

పురపాలక పారిశ్రామిక ప్రదర్శనము

అగ్నిప్రమాదం

12 అంగళ్లు తగులబడుట

మొరాదాబాదు, ఏప్రిల్ 10:—

నిన్నరాత్రి పురపాలక పారిశ్రామిక ప్రదర్శనమందు అగ్నిప్రమాదం సంభవించెను. 12 అంగళ్లు స్వాహమయ్యెను. మంటలను ఆర్పుటకు పోలీసువారు, నీళ్లుమోసేవారు చాలా కష్టపడిరి మంటలు అరగంటసేపుతరువాత చల్లార్చబడెను. (అ. ప్రె.)

హరిజనవసతులు

మంత్రిగారు దర్శించుట

రాంఛీ, ఏప్రిలు 11.—

బీహారు ప్రజారోగ్య మంత్రి. జగ్లాల్ చౌదరీగారు యీదినం మధ్యాహ్నం రాంఛీ హరిజన వసతులను దర్శించిరి. వారికిక్కడ సన్మాన పత్రం మొసంగబడెను. తరువాత అనేక హరిజనులు గుడిసెలకు వెళ్లి వారికి నిర్మలత్వపు ముఖ్యావశ్యకతను నచ్చజెప్పిరి.

అసాయంకాలము ఒక బహిరంగసభలో జగ్లాలు చౌదరీగారు ఉపన్యసించుచూ హిందూ-ముస్లిము ఐక్యతను కోరుచు, ఆదివాసి ఉద్యమమును విమర్శించుచూ (బీహారునుండి ఛోటానాగపూరు పేరు చేయవలెనను ప్రచారమూ) యీఉద్యమము 8 వ పార్టీవారును చెడ్డసలహాదారులును అనువారిచే లేవనెత్తబడిన దనియు నుడివిరి. కద్దరు వస్త్రధారణము యొక్క ఆవశ్యకతను, గ్రామ పరిశ్రమల అభివృద్ధి గురించియు చౌదరీగారు తేటతెల్లముగా సభికులందరకు చెప్పిరి. వారు రాత్రి పాట్నాకు వచ్చిరి. (అ. ప్రె)

పదేసహబా ఆందోళన

ఉర్దూపత్రిక సంపాదకునకు బెదరింపులేఖ

లాహోర్, ఏప్రిల్ 10:—

నిషేధ ఉత్తరువును ఉల్లంఘించి "పుబ్జా" పాడుటచే యీదినం 125 గురు షియ్యాలు అరెస్టు చేయబడిరి. అరెస్టుఅయినవారిలో బొంబాయి, కలకత్తా, కాన్పూరులనుండి జట్టులుగా వచ్చిన వారుకూడ గలరు.

"అసర్ షియా" అనే ఉర్దూపత్రిక సంపాదకుని బెదరించుచు వారుగాని మిదేసహాబా ఆందోళనగురించి ప్రకటించుచున్న ప్రతికూలభావమును విడిచిపెట్టనిచో తరువాత చాల ప్రమాదములకు గురికాగలరని ఒక ఉత్తరము ఆ ఉర్దూపత్రికసంపాదకులకు చేరినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

కాశీలో 24 గంటల నిషేధ ఉత్తరువు

నూరుమంది హిందువులు అరెస్టు చేయబడిరి

కాశి, ఏప్రిలు 10.—

జిల్లా మేజిస్ట్రేటుగారు 24 గంటల నిషేధ ఉత్తరువును అమలు జరిపినందున హిందువులందరు తమ యిండ్లనువిడచి బైటకువచ్చుటలేదు. కాని యిండ్లనువిడచి బైటకువచ్చిన 100 గురు హిందువులు అరెస్టు చేయబడిరి. పోలీసు సూపరింటెండెంటుగారు కొన్ని కట్టుబాట్లు గావించిరి. అందుచే మహమ్మదీయులు ఘోరం ఉద్రేకింపును ఆపుజేసిరి. (అ. ప్రె.)

నిరుద్యోగ సమస్య

ఒక యువకుని ఆత్మహత్య

లాహోరు, ఏప్రిలు 10.—

నిరుద్యోగమునచే లాహోరులో మంచికుటుంబమునకుచెందిన ఒక హిందూ యువకుడు ఆత్మహత్య గావించుకొనుటకు ప్రయత్నించి యీదినం మేయో ఆసుపత్రికి కొంపోబడి అక్కడ అకడువుల బానిసట్లు తెలియుచున్నది.

ఆ మరణించిన యువకుడు వారు యింటియందు ఒక గదిలో తెలివి లేకపడియుండెను. ఆ సంగతి తెలుసుకొని యింటివారు వానిని యీ దినం ఉదయం ఆసుపత్రిలో చేర్చగా తెలివిలేకయుండే అక్కడ మరణించెను. యువకుని శవపరీక్ష గావింపబడగా నల్లమందు తిని ఆత్మహత్యకు ప్రయత్నించినట్లుగా కనుగొనబడెను. చనిపోయిన యువకునిదగ్గరనున్న ఉత్తరఘుబట్టి వానిని యిటీవలనే ఉద్యోగమునుండి తీసివేసినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

కీ॥ శే॥ హార్దయాళుగారు

లాహోరు, ఏప్రిల్ 8:—

ఇటీవల అమెరికాలో ఆకస్మికముగమరణించిన హార్దయాళుగారి ప్రతిభావిశేషములను, గుణసంపత్తిని, దేశాభిమాన నిరతిని స్వార్థత్యాగమును ప్రశంసించుచు, పలువురు పురప్రముఖులు నిన్నటి దినమున సభ జరిగిన బహిరంగసభయందు ప్రసంగించిరి. కీర్తిశేషునిబంధువులకు సానుభూతి తీర్మానములు గూడ గానింపబడెను. (అ. ప్రె.)

అ. భా. తపాలా పనివారల సభ

450 తీర్మానములు

అర్హతల బట్టియే ఉద్యోగపదవులు నియమింపవలెను

లాహోరు, ఏప్రిలు 8.—

ఎన్. ఎం. జోషిగారి అధ్యక్షత నిచ్చు సమావేశమైన, అఖిలభారత పోస్టలు, ఆర్. ఎం. ఎస్. పనివారల సమావేశము 450 తీర్మానముల గానించిన పిదప నిన్నటిదినమున పరిసమాప్తి చెందెను

ఈసభవారు 55 వత్సరముల వయస్సుదాటిన వారికి "ఎక్స్టెన్షను" ఇవ్వరాదని హెచ్చరించుచు, అంగుకు విరుద్ధముగ పంజాబు, సరిహద్దు పరగణాలలో అవలంబింపబడిన విధానము చేచాల చిక్కు లేర్పడునని భయమును తెలియచ్చిరి. రోజును ఆఫీసులో పనిచేయవలసినకాలపరిమితిని 8 గంటలనుండి 7 గంటలకు తగ్గింపగోరిరి. క్రొత్తగా ప్రవేశించు చిన్న ఉద్యోగులకొసగు జీతములు, ఉద్యోగుల లిండికైన సరిగా జాలుట లేదనిచెలిపి హెచ్చింపగోరిరి. అర్హతలబట్టియే ఉద్యోగములకు నియమింపబడవలెనుగాని స్థానిక సిద్ధాంతములబట్టి నియమింపరాదని హెచ్చరించిరి. గురు నానక్, గురు గోవిందసింగుల జన్మదినోత్సవములను పోస్టలు సెలవులుగ ప్రకటింపవలెనని గోరిరి. (అ. ప్రె.)

విశ్వవిద్యాలయములలో చిత్రకళలు

బొంబాయిప్రధాని అభిప్రాయము

బొంబాయి, ఏప్రిలు 8.—

"మనుష్యులకు ఆహారపానీయములెంత అవసరమో చిత్రకళాభివృద్ధికూడ అంతయే అవసరము" భారతదేశపు చిత్రకళాసంఘ వార్షికోత్సవము సందర్భమున నాధ్యక్షతవహించు, బొంబాయి ప్రభుత్వ ప్రధానియగు శ్రీ ఖరేగారు పై విధముగ నుడివిరి.

ప్రధానమంత్రి గారింకను మాటలాడుచు విశ్వవిద్యాలయము రాష్ట్రీయ శాఖగ మార్చబడినపుడు విశ్వవిద్యావిధానమున చిత్రకళల గూడ నొకభాగముగ ప్రవేశపెట్టెదనని ప్రకటించుచు, చిత్రకళను పూర్వపు ఔన్నత్యస్థితికి దెచ్చుట ప్రభుత్వమువారి కర్తవ్యమనిరి. (అ. ప్రె.)

NACET

నాణ్యమునకు గాని, మూల్యమునకు గాని నాసెట్ సెట్టు ధరకు మించినది లేదు. పోతపోసిన కేసులో నాసెట్ రేజరు రెండు నాసెట్ బ్లేడ్లు అమర్చబడినవి.

ఎక్కువ క్షవరములకు పనికి వచ్చే తక్కువ ధర బ్లేడ్లలో నాసెట్ నకు మించినవి లేవు.



ధర సెట్టు 1-కి 10 అణాలు.





భారత శాసనసభ

హిందూ విడాకులబిల్లు

ప్రభుత్వప్రాతికూల్యం

సెలెక్టుకమిటీ ప్రతిపాదనవైచర్చ

అధ్యక్షునిర్ణయం ; సభలో కలకలము

(మా ప్రత్యేకవిలేఖిత)

క్రొత్తఢిల్లీ, ఏప్రిల్ 11:—

దేశముఖ్ గారి "హిందూ విడాకుల బిల్లు" చట్టం అయ్యే అవకాశం లేదని ప్రభుత్వచట్ట సభ్యులైన సర్కారుగారే ప్రాతికూల్యంవల్ల ఇవ్వాళ తేలింది. బిల్లులో ఉన్నలోపాలను ఎత్తిచూపుతూ, బిల్లు ఏవిధంగా చూసినా, నిరాకరణయోగ్యమని సర్కారుగారు చెప్పారు. బిల్లుయొక్క ఉద్దేశ్యం తమకు సమ్మతమేగాని బిల్లు రచించబడిన స్వరూపం చాలా అధ్వాన్నమనీ, తెలివిగల స్త్రీ ఎవ్వతె ఈబిల్లును చూసి మోహపడదనీ సర్కారుగారి నిశ్చయం.

ప్రభుత్వంవారు ప్రాతికూల్యం తెలుపుతారని ఊహించి బిల్లుప్రతిపాదకు లైన దేశముఖుగారు నాలుగు గంటలసేపు బిల్లును సమర్థిస్తూ ఉపన్యసించారు. మిగిలిన ఒక గంట కూడా వారి ఉపన్యాసంతో సరిపోయ్యేదే కాని, ప్రభుత్వసభ్యులైన సర్కారుగారు తమ ఉద్యోగకాలం ఈసమావేశంతో తీరిపోతుంది గనుకా, బిల్లుమీద చర్చావకాశం ఈసమావేశంలో ఇక ఉండదు గనుకా, తమను ఉపన్యసించ నివ్వమని కోరారు. తమ ఇష్టం వచ్చినంత సేపు మాట్లాడటానికి వీలున్నది. గనుక తమ హక్కును తాము వదలుకోటానికి ఇష్టపడము అని దేశముఖ్ గారు పట్టుదల చూపారు. కాని అధ్యక్షస్థానంలో ఉన్న అఖిల చంద్రదత్తా గారు సాయంత్రం నాలుగు గంటలకు దేశముఖుగారు తమ ఉపన్యాసం చాలించి సర్కారుగారి కవకాశం ఇయ్యాలని నిర్ణయించారు. ప్రస్తుతావసరాలను బట్టి తామనిర్ణయం తెలుపుతున్నామగాని, ఇకముందు కలిగే సందర్భాలకు ఈనిర్ణయం వర్తించదని సభ్యులను సమాధానపరచజూచారు. కాని సభ్యులు అందుకు సమ్మతి సూచించలేదు. దేశముఖ్ గారు లేచి అధ్యక్షనిర్ణయం అన్యాయమన్నారు. అధ్యక్షనిర్ణయాన్ని విమర్శించరాదని తెలిపిన మీదట "అన్యాయం" అనే ముక్కను ఉపసంహరించుకున్నారు. జిన్నా, దేశాయిగార్లు జోక్యంతీసుకొని దేశముఖ్ గారు తమఉపన్యాసము ముగిస్తారనీ అధ్యక్షులు తమనిర్ణయాన్ని ఉపసంహరించుకోవలసిందనీ తెలుపగా, ఆపరిష్కారమార్గం అంగీకృతమైనది. సభలో కలవరం శాంతించింది.

దేశముఖ్ గారి ప్రశ్న

"బాధపడుతున్న పెళ్లాలకు తప్పించుకోటాని కొక అవకాశం కల్పిస్తున్నది. ఆఅవకాశం ఉపయోగించుకోటానికి ఇష్టములేకపోతే ఉపయోగించుకోకుండ ఉండవచ్చు. బిల్లు నిర్బంధపు బిల్లుకాదు" అని దేశముఖ్ గారి సమర్థనం. బిల్లులో లోపాలున్నయి అని అనేటట్లయితే ఘోరాకాబిల్లును తెచ్చినట్లు ప్రభుత్వమువారే లోపరహితమైన హిందూవిడాకులబిల్లును ఎందుకు సభలో ప్రవేశపెట్టరాదు అని అడిగారు.

బిల్లులోనిలోపాలు-సర్కారుగారి వివరణం

విడాకులిచ్చే సందర్భములో పిల్లలపోషణను గురించిగాని వారసత్వపు హక్కులను గురించిగాని నిర్ణయము తెలిపే క్లాజు లీబిల్లులో లేవు. విడాకులకు అవకాశమిస్తే ఈ అంశాలను నిర్ణయించవద్దా? బిల్లుమీద అభిప్రాయము తెలిపిన వారిలో చాలామంది, పురుషులకు కూడా విడాకులహక్కు ఉండాలని తెలిపారు. పురుషులకు కూడా విడాకులహక్కు ఉండేటట్లుగా సెలెక్టు కమిటీ మార్పు చెయ్యటానికి బిల్లుయొక్కస్వరూపం, అవకాశమియ్యటంలేదు. స్త్రీలు తమ హక్కులను నిలబెట్టేనాయకునిగా దేశముఖ్ గారికన్న సమర్థుని ఏరుకోవాలి. ఉద్దేశ్యం ఎంతమంచిదైనా ప్రస్తుతపు బిల్లుమాత్రము చాలా లోపపూరితంగా ఉన్నది."అని సర్కారుగారి విమర్శ.

(అసోసియేటెడ్)

క్రొత్తఢిల్లీ, ఏప్రిల్ 11:—

హిందూవివాహకులబిల్లుచర్చను తిలకించడానికి అనేకస్త్రీలు ప్రేక్షకస్థానం అలంకరించారు. కొన్ని సందర్భాలలో హిందూ స్త్రీలకు విడాకులహక్కు ఇచ్చే తమబిల్లును సెలక్టు కమిటీకి పంపవలసిందని దేశముఖ్ గారు ప్రతిపాదించారు. ప్రభుత్వసభ్యులైన సర్కారుగారికీ, ఇతర బిల్లు ప్రతికూలవాదులకూ ఘాటుగా సమాధానం చెపుతూ దేశముఖ్ గారుచేసిన నాలుగు గంటల ఉపన్యాసంలోని ముఖ్యమైనవాడా లేవంటే:—

బిల్లు నిర్బంధపుబిల్లుకాదు, దేశముఖ్ గారి సమర్థనం

"బిల్లు ఎవరినీ నిర్బంధించబంలేదు. ఎన్ని కష్టాలున్నా ఆమగనితోనే ఉండటానికి నిశ్చయించుకునే స్త్రీలు ఆ ప్రకారమే ఉండవచ్చు. ఆ కష్టాలలోనుండి విముక్తి పొందదలచుకున్న స్త్రీలకు ఈ బిల్లు అవకాశమిస్తున్నది.

హిందూ లాకుగాని శాస్త్రానికిగాని విరుద్ధం కాదు

ఈ బిల్లు హిందూలను మీరిపోవుటంలేదు. హిందూశాస్త్రాలకు విరుద్ధంకాదు. హిందూమతం పరిస్థితులనుబట్టి అనేకమార్పులు చెందింది. ఇందుకు నిదర్శనం కావాలంటే సనాతనసభ్యులైన బజోరియాగారే నిదర్శనం. వారు వైశ్యకులస్థులు. హిందూ శాస్త్రప్రకారం హిందూమతాన్ని సరించి వాదించటానికి బ్రాహ్మణులు, క్షత్రియులుమాత్రమే అర్హులు. నేడు బజోరియాగారిసభలో హిందూ మత సంరక్షకులై హిందూమతం తరపున వాదించటంలేదా? పూర్వాచారపరాయణులైన మద్రాసు ప్రధాని సి. రాజగోపాలాచారిగారు బిల్లుకు సమ్మతితెలిపారు. హిందూమత ప్రతికూలమైయుంటే, హిందూ మహాసభాధ్యక్షులైన సావర్కరుగారు బిల్లుకు అనుకూల్యం తెలిపి ఉండేవారు కారు.

ప్రభుత్వం అవలంబించవలసిన వైఖరి

భార్యాభర్తకి ఉండగా ఇంకొక స్త్రీని పెళ్లి చేసుకోరాదని గోవిందలాల్ శివలాల్ మోతీలాల్ గారు స్టేటు కౌన్సిలులో తీసుకునివచ్చిన బిల్లుపైన దేశీయాంగ కార్యదర్శి ప్రభుత్వాభిప్రాయాన్ని వెల్లడిస్తూ తమంతటతామే ప్రభుత్వంవారు సంఘసంస్కరణబిల్లులు తీసుకుని రానప్పటికీ, ప్రజాభిప్రాయం అనుకూలంగాఉండేపక్షంలో అనధికారసభ్యులు తీసుకునివచ్చిన సంఘసంస్కరణపు బిల్లులకు, ప్రభుత్వంవారు సహాయం చేస్తారని చెప్పారు. ఈబిల్లు విషయంలో అట్టి వైఖరినే అవలంబించాలి. 1856 లో విధవావివాహ చట్టాని కౌనుకూల్యం తెలుపుతూ, ఈచట్టం ఉపయోగపడి నిర్బంధపు బ్రహ్మచర్యపు వ్రాతను ఒక స్త్రీయైనా తప్పించుకో గలిగేటట్లయితే ప్రభుత్వంవారు తప్పక చట్టాన్ని బలపరుస్తారన్నారు 1856 లోకంటె ఇప్పుడు పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నయి. వైస్రాయిగారి కార్యనిర్వాహక కౌన్సిలులో అప్పుడందరూ ఆంగ్లేయులే. ఇప్పుడు భారతీయులు కూడా ఉన్నారు. ఈ భారతీయులు వైస్రాయిగారికి సంఘసంస్కరణావశ్యకతను బోధించవచ్చు.

విడాకులిచ్చే సందర్భాలు

పుంస్త్వవిహీనుడైన మగనితోనూ, చాలామంది స్త్రీల పెళ్లిచేసికున్న మగనితోనూ, పరిగా చూడక తన్ను వదిలివేసిన మగనితోనూ స్త్రీ కాపురం-చెయ్యాలని బలవంతులైన హిందువులెవరైనా కోరుతారా? బిల్లు ఇట్టి సందర్భాలలో విడాకుల అవకాశం కల్పిస్తున్నది. మనమతంలో పెళ్లి కాంట్రాక్టువంటిదికాదు. శాశ్వతసంబంధం అని కొందరు వాదిస్తున్నారు. కాని పెళ్లాం ఎటువంటిదైనా మగడు నచ్చలేదనే మాత్రాన్ని అమలుపరుస్తున్నారా?

పురుషుల జబర్దస్తీ అంతమందాలి

కొంతమంది స్త్రీలు గూడా ఈ బిల్లుకు అభ్యంతరం తెలిపినట్లు ప్రతికూలవాదులు ఘోషిస్తున్నారు. అన్నిపక్షాలవారూ ప్రతికూలమైనారంటే ఆబిల్లులో ఏదో గొప్పకీడుగుణమున్న దన్నమాట. (సభలోనవ్వు) అన్నిపక్షాలూ ప్రతికూలంగా ఉంటే బిల్లు నెగ్గడాని కవకాశముంటుందా అని కోవాస్జీ జహాంగీరుగారు ప్రశ్నిస్తున్నారు. హిందువులలో చాలామంది సహేతుకంగా ఏది చెప్పినా వినేవారే ఈతేపనా బిల్లు నెగ్గకపోవచ్చు. కాని నేడుగాకున్న రేపైనా హిందువులలో ప్రబోధంచేసి నామాటకు బప్పించగలననే నమ్మకం నాకున్నది. సనాతన ఛాందసుల ప్రాతికూల్యం నాకు విస్మయం కలిగించటంలేదు. వారితో కూడా ప్రభుత్వంవారు కలవటం నన్ను ఆశ్చర్యంలో ముంచి ఎత్తుకున్నది. ఈసనాతన ప్రభుత్వసంయోగాన్ని బలహీనపరిచి హిందూవివాహ పద్ధతులలో ఇమిడిఉన్న పురుషుల జబర్దస్తీని అంతము పొందించాలి. పురుషుల జబర్దస్తీని నిలువపెట్టడానికి సనాతనులూ ప్రభుత్వంవారూ ఏకం అవుతున్నారు."

అధ్యక్షు నిర్ణయము

ప్రభుత్వ సభ్యులైన సర్కారుగారు తమకు మాట్లాడడానికి అవకాశమియ్యవలసినదని కోరటంవల్ల సాయంత్రం 4 గంటలకు దేశముఖ్ గారు తమ ఉపన్యాసం ముగించాలని అధ్యక్షులు నిర్ణయించారు. దేశముఖ్ గారింకా ఏమైన చెప్పతలచుకుంటే సిమ్లా సమావేశంలో చర్చకు వచ్చినపుడు చెప్పవచ్చునన్నారు. దేశముఖ్ గారికీ, ఇతర కాంగ్రెసుపార్టీ సభ్యులకూ ఈనిర్ణయము నచ్చలేదు. సభ్యుడి హోదాలో తమకున్న హక్కును హ్రాస్వపరచరాదని దేశముఖ్ గారు వాదించారు. నిబంధనల ప్రకారం బిల్లును ప్రతిపాదించే అతడు తన ఉపన్యాసం ముగించేవరకూ ఇతరులు మాట్లాడటాని కవకాశం లేదని పంతానంగారు నిరూపించారు. "సర్కారుగారివ్వాళ మాట్లాడకపోతే ఏమి? సర్కారుగారు లేకపోయినా వారితరఫున ఎవరో ఒకరు వస్తారుకదా. దేశముఖ్ గారినే ఇవ్వాళ మాట్లాడనిచ్చి, సిమ్లా సమావేశంలోనే ప్రభుత్వాభిప్రాయం వ్యక్తం కానియ్యరాదా" అని సోంగారి ప్రశ్న. అధ్యక్షులు తమ నిర్ణయాన్ని మార్చుకోక దానినే మళ్లీ నొక్కి చెప్పారు. హిందూశాస్త్రాలలో తమబిల్లు కౌఠారమైన ఉదాహరణాలను చూపిస్తూ దేశముఖ్ గారు 4 గంటలు కొట్టిందాకా ఉపన్యాసం చేసినపిదప మళ్లీ ఈ సమస్య బయలుదేరింది. సర్కారుగారు అధ్యక్షనిర్ణయం కోరలేదనీ, ఉపన్యాసం చెయ్యటానికి కోరిక వెలిబుచ్చారని అధ్యక్షులు నిర్ణయం తెలుపవలసిన అవసరం కలుగలేదనీ స్వామి వెంకటాచలం చెట్టిగారు వాదించిన అనంతరం అధ్యక్షులు తమ నిర్ణయం తాత్కాలికమైనది మాత్రమేనని ఇకముందు పొడచూపే సందర్భాలకు వర్తించదనీ సమాధాన పరచారు. కాని దేశముఖ్ గారు తమపట్టు విడువలేదు.

జిన్నా దేశాయిగార్ల జోక్యము

నిబంధనలప్రకారం బిల్లు ప్రతిపాదకుని ఉపన్యాసానికి కాలపరిమితి లేదనీ, అధ్యక్షులు ప్రతిపాదకుని, ఇతరులు మాట్లాడవలసి ఉన్నారు గనుక ఉపన్యాసం ముగించవలసిందిగా కోరవచ్చునే గాని నిర్బంధరూపంగా శాసించటానికి వీలులేదనీ జిన్నాగారు ఆక్షేపించారు. దేశముఖ్ గారు తమంతటతామే ఉపన్యాసాన్ని త్వరలో ముగిస్తారనీ అధ్యక్షనిర్ణయం అవసరమనీ దేశాయి, సర్కారుగార్లు తెలిపినమీదట, తాము నిర్ణయం చెప్పాలనే ఉద్దేశ్యం తమకెంతమాత్రమూ లేదని అధ్యక్షులు స్పష్టంచేశారు. అంతటితో ఈ కలకలం ముగిసింది. ప్రభుత్వసభ్యులైన సర్కారుగారు ఈక్రిందివిధంగా ఉపన్యాసంచేశారు:—

సర్కారుగారి ఉపన్యాసము

"సంఘసంస్కరణపు బిల్లులవిషయంలో దేశముఖ్ గారికి నేను ఎన్నోవిధాల సహాయంచేశాను. నెనుకటి సమావేశంలో ఈబిల్లు చర్చకు ఒక అధికారదినాన్ని దానంచేశాను. బిల్లుయొక్క ఉద్దేశ్యము చాలా ప్రశంసనీయమే. కాని ప్రస్తుత బిల్లు స్త్రీలకు ఎట్టి సహాయము కలుగచెయ్యలేదు.

ప్రజలలో అధికసంఖ్యాకులు ప్రతికూలురు

ఈబిల్లుయొక్క ఫలితాలను అనుభవించే ప్రజలలో అధికసంఖ్యాకులు బిల్లుకు అనుకూలంగా ఉన్నట్లు ఋజువుచెయ్యవలసిన భారం దేశముఖ్ గారిది. బిల్లుపైచేరిన ప్రజాభిప్రాయాలను పరిశీలిస్తే, ఈ ఋజువుచెయ్యటం సంభవం కాదని తేటపడుతుంది. దేశముఖ్ గారు ప్రజాభిప్రాయాలను మూడు రకాలుగా విభజించారు. బిల్లు కనుకూలమైనవి, ప్రతికూలమైనవి, తటస్థమైనవి. మద్రాసు అస్సాం గాస్ట్రాలలో చాలామంది బిల్లుకు అనుకూలంగా అభిప్రాయం తెలిపినట్లు దేశముఖ్ గారు లెక్కచేశారు. అనుకూల్యం తెలిపినట్లుగా వారు భావించినవారిలో చాలామంది సెలెక్టుకమిటీ కొన్నిమార్పులు చేసే సమములో బిల్లు తమకు అంగీకారయోగ్య మవుతుందన్నారు

పురుషులకుకూడా హక్కు ఉండాలి

విడాకులిచ్చే హక్కు పురుషులకుకూడా ఉండాలనటం, వారు సూచించిన మార్పులలో ముఖ్యమైనది. ఆ మార్పు ఈ బిల్లులో చెయ్యటానికి అవకాశంలేదు. ఎందుకంటే, "హిందూ స్త్రీలకు విడాకుల హక్కు కల్పించేబిల్లు" అని ఈ బిల్లుకు నామకరణం చేశారు. బిల్లు కిచ్చిన పేరును బట్టి బిల్లుయొక్క కారణావళిని వివరించారు. ఆ కారణావళిని విరిపివెయ్యే మార్పు చెయ్యటానికి వల్లకాదు. పురుషులకుకూడా హక్కు కల్పించేటట్లయితే బిల్లుయొక్క కారణావళి ఈ క్రిందటితిగా మార్చవలసివస్తుంది 'భార్యలు తెచ్చిపెట్టే పరిస్థితులవల్ల భర్తల బ్రతుకు కష్టానపడుతున్నది. ఇట్లా చాలా సందర్భాలలో జరుగుతున్నది. హిందూ భర్తలుకూడా మనుష్యులే అని భావించి వారికష్టాలను గట్టెక్కించటానికి ఈ బిల్లు తీసుకునివస్తున్నాము" (సభ్యుల నవ్వు.)

బిల్లులో కొన్ని మార్పులుచేస్తే ఆమోదించేటట్లు తెలిపే అభిప్రాయాలను బిల్లుకు అనుకూలమైన అభిప్రాయాలుగా పరిగణించటం గొప్ప పొరపాటు. మద్రాసురాష్ట్రంలో బిల్లుకు అనుకూలంగా ఎనిమిది అభిప్రాయాలుచేరినయి- అనీ ప్రతికూలమైనవి మూడనీ, తటస్థమైనవి మూడనీ లెక్కించారు. పది అభిప్రాయాలు బిల్లుకు విరుద్ధంగా ఉన్నయి. బిల్లులో సవరణలు అసమగ్రం అసంతృప్తికరం అని సర్ పి. ఎస్. శివస్వామియ్యరుగారి అభిప్రాయం.

బిల్లులో ఉండి యుండవలసిన అంశాలు

విడాకులిచ్చే సందర్భంలో పిల్లలపోషణభారం ఎవరిది, వారసత్వపు హక్కులు ఏరీతిగా ఉంటయి అనే అంశాలను బిల్లు నిర్ణయించటం లేదు. కారణావళిమాత్రం తెలిపి బిల్లులో అసలు క్లాజులేవి లేకున్నా బాగుండేది. బిల్లులో ఒక్కటే ఒక్కక్లాజుమాత్రం ఉండటం అసందర్భంగా ఉన్నది.

అస్సాంలోనుండివచ్చిన అభిప్రాయాలలో నూటికి 60 తమబిల్లు కనుకూలంగా ఉన్నట్లు దేశముఖ్ గారు పరిగణించటం మహత్తరమైన పొరబాటు. ఆ పరిగణనంలో నూటికి 800 వంతు తప్పు. సభలో చర్చకున్న బిల్లుస్వరూపాన్ని ఆ అభిప్రాయాలు గట్టిగా ఖండిస్తున్నయి.

ప్రభుత్వవైఖరి

ప్రజాభిప్రాయం అత్యధిక ప్రాతికూల్యం చూపినా, నీతికి ప్రత్యక్షవిరుద్ధమైతే ప్రభుత్వంవారొకచట్టాన్ని ఘనీ అమలుపరుస్తారు. తదితర సందర్భాలలో మతసాంఘిక విషయాలపట్ల ప్రభుత్వంవారి వైఖరి, ఉన్న పరిస్థితులను ఉండనియ్యటమే. విడాకుల హక్కు లేకపోవటం నీతికి ప్రత్యక్షవిరుద్ధంకాదు. శిశుహత్యనీతికి ప్రత్యక్షవిరుద్ధం. విడాకులహక్కు లేకపోవటం ఆతరగతిలో చేరదు.

ఒకవేళ బిల్లునెగ్గినా?

బిల్లు ఒకవేళ శాసనసభలో అధికసంఖ్యామూలంగా నెగ్గినా, ప్రజలలో అధికసంఖ్యాకులు ప్రతికూలంగా ఉంటంవల్ల ప్రభుత్వంవారు దీనిని చట్టంచేసి అమలుపరచటం అసంభవం. అట్లాచేస్తే స్వల్పసంఖ్యాకులైన సభవారి నిర్ణయానికి అధిక సంఖ్యాకులైన ప్రజలను బద్ధులను చెయ్యటంతో సమానమవుతుంది.

బిల్లులో మరతులను సులభంగా భంగపరచవచ్చును

పుంస్త్వ విహీనతను విడాకులకు ఒక కారణంగా బిల్లులో నిర్వచించారు. ఒకమనిషియొక్క పుంస్త్వం తిరిగి అభివృద్ధి అవటానికి వీలున్నదా లేదా అని కోర్టులో పరిష్కారం అవటం చాలా కష్టసాధ్యం. అభివృద్ధిఅవదు అని అవతలి పార్టీవారొక డాక్టరుదగ్గరనుండి సర్టిఫికేటు తీసుకునివస్తే, డబ్బుగలవాడైతే ఇతడు పదిమంది డాక్టర్ల దగ్గరనుంచి, అభివృద్ధి అవటానికి వీలున్నదని సర్టిఫికెట్లు తీసుకొనివస్తాడు. చివరకు మందులవల్ల మాకులవల్ల అభివృద్ధి అవటానికి వీలున్నదని కోర్టువారు నిర్ణయిస్తే, మందులు మాకులు పుచ్చుకునియం చేసుకోవాలి అనే నిర్బంధం బిల్లు విధించటం లేదు.

మతంమారితే విడాకులు కోరవచ్చునని ఒక మరతు తెలుపుతున్నది. మతంమారినా పెళ్లాన్ని ద్వేషించకుండా ప్రేమించటానికి సిద్ధమయ్యే భర్తలమాట ఏమిటి?

ఇంకొకస్త్రీని పెళ్లి చేసుకుంటే, భార్య విడాకు లియ్యవచ్చునని ఒకమరతు తెలుపుచున్నది. పెళ్లి చేసుకోకుండా ఇద్దరు ముండలను ఉంచుకుంటే పెళ్లానికి విడాకులిచ్చే యోగ్యత ఉండదు.

3 ఏళ్ళదాకా పెళ్లాం మొహం చూడకపోతే విడాకులు కోరవచ్చునని బిల్లులో ఉన్నది. 2 ఏళ్ల 11 నెలల 29 వ రోజున పెళ్లాన్ని చేరితే తప్పు ఉండదు. ఒక్కరోజు ఆలస్యమైతే విడాకుల కవకాశం ఉంటుంది.

పురుషుల అవినీతి వర్తనను అరికట్టటం లేదు

ఒక హిందువు ఇద్దరు ముండలను శాశ్వతంగా ఉంచుకుంటూ, బొత్తిగా మొహంకూడా చూడని పెళ్లాన్ని, 2 ఏళ్ళ 11 నెలల 29 వ రోజున ముఖావలోకనం చేస్తే, చాలు. అతని భార్యకు విడాకులు పొందటానికి వీలుండదు.

పిల్లలపోషణమాట ఏమిటి? పిల్లలపోషణ చెడిపోతుందేమో అనే ఆదుర్దాతో చాలామంది స్త్రీలు ఈవిడాకుల హక్కును ఉపయోగించుకోరు. ఆస్తి సంక్రమణమూట ఏమిటి? హిందూలాలో ఒదారు విధులైన స్త్రీ ధనాలున్నయి.

ఈ బిల్లుకన్న ఇప్పటి హిందూ లాయే ఎక్కువ శ్రేష్ఠం

ఈ బిల్లుకన్న యిప్పుడు హిందూ లాలో ఉన్న ఏర్పాటే బాగున్నది. న్యాయసమ్మతమయిన వేరుబాటుకు హిందూ లా ఒప్పుకుంటున్నది. అంతేకాక భార్యవున్న యింట్లోనే ముండనుకూడా ఉంచినా, భర్తచేసే ఉపద్రవచర్యలయాలంగా ప్రాణంపోతుందేమో అనే భయం ఉదయించినా, భార్యకు భరణంకోరడానికి హక్కువున్నది. కోర్టువారు నిర్ణయం చెప్పటంలో భార్యకు ఎక్కువ అనుకూలంగా తీర్పుచెప్పడానికి వీలున్నది.

సెలెక్టు కమిటీ ప్రతిపాదనను ఒప్పుకోరాదనడానికి కారణం

ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించాలనే ప్రతిపాదనను ఒప్పుకుంటే, బిల్లుయొక్క సిద్ధాంతం ఆమోదించినట్లవుతుంది. బిల్లుయొక్క సిద్ధాంతం విడాకులిచ్చే హక్కు స్త్రీలకే ఉండడం కాని పురుషులకు ఉండాలని కాదు. అచ్చగా స్త్రీలకు మాత్రం విడాకుల హక్కు ఉండటం ప్రజలలో అధిక సంఖ్యాకుల అభిప్రాయానికి ప్రతికూలం. కాబట్టి సెలెక్టు కమిటీ ప్రతిపాదనను ఆమోదించటం న్యాయంకాదు.

హిందూ లా ప్రకారం వివాహసంబంధానికి సంస్కారమని హిందూ న్యాయమూర్తు లర్థం చెప్పారు, ఆ అర్థంతోనే నేను ఏకీభవిస్తాను.

ప్రచారంవల్ల జరుగవలసినపని, బిల్లు అనవసరం

హిందువులఅభిప్రాయాలలోమారుదలరావాలి గాని బిల్లులమూలంగా శాసనంచెయ్యవలసిన విషయంకాదు. హిందువుల దృక్పథంలో మార్పుదానంతట అదేవస్తున్నది. నచ్చచెప్పటం మూలంగాను, ప్రచారంమూలంగాను, వాదప్రతివాదాల మూలంగాను సంపూర్ణమైనమార్పు శీఘ్రంలో కలిగేటట్లుగా ప్రయత్నపడవచ్చు. ఇది సాధ్యం. స్త్రీలు తమ హక్కులను వృద్ధిచేసుకోటానికి దేశముఖ్ గారికన్న సమర్థుని ఎన్నుకోవాలి" (సభలో నవ్వు).

సభ రేపు కూడుతుంది.

యూదులకు సహాయము

బొంబాయి సంఘమువారి విజ్ఞాపనము

బొంబాయి, ఏప్రిల్ 11:—

మొన్న కాంస్టేబియాంకమోనో అను పొగయోడలో వెళ్లిన 900 మంది యూదులకు ద్రవ్యసహాయము చేయవలెనని బొంబాయి యందలి జాయిష్ రిలీఫ్ అసోసియేషనువారు కోరుచున్నారు. వీరు కట్టుగుడ్డతో రావలసినవారైరనియు, వీరికి తోడుకొనుటకు సద్దు, తినుటకన్నము లేదనియు సంఘమువారు తెలుపుచున్నారు. ధర్మాత్ములనుభారతీయులు యూదులకై విరాళము లొసంగవలెననివారు కోరుచున్నారు. విరాళములు ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వెల్లింపవలెను.

(అ. ప్రె)

రాజకోట వ్యవహారం

మహాత్మునికి రెసిడెంటుకు సంభాషణ

అల్పసంఖ్యాకప్రాతినిధ్యము

రాజకోట, ఏప్రిలు 10:—

యీవాళ మధ్యాహ్నము 3 గంటలకు మహాత్ముడు రెసిడెన్సీకి బయలుదేరాడు. మోటారు కారు రావడం ఆలస్యమయినందున మహాత్ముడు కొంతదూరం ఎండలో నడిచి వెళ్లాడు. తరువాత వకటాంగాబండి దొరికింది. దానిలో వెళ్లాడు. మహాత్ముడు వెళ్లినతరువాత కారువచ్చింది. గాంధి మహాత్ముడు రెసిడెంటు గిబ్సన్‌గారితో 75 నిముషాలసేపు మాట్లాడాడు. సాయంకాలం 4 గంటలకు రెసిడెన్సీ నుంచి బయలుదేరాడు. అప్పుడు మహాత్ముడు చాలా ఉల్లాసంగా కనబడ్డాడు గాని యేమి జరిగిందని విలేఖరు లడిగితే మహాత్ముడున్నూ, రెసిడెంటున్నూ కూడ యేమిచెప్పలేదు.

ముస్లిములప్రతినిధులు మహాత్మునితో మాట్లాడుట

ఈవాళ ముస్లింప్రతినిధులు మహాత్మునితో రెండుగంటలసేపు మాట్లాడారు.

తరువాత వారిని విలేఖరులడిగితే వారేమీ చెప్పలేదు.

అల్పసంఖ్యాకసంఘాలవారికి మహాత్ముడేమని వాగ్దానంచేశాడు

సంస్కరణాలసంఘంలో ముస్లిముల ప్రతినిధులిద్దరునూ భాయితులప్రతినిధి వకడున్నూ వుండేలాగుచేస్తానని మహాత్ముడు యీ రెండుసంఘాల వారిప్రతినిధులకూ వాగ్దానంచేశాడని యీరెండు సంఘాలవారున్నూ సంస్థానం అధికారులున్నూ కూడా చెబుతున్నారు.

"సంఘంలో సభ్యులుగావుండే వుద్యోగులకు వోటింగుహక్కు వుండగూడదు. పరిషత్తుసభ్యులకు మెజారిటీవుండాలి. ఇందుకు సంస్థానం వారంగీకరించేయెడల యీ రెండుసంఘాలతరపున ముగ్గురుసభ్యులు సంఘంలో వుండడానికి అంగీకరిస్తాను అని మహాత్ముడు చెప్పాడు. సంఘంలో పరిషత్తుకు మెజారిటీవుండితీరాలి, లేదా ముస్లిం భాయితు ప్రతినిధులు ముగ్గురున్నూ పరిషత్తు సభ్యులతో కలసి పనిచేయడానికి అంగీకరించాలి అని మహాత్ముడిద్దర వున్నవారు చెప్పారు. పటేలుగారింకా 7 గురుపేర్లను రాజుగారికి తెలుపలేదు.

శ్రీమతి కస్తూరిబాయిగారి ఆరోగ్యము

శ్రీమతి కస్తూరిబాయిగారికి మలేరియాజ్వరం తిగ్గింది క్రమంగా ఆరోగ్యం కలుగుతోంది.

(అ. ప్రె)

దక్కను హైదరాబాదు సంస్థానం

ఆర్యనులీగు అధ్యక్షునిరాక

బొంబాయి, ఏప్రిల్ 11:—

ఆర్యనులీగు అధ్యక్షుడు ఘనశ్యామసింగు సప్తగారున్నూ, దేశబంధుసప్తగారున్నూ రాజకోటలో మహాత్మునితో మాట్లాడి నిమానంమీద నిన్నసాయంకాలానికి బొంబాయి వచ్చారు. ఆర్యసమాజ నాయకుడు మహాత్మ నారాయణ స్వామిగారికిన్నీ, హైదరాబాదు సంస్థానం అధికార్లకున్నూ జరిగిన రాయబారాలను వీరు మహాత్మునకు తెలిపారు. మహాత్ముడు సావధానంగా విన్నాడు. ఆలోచించి చెబుతానన్నాడు. "దీనిని గురించి లండనుపార్లమెంటు సభ్యులకు తెలుపడానికి నేను లండను వెళతానన్న వార్త అసత్యం, అని దేశబంధుసప్తగారు చెప్పారు. ఈ వాళరాత్రి పంజాబు మెయిలులో సప్తగారు ఢిల్లీవెళ్లారు.

తుల్జాపూరులో అరెస్టు చేయబడ్డవారికి శిక్ష

ఈ నెల 8 వ తేదీని తుల్జాపూరులో అరెస్టు చేయబడ్డ 28 మంది ఆర్యవాలంటీరులకున్నూ యీవాళ నలదుర్గం మేజస్ట్రీటు వెరి 18 నెలలు కఠినశిక్ష వేశాడు. ఆవాళ వీరిని స్టేషనుకు తీసుకుని వెళుతూవుండగా వీరు ప్రభుత్వంవారిని నిందిస్తూ కేకలువేశారు. అందువల్ల కొందరు ముస్లిములు వీరిని కొట్టారు. అందువల్ల వీరిలో కొందరికి గాయాలుతగిలాయి. ఆ ముస్లిములమీద పోలీసువారు కేసుచేస్తారు అని పోలీసుసబ్‌యిన స్పెక్టరు కోర్టులో చెప్పాడు. వీరికి తగినచికిత్స చేయించవలెనని మేజస్ట్రీటు పోలీసు యిన స్పెక్టరుతో చెప్పాడు. వీరి నందరిని అవురంగబాదు పంపించారు.

అరెస్టులు శిక్షలు

నిన్నను సుల్బర్గాలో శాంతిరాంమంది బాల్దినుగారిని మరి 27 మందిని అరెస్టు చేశారు.

రాజపుటానానుంచి కస్తూరిచందు పూరుగారి నాయకత్వం క్రింద వచ్చిన 25 మందికి సుల్బర్గాలో తొమ్మిదేసి నెలలు శిక్ష వేశారు. వారినందరిని సుల్బర్గా జయిలులో వుంచారు.

డిక్టేటర్లను నియమించుట

రాజసరు ధీరేంద్రశాస్త్రిగారిని నాల్గవ డిక్టేటరుగాను పండిత దేవప్రతివీరుగారిని అయిదవ డిక్టేటరుగాను మహాశయకృష్ణగారిని ఆరవ డిక్టేటరుగాను నియమించారు. ధీరేంద్రశాస్త్రిగారు యీనెల 22 వ తేదీని సత్యాగ్రహం చేస్తారు.

హిందూమహాసభ వలంటీరుల అరెస్టు

హిందూమహాసభ వలంటీరులైన సేనాపతి బాపటుగారున్ను మరి యేడుమందున్ను యీ వాళ ప్రొద్దున్న ట్రెయినులో సుల్బర్గా వచ్చారు. వారిని రైల్వేపోలీసువారు ప్లాటుఫారంలో నిలిచేసి పైజాంపోలీసువారికి వశపరిచారు.

(అ. ప్రె)

భోపాలుసంస్థానం

స్టేటు కౌన్సిలు సభ

భోపాలు, ఏప్రిల్ 11:—

స్టేటుకౌన్సిలు భోపాలుసంస్థానం సభ యీనెల 2వ తేదినుంచి యీనెల 9వ తేదివరకూ 8రోజులు జరిగింది. 9వ తేదితో సభ ముగిసింది.

బాలురు బాలికలు స్త్రీసూలకు వెళ్లకూడదనే బిల్లును సత్తారుజమాలు గారుసవరించారు. దీనిని అమలుజరపడం సాధ్యంకాదని సభవారుతిరస్కరించారు.

మత-సాంఘిక నిగులపరిపాలనపైని తణిఖీ చేర్పరుపవలెననే బిల్లును సర్దారు మలుసోగవీగా రుపొందించారు. దీనిని సెలెక్టు కమిటీకి పంపారు. (అ. ప్రె.)

రామదుర్గసంస్థానం

అల్లరులింకా తగ్గకపోవుట

రామదుర్గపట్టణంలో 7 వ తేదీ రాత్రి 25 యిళ్లనూ 8 వ తేదీ రాత్రి 26 యిళ్లను తుంటరులు దోపిడి చేశారు. తరువాత శాంతి యేర్పడ్డది. పైనికులింకా రామదుర్గంలో వున్నారు. వారు గ్రామాలకు కూడా వెళ్ళి ప్రజలకు ధైర్యం కలిగిస్తున్నారు. సురేబాన్, కియూరుల నుంచి మూడు వందలమంది ప్రజలున్ను, రామదుర్గపట్టణంనుంచి 2000 మందిన్ని బ్రిటిషు యిండియాకు వెళ్లిపోయినారు. వారు ఆలుబిడ్డలతో బ్రిటిషు యిండియాలోని గ్రామాలలో నివసిస్తున్నారు. దివాకరుగారు రాజుగారితో అరగంటసేపు మాట్లాడారు. అధికారులు ప్రజలను బాధించరు. ప్రజలప్రాణాత్తులను కాపాడుతారు అని చెంటనే ప్రకటించవలసిందని దివాకరుగారు రాజుగారి

బొబ్బిలిపట్టణము చందాదారుల కొక విజ్ఞప్తి

మా ఆంధ్రజైనపత్రిక, పవిత్ర వారపత్రిక మరి భారతి మాసపత్రికలను, వారి స్వంత బాధ్యతపై బొబ్బిలిపట్టణమున విక్రయించుటకు 4—4—1939 తేదినుండి శ్రీయుత డాక్టరు లైలి కామేశ్వరరావుగారు యం. బి. బి. యస్. గారిని మా న్యూస్ వెండరుగా నియమించినారమని తెలియచేయడమయినది.

మేనేజరు.

ఆంధ్రపత్రిక

1939-వ సం॥ ఏప్రిలు నెల 12-వ తేది బుధవారము

చీరాల పురపాలకసంఘము

చీరాల పురపాలకసంఘ నిర్మాణ వృత్తాంతమును పద్దలుచుకొన్న గుండెబద్దలుగాని ఆంధ్రుడెవడును ఉండడు. కీ॥ శే॥ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి నాయకత్వమున 1921 లో నడచిన యుద్యమము మహాత్ముని యాశీర్వాదమును బడసెను. అప్పట్లో ప్రజలు చూపిన ఐకమత్యమును, ధైర్యమును, ఉద్దండనాయకత్వమును మహాత్ముడు ప్రస్తుతించెను. ప్రజలందరును యేకమై, యేమైనను సరే యెన్ని కష్టములు వచ్చినను సరే చీరాలను పేరాలను గలిపి మ్యునిసిపాలిటీ చేయవద్దని పోరాడిరి. ఆనాడు కష్టములు పడ్డ సాయకులు నేడును ఉన్నారు. కిందటి 3 వ తేదీ చీరాలలో జరిగిన సభలో మాట్లాడిన శ్రీయుత నూనె నరసింహంశ్రేష్ఠిగారు, శ్రీయుత రాపూల సీతారామయ్యగారు, శ్రీయుత చీరాల రంగయ్యగారు అప్పటివారే. వారి ఉపన్యాసములందు ఆ పరాభవాగ్ని గాన్పించును. ఇప్పటికిని మ్యునిసిపలు వ్యవహారములలో జోక్యము కలుగజేసుకొనని శ్రీయుత నూనె నరసింహంశ్రేష్ఠిగారిప్రతిన ప్రశంసనీయము. కీ॥ శే॥ దగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు బ్రతికియున్నంతకాలమును చీరాల పేరాల సత్యాగ్రహము జయప్రదము కాలేదేయని కించపడియేపోయెను. అప్పటి ప్రభుత్వ మట్టిది. ప్రజాభిప్రాయమును మన్నింపలేదు. నేడు కాంగ్రెసుప్రభుత్వమువచ్చినది. ప్రజాభిప్రాయము మరల చీరాల మ్యునిసిపాలిటీ వద్దనుచున్నది. రద్దుచేసి రెండు యూనియనులు చేయగోరుచున్నది. ఇందుకు ప్రభుత్వము వారు అంగీకరించుటవలన ప్రజాభిప్రాయమును మన్నించిన వారయ్యెదరు. 1921 లో చీరాలపేరాల సత్యాగ్రహమే కారణముచేత గలిగెనో ఆకారణమును దీసివేసిన వారయ్యెదరు. గోపాలకృష్ణుని ఆత్మ తృప్తిగాంచును. ఆంధ్రదేశమంతయును సంతసించును.

ఈ విధముగా జేయువాదము రాజ్యాంగ తత్వవేత్తలకు సహ్యముగ నుండదు. నడ్డన్న కొలది 1921 లో స్థాపింపబడిన మ్యునిసిపాలిటి యిప్పటికి 18 సంవత్సరముల నుండి పనిచేయలేదా, 1935 లో కౌన్సిలు రద్దుచేయబడినప్పటికి స్పెషలు ఆఫీసరు వచ్చినతరువాత మిగుల సమర్థతతో పరిపాలనము జరుగుచుండెనే, పన్నులు దమ్మిడీ బకాయీ లేకుండ వసూలగుచుండెనే, హైస్కూలొకటి యేర్పడి విద్యాసౌకర్యములు చేయబడెనే, ప్రజారోగ్యము కాపాడబడుచుండెనే అన్నియు నాశముగావా యెందుకు మ్యునిసిపాలిటీని తీసివేయవలెనని కోరుటయని ప్రబలమగువారము కాదు. ఈ తీసివేతవలన ప్రజాసామాన్యమునకు గాక ధనవంతులకే పన్నులు తగ్గి లాభకరముగ నుండుననియు వాదింపబడినది. ఈ వాదములన్నియు త్రోసివేయవలసినవి కావు. కాని 1919 చట్టము, 1935 చట్టము నడ్డన్నకొద్ది మన నెత్తిపై రుద్దబడినట్లే, యీ చీరాల మ్యునిసిపాలిటీయు ప్రజల నెత్తిన రుద్దబడినది. ఆ చట్టములు కాంగ్రెసువద్దన్నను అగలేదు. వాటివల్ల రాష్ట్రములకు వ్యయమెక్కువయ్యెను. నూతనాదాయమార్గముల వెతుకుకొనవలసివచ్చెను. స్వాతంత్ర్యమార్గమున నేమాత్రమును ముందుకు పోలేదు. 1935 చట్టమునందుద్దేశించిన ఫెడరేషను రాకుండచేయుటకు ప్రయత్నములు జరుగుచున్నను దానినిగూడ మన నెత్తినే రుద్దనచ్చును. అందుచే అవి మంచివనుటలేదు. కాంగ్రెసు అధికారమును వహించి రాష్ట్రములందు ప్రభుత్వమును నడుపుచున్నను కాంగ్రెసు ఆదర్శములనే అనుసరించుచున్నది. చట్టము ఆమయిష్టప్రకారము నడుచునటుల జేయుచు దానిని ప్రతిఘటించుచున్నది. అదివరలో జరిగిన ఘోరముల నుపశమింపజేయుచున్నది. చీరాల మ్యునిసిపాలిటీ నిర్మాణము నట్టిదనే యెంచెదము. దానిని రద్దుచేయుట యీ ప్రభుత్వధర్మము.

పన్నులు వసూలగుచున్నవనుకొనుటయేగాని వానిని ప్రజలిచ్చుట కెంతబాధపడుచున్నారో తెలియునా? ఈ పన్నుల నిచ్చుటవలన ప్రజలకెక్కువ సౌకర్యములు చేయబడినటుల చెప్పగలరా? స్కూలుకు పోదగిన మగపిల్లలలో నూటికి 44 మందికి ఆడపిల్లలలో నూటికి 55 మందికి తావు లేనపుడు పెద్ద అభివృద్ధి యనదగునా? ఈ మ్యునిసిపాలిటీలో పన్నులు తలకొక్కింటికి 1-8-1 పడుచున్నది. ప్రభుత్వమువారిచ్చే గ్రాంటుతో కలిపి తలకాదాయము 3-7-6 అని తెలుపబడినది. ప్రభుత్వమువారు 5885 రూపాయలిచ్చెదరు. దానినిబట్టియు పన్నులభారమెక్కువని చెప్పకతప్పదు. ఎక్కువైనను యీయటంలేదా, బకాయీలు లేకుండా వసూలగుటలేదా అనునది సరియైనవాదముకాదు. చేనేతపని, అద్దకమువారు, కూలీజనము యిచటయెక్కువగ నున్నారు. వారిపై అగాల పన్నువిధించినను యెక్కువగనే భావించెదరు. యూనియనుకేర్పడినను పన్నులను భరింపగల ధనవంతులనుండి యెక్కువగ వసూలుచేయుటకు నేమాత్రము నాటంకముండదు. వారందు కంగీకరించి యూనియనులు జయప్రదముగ నడుచునటుల దోడ్పడెదరనియు నాశించెదము.

స్పెషలు ఆఫీసరుగారు ప్రభుత్వమువారికి పంపిన ప్రత్యుత్తరములో దెల్పిన యంశము లేమాత్రమును పెద్దవికావు. వారు కోరిన విషయములు యిదివరకే ఆలోచింపబడినవి. హైస్కూలును జిల్లాబోర్డువారు పాలించుట కంగీకరించినట్లు దెలియును. ప్రాథమిక పాఠశాలను యూనియనులే పోషింపవచ్చును. రెండు యూనియనులు చేయుటవలన ప్రజల ఆరోగ్యసౌకర్యముల కెట్టి భంగమును గలుగజాలదు. ఇక నిరువదియేండ్లనుండియు పనిచేయుచున్నవారి విషయమేమి కానవలెనన్న తాలూకాబోర్డులు రద్దయినపుడేమి జరిగెనో, సెటిల్మెంటులు రద్దయినపుడేమి జరిగెనో యిప్పుడును అట్లే అవకాశమున్నచోట్ల వారికి దారి చూపించవచ్చును. ఒకటి మాత్రము చెప్పవలసియున్నది. యూనియనులు కానవలెనని ప్రజలలోగాన్పించునుత్సాహము వాని పాలనమునందును గాన్పించవలెను. స్వార్థములతో, పక్షభేదములతో నిందు దిగక ప్రజాశ్రేయమునే ముఖ్యముగ నెంచి, కాంగ్రెసు ప్రభుత్వమే యాదర్శములతో పనిచేయుచున్నదో అటుల పనిచేయవలెననిమాత్రము యీ పెద్దలకు హెచ్చరిక జేయగోరెదము. అప్పుడు మ్యునిసిపాలిటీ రద్దుకాగూడదని చెప్పువారి ఆక్షేపణలకు తావేమాత్రము నుండదు. ప్రభుత్వమువారు ప్రజల కోర్కెలననుసరించి స్వల్పమాత్రమగు ప్రతికూలాందోళనను పాటింపక చీరాల మ్యునిసిపాలిటీని రద్దుచేయుచు నుత్తరువుల జేసెదరనియే నమ్మెదము. ఇందువలన స్థానిక పాలనాసిద్ధాంతమునకు గల్లెడి భంగ మేమియు నుండదు. చక్కని పంచాయతులు అభివృద్ధియగుటకు దోడ్పడినవారయ్యెదరు.

కార్మిక సమస్య

కార్మికసమస్యను సాధించుటకు నియమింపబడిన కాంగ్రెసు ఉపసంఘము యేమి చేసెనో యేసలహాలనిచ్చెనో వానిని రాష్ట్రీయప్రభుత్వము లేవిధముగ నాచరణలో బెట్టనున్నవో యేమియును తెలియదు. మన ప్రభుత్వమువారు కార్మికశాసనములను జేయుటకు సంకల్పించినటులు మాత్రము తెలియును. అదియు నేమార్గము ననుసరించునో తేలినటులలేదు. ఈలోగా యెక్కడబట్టినను కార్మికుల సమ్మెలు అల్లరులు, అధికారుల జోక్యము, నిషేధాజ్ఞలు, శిక్షలు, అవసరమైన పోలీసు కాల్పులు మాత్రము యెడతెగకుండ జరుగుచున్నవి. ఈ పరిస్థితి నెదుర్కొనుటకు ప్రభుత్వమువారు నిస్సహాయులై యున్నారా అనిపించును.

చెన్నపట్నములో నెన్ని సమ్మెలు జరిగినను శాంతముగ, నెట్టి నిషేధాజ్ఞలులేకుండ ప్రదర్శనములతో సహా గడచిపోవుచున్నవి. మంత్రులే యేదో విధముగ పరిష్కరించుచుండిరి. చీరాలలో, చిట్టివలసలో నెటుల పరిణమించినదియు తెలిసినదే. కాల్పులు మాత్రము మిగిలినవి. కార్మికసమస్య అట్లే యున్నది. కాకినాడపీచుపనివారల సమ్మెసందర్భమున 144 సెక్షను ఉత్తరువులు, వాని నుల్లంఘించుట, అరెస్టులు ప్రారంభమైనవి. కార్మికులుగాని, ఆ నాయకులుగాని దౌర్జన్యమునకు గడంగినయెడల దాని నెదుర్కొనుటకట్లే చేయవచ్చును. కాంగ్రెసు కార్మికపక్ష శాసనసభ్యుడు ప్రకటించిన యంశముల జూడ అంతయు శాంతముగ జరుగుచున్నట్లు దెలియును. 144 సెక్షను ఉత్తరువులో వివరించిన యంశములే నిజమైన యెడల గాంధిమహాత్ముడు నిర్వచించినటుల మరి ఒకరిని పనిలోనికి పోకుండా చేయుటయే దౌర్జన్యమగును. ఇంతటిసూక్ష్మాంశమును కార్మికులు దెలుసుకొనవలెననియు, ఆ ప్రకారము సంచరించవలెననియు కోరనయెడల కార్మికులు పనిలోనికి రానపుడు బైటివాళ్లను తెప్పించకుండ వారితోనే రాజీ కుదుర్చుకొనునటుల యజమానులకు జెప్పుటయు అధికారుల ధర్మమైయున్నది. విభేదకారణములను అశాంతికారణములను తొలగించకుండ కార్మికులచర్యలవల్లనే అశాంతి యేర్పడునని నిషేధపు టుత్తరువులనిచ్చుట న్యాయము కాదు. రిజర్వుపోలీసులు "స్వరాజ్యవాతాకచచ్చిపోయింది, లాఠీలే దానిని పడగొట్టినవి" అని పాడగల్గినను యిట్టి నిషేధపు టుత్తరువులే కారణముగాని మరి వేరుకాదు. ప్రభుత్వమువారు కార్మికసమస్యను మొత్తముమీద పరిష్కరించుట కొకమార్గమును ప్రకటించినదప్ప యీయశాంతి పోదు. ముఖ్యముగ వేతన నిర్ణయమును జేయుశాసనము కావలెను. దానితో చాలవరకు బాధ తప్పును. అది చేసెదరా?

కాళీపట్నం

కాళీపట్నం వ్యవహారాలు యింతవరకేమీ తేలలేదు. సత్యాగ్రహం విరమించడం, అరెస్టులు ఆగడం, కొంతకాలమునకైనా జెయిళ్లలో ఉన్నస్త్రీలను పురుషులను వదలడం జరిగినది. ఇవ్వాళటిరోజున జిల్లాకలెక్టరు యీ విషయంలో విచారణ జరుపుతారని ప్రకటింపబడినది. దానిమీద రైతుసంఘాధ్యక్షులు ఆ విచారణలో పాల్గొనరాదని ముందుప్రకటించిరి. తరువాత శ్రీయుత దండు నారాయణరాజుగారు ఆవిధంగా పాల్గొనకుండుట బాగుండదని ప్రకటిస్తే రైతుసంఘాధ్యక్షులు తమప్రకటన నుపసంహరించుకొన్నారు. బాగానే ఉన్నది. విచారణ జరుగుతుందని ఉభయపక్షములవారు తమ సాక్షి సాధనాలను కలెక్టరుగారి యెదుట చూపించుతారని యేదో సమాధానం కుదురుతుందని అనుకోగా, యెందుకో ప్రస్తుతం విచారణ ఆపవలసిందిగా ఉత్తరువులను ప్రభుత్వమువారు పంపినట్లు తెలుస్తుంది. ఈ మూకత్వం చాలాకాల ముండదనుకొనెదము.

ఆగిందేమో ఆగినది, ప్రభుత్వమువారు ఒక మధ్యవర్తిని న్యాయస్థానాధిపతిని నియమించి యీ విషయంలో పూర్వాపరాలు విచారించి తీర్పుయిచ్చేటట్లుచేస్తే బాగుంటుంది. అన్నిటికంటె ఉత్తమం జమీందార్లు రైతులు, కూడబలుక్కొని ఒకసమాధాన మునకు వచ్చుటయే. అందుకు మించిన పరిస్థితులిదివరలో యేమివచ్చినప్పటికిన్ని సర్దుకొనవచ్చుననుకొందుము. ఇందుకు రైతుపక్షనాయకులును జమీందారుపక్షమువారును సిద్ధముగనుండి పని జరుపుకొనుట మంచిది. న్యాయస్థానమున వ్యాజ్యమున్నను, ప్రభుత్వమువారు విచారణ జరిపెదమన్నను వీరిలో వీరు పరిష్కారము జేసుకొనుటకెట్టి ఆటంకము నుండదు. ఉభయపక్షనాయకులలో సంఘర్షణము మాని ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షుడే మధ్యవర్తిగ నుంచుకొని తగాదాను పరిష్కరించుకొనుట ఉత్తమము.

బొంబాయిఎసెంబ్లీలో భాషాసమస్య

వివిధభాషలలో ఉపన్యాసములు జరుగుట

బొంబాయి, ఏప్రిలు 11:—

నేడు బొంబాయిఅసెంబ్లీలో సభ్యులు అనేకభాషలలో మాట్లాడుటచేసభ్యులుఉపన్యాసముల నర్థముచేసుకొనజాలకపోయిరి. కర్నాటకసభ్యుడగు జకటీగారు కన్నడములోను, సిద్ధికిగారు ఉర్దూలోను, గయర్ వారుగారు మరాఠీలోను, తక్కినవారు ఆంగ్లభాషలోను మాటలాడిరి. ఎమ్. ఏ. తరగతియందు దుత్తీర్ణుడై ఎల్. ఎల్. బి. పట్టమునొందిన ఖండీకరుగారు తనకు ఉపన్యాసములొసంగుటకు చాలినంత ఆంగ్లభాషరాదని ప్రకటించి మరాఠీభాషలో మాట్లాడెను.

రాష్ట్రమునందలి రిజిస్టర్డుపాఠశాలలయందన్నిటియందును ఒకేరకమైనవాచకములను ప్రవేశపెట్టవలెనని శ్రీమతి మున్షీపతి ప్రతిపాదించిన తీర్మానముపై రోజంతయు చర్చజరిగెను. ప్రభుత్వమువారివిషయమును విచారించుచుండిరని ప్రధానిచెప్పగా తీర్మానము ఉపసంహరించుకొనబడెను.

ప్రశ్నోత్తరములు

రాజకీయమతివైషమ్యములు పెంపొందించు ఊరేగింపులును, తీవ్రవాదులకు కార్మికనాయకుల నాయకత్వమున జరిగిన ఊరేగింపులును, పోలీసువారికి సులభముగా లొంగనివిగా నుండేవని ప్రశ్నోత్తరముల సమయమున హోంశాఖామంత్రి మున్షీగారు చెప్పిరి. అల్లర్లు జరుగుచున్నప్పుడే లాఠీధారులను పోలీసులు ఊరేగింపుతో నెల్లిరని ఆయన చెప్పెను 1938 సం॥లో బొంబాయి నందు 1267 ఊరేగింపులు, పోలాపూరులో 2093 ఊరేగింపులు జరిగెననిఆయనచెప్పెను. ముద్రణాలయములలోను, ఫిల్మ్ తయారుచేయు పరిశ్రమలలోను జీతములు ఆలస్యముగా నొసంగబడుచుండెనని మరియొకప్రశ్నకు ప్రత్యుత్తరముగా తెలుపబడెను.

సబ్బు పరిశ్రమకు పోటీ

దేశీయ సబ్బు పరిశ్రమకు విదేశీయులపోటీ విషయమై జబీవాలాగారు ఒకప్రశ్న జేసిరి.

విదేశములలో సబ్బులుబారీమొత్తములైతయారుచేయబడుచుండుటచేత విదేశీయులకు తక్కువగా గిట్టుచుండెననియు, వారు భారతదేశములో తక్కువకు అమ్మి దేశీయ పరిశ్రమతో పోటీచేయగలుగుచుండిరనియుమంత్రి చెప్పెను. (అ. ప్రె)

కాళీపట్నం ఖైదీల విడుదల

రాజమండ్రి, ఏప్రిలు 11:—

నేటి సాయంత్రం 25 మంది కాళీపట్నం ఖైదీలు రాజమండ్రి సెంట్రలు జైలునుండి విడుదల చేయబడిరి. వారు సాయింత్రం శ్రద్ధానంద ఘాటులో సభకువెళ్లి, రాత్రి 12 ఘంటలకు నరసాపురం వెళ్లినారు. ఇంక 16 మంది ఖైదీలున్నారు. (ఒ. వి)

చీరాల మునిసిపాలిటీ రద్దుచేయవలెను

రెండు యూనియనులు ఏర్పరుపవలెను

ప్రభుత్వంవారి నిర్ణయపట్ల ప్రజల సంతృప్తి

ఉత్తరువు అమలులోనికి రావలెనను ఆతురత

మునిసిపాలిటీ ఎత్తివేయవలెనని విజ్ఞప్తి

చీరాల, ఏప్రిలు 11:—

చీరాల మునిసిపల్ ప్రజలు గౌరవనీయులగు శ్రీ మద్రాసు స్థానికశాఖామాత్యులవారికి ది 7-4-39 తేదిన ఇట్లు విజ్ఞప్తి చేసిరి:—

మా మునిసిపాలిటీనిరద్దుచేసి, చీరాల, పేరాల, రెండు రెవిన్యూ గ్రామములు. రెండు ప్రత్యేక పంచాయతి బోర్డులను చేయవలదనట్లు అంగుళకు 10 రోజులలోగా ఆక్షేపణలు తెలియపర్చుకొనవలసినదిగా మా మునిసిపల్ పరిపాలన చేయుచున్న కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరుగారికి ప్రభుత్వమువారు ది 31-3-39 నేదిగల నె 1313 రు జి. ఓ. నోటీసును దృవచేయించియున్నారు. అందుమీద మా కమీషనరు మునిసిపల్ సిబ్బంది, సూతశేషులైన జస్టిసుపార్టివారల సలహాలతో మునిసిపల్ సిబ్బందికి సంబంధించిన అల్పసంఖ్యాకులను ప్రజలు కొందరు మునిసిపాలిటీని రద్దుచేయకూడదని రహస్యమైన బాలెటు పెట్టించి వోటింగు తీసుకొనవలసినదనే మొదలను సంగతులతో ప్రభుత్వమువారికి టెలిగ్రాములు, అర్జీలు పెట్టుకొనుచున్నట్లు తెలియుచున్నది. యిదివరకు మేము మెమోరాండములో మునిసిపాలిటీని తీసివేయుటకు నూటికి 90 మంది వోటర్ల సంతకములు చేయించి పంపుకున్నాము. ప్రధానామాత్యులవారి పార్లమెంటరి కార్యదర్శిగారు యిక్కడికి దయచేసినప్పుడు పదివేలమంది గల మహాసభలో మునిసిపాలిటీ వుండవలెనని కోరేవారిని చేతులు యెత్తించగా ముగ్గురు మాత్రము చేతులు యెత్తినారు. మునిసిపాలిటీని రద్దుకావలెనేవారిని చేతులు యెత్తించగా అందరు వేలకొలది చేతులు యెత్తినారు అందువల్ల ప్రజలందరు మునిసిపాలిటి రద్దుచేయుటకు అనుకూలమే అని శ్రీ కాళేశ్వరరావుపంతులుగారు నిర్ణయించి ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువారికి విశదపర్చెదమని పెలవిచ్చినారు. యిప్పుడు చేయునది మైనార్టిపార్టీలయొక్క ఆందోళనగాని యితరముకాదు. గాన ప్రభుత్వమువారు యీ ఆందోళనను సరకుచేయక వెంటనే మునిసిపాలిటిని రద్దుచేయించి రెండు పంచాయతి బోర్డులు యేర్పరచవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నాము" మహారు 400 సంతకములతో పై విజ్ఞప్తి పంపబడినది. (ఒ. వి.)

* * *

చీరాల, ఏప్రిలు 12:—

చీరాల మునిసిపాలిటీని రద్దుచేసి, ఆ స్థానమున రెండు ప్రత్యేక యూనియనుబోర్డులు ఏర్పడుచు నట్లు ప్రభుత్వము గావించిన నిశ్చయముపట్ల యీ క్రింది మహాజనులు తమ సంతృప్తిని ప్రకటించుచూ అందుకై సాధ్యమైనంత త్వరలో ఉత్తరువులు జారీచేయవలెనని ప్రభుత్వ మును కోరుచూ సంతకవారుతంతివార్తలపంపియున్నారు.

(1) శ్రీ బిట్రా సుబ్బరాయుడుగారు అధ్యక్షుడు పద్మసాలి సంఘం.

(2) శ్రీ నూనె నరసింహంగారు అధ్యక్షుడు బట్టల వర్తకుల సంఘం.

(3) శ్రీ రాజుపాళెపు వెంకటేశ్వరగారు బ్రాహ్మణుల ప్రతినిధి.

(4) శ్రీ. పెనుగొండ రామస్వామిగారుఅధ్యక్షుడు, కిరాణికమిటీ.

(5) శ్రీ. కోటమాసు రంగనాయకులు గుప్తాగారు అధ్యక్షుడు నూలు వర్తకుల సంఘము.

(6) శ్రీ. జూలగంటి వెంకటసుబ్బరావుగారు అధ్యక్షుడు టౌనుకాంగ్రెసు కమిటి.

(7) సౌదాగర్ ఖాసింబేగ్ సాహేబుగారు మహమ్మదీయుల నాయకుడు.

(8) శ్రీ మువ్వల ఆంజనేయులుగారు పెద్దశెట్టి, ఆర్యవైశ్య సంఘము.

(9) శ్రీ. ఏ. సుబ్రహ్మణ్యంగారు పెద్దశెట్టి పటసాలి సంఘము.

(10) శ్రీ. ఊటుపూరి రామయ్యగారు మాజీ మునిసిపలు చైర్మన్, చీరాల.

(11) శ్రీ. చుక్కా వెంకయ్యగారు పెద్ద కాపు, యాదవ సంఘము.

(12) జనాబ్ గౌస్ బేగ్ సాహేబు గారు అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యుడు మాజీ పురపాలక సంఘసభ్యుడు, చీరాల.

(13) శ్రీ. ఆనుముకొండ చంద్రయ్యగారు కార్యదర్శి టౌన్ కాంగ్రెసు కమిటి.

సరిహద్దురాష్ట్ర ముస్లిమ్ వాకఫ్ బిల్లు

గవర్నరు అంగీకారము పొందుట

పెషావరు, ఏప్రిల్ 11:—

పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్ర ముస్లిమ్ వాకఫ్ పరిరక్షణబిల్లు (1939 ఆక్టు) గవర్నరు అంగీకారము బడసెను. (అ. ప్రె)

కాకినాడ అరెస్టులు

జట్లు జట్లుగా నిషేధపు టుత్తరువు నుల్లంఘించుట

కాకినాడ, ఏప్రిలు 12:

నిన్న 8 జట్లుగా బయలుదేరిన 45 మందిని అరెస్టుచేసి రాత్రికి 40 మందిని విడుదల చేసిరి. నేడు జి. మహాలక్ష్మి, జగ్గారావు, శ్రీనివాసరావు, లోవరాజు, శ్రీరామస్వామి, సత్యనారాయణగారలు సబ్ మేజిస్ట్రేటుగారి యెదుట విచారణకొచ్చిబడిరి.

30 మంది పిల్లలు యీ ఉదయం నిషేధపు టుత్తరువు నుల్లంఘిస్తు బయలుదేరగా అరెస్టు చేయబడి వెంటనే వదలివేయబడిరి. మరి నాలుగు జట్లు ఐదైదుగురు చొప్పున స్త్రీలుగూడా 44 సెక్షను నుల్లంఘించి అరెస్టయిరి. ఈ విధంగా రాత్రిదాకా ఉల్లంఘనం జరుగవచ్చు. (తంతి)

ఫెడరలు కోర్టుతీర్పు

డా. హరిసింగుగారికి కొంతవరకు అనుకూలముగా యివ్వబడెను

ఢిల్లీ, ఏప్రిలు 12:—

పంజాబు రాష్ట్రములోని పబార్లి సేటు మెడికలు సర్వీసులో ఉద్యోగానున్న డా. హరిసింగుగారు కొన్ని రకముల ఔషధముల సరఫరను తమవద్ద ఉంచుకొనియుండిరనియు, జబరిఖర్చులంటు కొంగలెక్కలు వ్రాసిరనియు వారి నీద నేరారోపణ చేయబడెను. సెషన్సుకోర్టులో యితనిని విడుదలచేయుచు తీర్పు చెప్పబడెను. కాని కేసును తిరిగి విచారణ జేయవలసినదిగా లాహోరు హైకోర్టు ఉత్తరువు చేసెను. హైకోర్టుయొక్క ఉత్తరువును రద్దు చేయవలసినదిగా ఫెడరలు కోర్టుకు డా॥ హరిసింగుగారు అప్పీలుచేసిరి. ఈఅప్పీలులో హరిసింగుగారు తమంతట తామే వాదించిరి. ఈ నేరారోపణ తమమీద చేయబడుటకు పూర్వము ఇండియా ఆక్టులో 270 సెక్షను ప్రకారము పంజాబు గవర్నరు యొక్క అనుమతిని పొందియుండవలెనియు, అట్టి ఉత్తరువును పొందియుండలేదనియు హరిసింగుగారు వాదించిరి.

ఫెడరలు కోర్టువారు యీక్రింది రీతిగా తీర్పు చెప్పిరి.

జేరాగాజీఖానులోని సెషన్సుజడ్జిగారు యీ కేసును తిరిగి విచారణ చేయవలసి యున్నది. ఇండియన్ పీనలుకోడ్డులోని 409 సెక్షను ప్రకారం ఆరోపింపబడిన నేరమును గూర్చి విచారణచేయవలెను. సెషన్సుజడ్జి ఇదివరలో ముద్దాయిని విడుదల చేయుచు యిచ్చిన ఉత్తరువు రద్దుచేయబడవలెను. అప్పట్లో క్రిమినలు ప్రాసీజరుకోడ్డులోని 477 సెక్షను ప్రకారం జరుపబడిన ప్రాసిక్యూషను చర్యలు గవర్నరు యొక్క అనుమతి పొందకుండ జరుపబడినవి గనుక అవ్యవహార చర్యలు చెల్లనేరవని వనును.

క్రిమినల్ ప్రాసీజరు కోడ్డులోని 477 సెక్షను ప్రకారంగా ప్రాసిక్యూషను చర్యలను జరుపవచ్చునా కూడదాయనువిషయమై గవర్నరు తన అభిప్రాయమును తనకు యుక్తమని తోచిన రీతిగా యివ్వవచ్చును. అట్టి అనుమతి లేకుండా యిదివరలో జరుపబడిన ప్రాసిక్యూషను చర్యలు ఆకారణంవల్ల సవ్యంగా జరిగియుండలేదనియు, అన్యాయం జరిగినదనియు సెషన్సు జడ్జికి తోచినయెడల తిరిగి విచారణ సాగవలెనని సెషన్సు జడ్జి ఉత్తరువు చేయవచ్చును. (అ. ప్రె.)

కాశీ సంస్థానంలో శిస్తు రిమీషన్లు

రూపాయకు ఆరణాలు రిమీషను

కాశీ, ఏప్రిలు 11:—

కాశీ సంస్థానంలోని వారియా జిల్లాలో రూపాయకు ఆరణాలు చొప్పున శిస్తు రిమీషను యివ్వబడినట్లుగా నేడు ప్రటింపబడెను. 1918 సం॥ లో నిర్ణయింపబడిన శిస్తురేటుమీద యీ రిమీషను యివ్వబడును. జమీందార్లు కూడా తమ రైతులకు వారి క్రింది కవులుదార్లకు ఆ లెక్క చొప్పునే రిమీషనుల నీయవలెను. మొకరారీదారులకు ముస్తాజీవులకు ఆ రేటుప్రకారంగానే రిమీషను యివ్వబడును. హోలుసాలుకు నీటితీర్వ బిగా 1 కి రూ 1 చొ॥ వెల్లించవలెను. కాల్వక్రింద మొదటి 5 మైళ్లవరకు సాగు అగుచున్న భూములకే యీ రేటు వర్తించును. ఇంకను కాల్వదినుక్రిందనున్న భూములకు యీ యేడు నీటితీర్వలేదు. ఈ రిమీషను మొత్తములు 1947 ఫసలీ తర్వాతనేగాని తత్పూర్వం తిరిగి రాబట్టుకోబడవు.

వారియాజిల్లాలోని రైతుల కష్టనిష్ఠురములను నివేదించుటకై ఒక సలహాసంఘము నియమింపబడెను. (అ. ప్రె)

జార్జిరాజుగారి లండనుప్రయాణము

ప్రధాని చేంబర్లినుతో సంప్రదించుట

ఫ్రాన్సుమంత్రివర్గ సమావేశపు నిర్ణయములు

గ్రీసు, టర్కీ-రాజ్యములకు అభయమొసగువిషయమై బ్రిటనుమంత్రులఆలోచనలు

రాజుగారు లండనువచ్చుట

లండను, ఏప్రిలు 11:—

ఈస్టరు సెలవులనుటనే లిండ్సరు రాజభవనమున విశ్రాంతి తీసికొనుచున్న రాజుగారు నేటి దినము మధ్యాహ్నము తలవని తలంపుగ లండనుకు తిరిగివచ్చిరి. వెంటనే ప్రధాని చేంబర్లిను గారు ఒకింతసేపు రాజభవనమునకు వెళ్లి రాజుగారితో 80 నిమిషములకాలము మాట్లాడిరి. సాయంకాలము 6-30 గంటలకు రాజుగారుతిరిగి లిండ్సరుకు వెళ్లిరి. ప్రధానమంత్రి మూలమున అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను గురించి తెలిసికొనుటకును, కార్యాంతర నిమిత్తమైయున్న ప్రధానికి లిండ్సరు ప్రయాణపు టావశ్యకత లేకుండ చేయుటకును రాజుగారు లండనుకు వచ్చిరని తెలియుచున్నది.

పార్లమెంటుసభల సమావేశములు

లండను, ఏప్రిలు 11:—

గురువారము మధ్యాహ్నము 3 గంటలకుప్రభువులసభ సమావేశమగును. అంతర్జాతీయ రాజకీయముల గురించియు అందు ముఖ్యముగ మధ్యధరా సముద్రమునందలి పరిస్థితులగురించి యు స్నెల్ ప్రభువుగారొక ప్రశ్న నడిగెదరు. అందుపై హాలిఫాక్సు ప్రభువుగారొక ప్రకటన గావించెదరు. ఆనాడు మధ్యాహ్నము 2-45 గంటలకు కామన్సుసభలో సభ సమావేశమగును.

టర్కీ, గ్రీసు రాజ్యములకు అభయము

లండను, ఏప్రిల్ 10:—

ఇటలీసేనలు ఆల్బేనియాను ఆక్రమించుకొనుటచే ఏర్పడిన పరిస్థితుల గురించి నేటిదినము జరిగిన మంత్రివర్గ సమావేశమున మంత్రులు చర్చించిరనియు, మధ్యధరా సముద్రపు తూర్పు వైపున నివిధరాజ్యముల బలాబలము యందెట్టి మార్పు కలుగకూడదని మంత్రులు నిశ్చయించుకొనిరనియు తెలియుచున్నది.

పోలాండుకు అభయమొసగిన విధమునే గ్రీసు టర్కీరాజ్యముల స్వాతంత్ర్య సంరక్షణ విషయమయి బ్రిటిషుప్రభుత్వమువారు అభయమొసగెదరనియు, ఈకారణమువల్లనే పార్లమెంటు సభ అత్యవసరముగ సమావేశపరుపబడినదని లండను పైన్సు పత్రిక సూచించుచున్నది. ఈవిషయమై వివిధరాజ్యముల సంప్రదింపులు జరుగుచున్నవనియు గురువారములోపుగ ఆయా రాజ్యముల ప్రశ్నోత్తరములు బ్రిటనుకు చేరగలవనియు తెలియుచున్నది.

గ్రీసు, టర్కీ, రుమేనియారాజ్యములకు అభయమొసగువిషయమై బ్రిటిషుప్రభుత్వమువారు గలిగించుచున్న ప్రయత్నములను అమెరికా ఆమోదించుచున్నట్లు వాషింటనునుండి ఒకతంతి వార్తవచ్చినది.

సోవియటురాయబారితో హాలిఫాక్సుప్రభువుసంప్రదించుట

లండను, ఏప్రిలు 11:—

నేటిదినము విదేశాంగశాఖాకార్యాలయమున హాలిఫాక్సుప్రభువు అరగంటకాలము సోవియటు రాయబారితో సంభాషణలుజరిపిరి. అటుపిమ్మట చేంబర్లేనుగారిని కలసికొనిమాట్లాడిరి. సాయంకాలము ఫ్రాన్సురాయబారి కౌంటుగారు హాలిఫాక్సుప్రభువుగారినికలసికొని మాట్లాడిరి.

ఫ్రాన్సు మంత్రివర్గసమావేశము

పారిసు, ఏప్రిలు 11:—

నేటిదినముసాయంకాలము 4 గంటలుమొదలు 6-30 గంటలవరకు ఫ్రాన్సుమంత్రివర్గసమావేశము జరిగెను. ఆదివారముబాడు నేపనలు డిఫెన్సు కమిటీవారు గావించిన నిర్ణయములను మంత్రివర్గమువారు ఆమోదించిరి. నేటిదినము మంత్రుల సభజరుగునని ప్రకటింపబడినది.

కెయిరోలో ఆరబునాయకుల సమావేశము

కెయిరో, ఏప్రిలు 11:—

పాలస్తైయిను సమస్య పరిష్కారము విషయమై లండనునగరము నందలి ఈజిప్టు రాయబారి ద్వారా బ్రిటిషుప్రభుత్వమువారు కొన్ని సూచనలను ఈజిప్టు ప్రధానమంత్రికి తెలియపరిరి. ఈసూచనలను గురించి చర్చించుటకు సూడి అరేబియా, ఇరాకు ప్రతినిధులు కెయిరో వచ్చియున్నారనియు, వీరు నేడు ఈజిప్టు ప్రధానితో సంభాషించెదరనియు తెలియుచున్నది.

యూదుల నాయకుని రాక

యూదులనాయకుడు డిక్టరుసీజుమనుగారు నేటిదినము విమానముపై కెయిరోకు వచ్చి ఒక గంటకాలము ఈజిప్టు ప్రధానితో సంభాషణలు జరిపిరి. ఈజిప్టు రాయబారి ద్వార పంపబడిన బ్రిటిషుప్రభుత్వపు సూచనలపై చర్చ సలుపడానికి వచ్చినట్లును కెయిరో వచ్చిరని తెలియుచున్నది.

కియాంగుసిలో చైనావిజయము

దక్షిణమున చైనాసేనలు కాంటను సమీపించుచుండుట

హింగుకాంగు ప్రాంత్యమున జపానుసేనలు

లండను, ఏప్రిలు 11:—

మధ్య దక్షిణ చైనాలలో చైనాసేనలు విజయముగాంచుచున్నవని ఇచ్చట చైనారాయబారి కార్యాలయమునకు వార్తలువచ్చినవి. ఉత్తర కియాంగిసీలో చైనాసేనలు జపానుసేనలను కోయినునుండి 12 మైళ్లదూరమునకు తరిమివైచినవి. ఫెంగిషను ప్రాంత్యమునవున్న జపానుసేనల నెదరింప కొంత చైనాసేన దాడినడచుచున్నది. హోఫేరాష్ట్రమున కొన్ని గోడ్డను చైనావారు స్వాధీనపరచుకొనుచుండుటచే జపాను సేన చీలికలుగ విడిబడుచున్నది. దక్షిణ చైనాలో కాంటినుకు పది మైళ్ళదూరమునున్న దచంగ నగరమువద్ద చైనాసేన లున్నవి.

హంగుకాంగువద్ద జపానుసేనలు

హాంగకాంగు, ఏప్రిలు 11:—

హాంగకాంగు చైనా సరిహద్దులవద్ద అల్లరులు జరుపుచున్న దుండగీండ్రను అణచుటకై హాంగకాంగు ప్రాంత్యమునకు జపానుసేనలు పంపబడినవనియు, జపానుసేనలు సరిహద్దులవద్దనున్న నాంటు నగరము ప్రవేశించినవనియు వార్తవచ్చినది.

కెన్యాపీఠభూములు

ఆంగ్లేయులను ప్రత్యేకించినందులకు ఆక్షేపణసభ

మొంబాసా, ఏప్రిలు 11:—

నేటిదినము మొంబాసాలో బ్రహ్మాండమగు పౌరసభ జరిగెను. దాదాపు 10 వేలమంది భారతీయులు అరబ్బులు, ఆఫ్రికాజాతులవారు ఈ సభయందు సాల్గొనిరి. కెన్యాపీఠభూములను ఆంగ్లేయులకు ప్రత్యేకించుటను ఆక్షేపించుచు ఒక తీర్మానము గావింపబడెను. ఆరుభాషలలో ఈ సభయందు రుపన్యాసము లివ్వబడెను.

యుగోస్లేవియా సరిహద్దుల సంరక్షణ

బెల్గ్రేడు, ఏప్రిల్ 11—

ఆల్బేనియా ఆక్రమణము విషయమై యుగోస్లోవియా ప్రభుత్వమువారు తమ అభిప్రాయములను ఇంతవరకు స్పష్టముగ ప్రకటింపలేదు. కాని, యుగోస్లోవియారాజ్యసంరక్షణమునకు అవసరమగు అన్ని ఏర్పాటులు గావించుచున్నారు. వెంటనే సేనయందు చేరవలయునని కొన్ని రిజర్వు తరగతులకు అందు ముఖ్యముగ ఆల్బేనియా యుగోస్లేవియా సరిహద్దులవద్దనున్న రిజర్వుతరగతులకు ఉత్తరువులు ఇవ్వబడినవి.

హాలండుప్రధాని ప్రకటన

విదేశ రాజ్యములతో సంబంధములు తృప్తికరముగ నున్నవి

ఆమ్స్టర్డాం, ఏప్రిలు 11:—

నేటిదినము హాలండు ప్రధాని డాక్టరు కాల్జీనుగారు బ్రాడ్‌కాస్టు ద్వారా ఈ క్రింది సందేశమును ప్రకటించిరి:—

హాలండు రాజ్యపు స్వాతంత్ర్యమును సంరక్షించుకొను విషయమునను ఐరోపా రాజకీయములందు, తటస్థవిధానము ననుసరించు విషయమునను హాలండు ప్రభుత్వమువారు దృఢసంకల్పము గావించుకొని యున్నారు. హాలండు దేశము విదేశరాజ్యముల దాడికి గురియగునని తలపుటకు ఎట్టి అవకాశము లేదు. హాలండు ప్రభుత్వమునకు విదేశ రాజ్యములకు గల పరస్పర సంబంధములు మిగుల సంతృప్తికరముగ నున్నవి. కాని ఐరోపా ఖండమున క్లిష్టపరిస్థితు లేర్పడు చుండుటచే హాలండు ప్రభుత్వమువారు సంరక్షణపు టేర్పాటులు గావించుకొనవలసి వచ్చెను. ప్రజలు ఎట్టి ఆందోళన చెందక శాంతముగ తమ పనులను తాము చూచుకొను చుండవలయునని కోరుచున్నాను.

నానాజాతిసమితి సభ్యత్వమునకు రాజీనామాలు

జెనీవా, ఏప్రిలు 11:—

హంగేరి పెద్దప్రభుత్వములు నానాజాతిసమితి సభ్యత్వమునకు రాజీనామాలు పంపినవి.

ఫ్రాంకోవైఖరి-ఫ్రాన్సు ఆందోళన

సేటును డలాడియరు సంభాషణలు

పారిసు, ఏప్రిలు 11:—

బ్రిగాన్ ప్రభుత్వమున ఫ్రాన్సురాయబారిగా నున్న సెటేనుగారు నేడు అకస్మాత్తుగా పారిసుకు వచ్చి ప్రధాని తల్లాడియరు విదేశాంగ మంత్రి బొనెటుగార్లతో సంభాషణలు జరిపిరి. స్పెయినుదేశమునుండి ఇటలీ సేన లింకను వదలిపోకుండుట, అంతిక మింటరను ఒడంబడిక యందు బ్రిగాన్ ప్రభుత్వము సంతకముచేయుట, ఫ్రాన్సునందున్న స్పెయిను అనాథులను మరల స్పెయినుకు పిలువనంపు విషయమై ఫ్రాంకో ప్రభుత్వమువారు గావించుచున్న కాలహరణము గురించి సెటేనుగారు డలాడియరు, బొనెటుగార్లతో సంభాషణలు జరిపిరని తెలియుచున్నది.

ఆల్బేనియాలో యుద్ధము

పారిసు, ఏప్రిలు 11:—

నేటిదినము ఆల్బేనియాలో మాటే డిబ్రా, ఆర్గిరో కాస్ట్రో, ఎల్బాసాను ప్రాంతములయొద్ద కొంతమంది జాతినాయకులు సాలి హంస్సను రాకుమారుల నాయకత్వమున ఇటలీ సేనల నెదరించి పోరాడిరనిపారిసునగరమునందలి ఆల్బేనియా రాయబారి తెలుపుచున్నాడు. ఆర్గిరో కాస్ట్రో ఎల్బాసాను నగరములు ఇటలీసేనలవశ మైనట్లు ఇటలీ అధికారులు ప్రకటించుచున్నారు.

ఇటలీ సేనలు

10 లక్షలమంది సైనికులు ఆయుధములతో సిద్ధముగ నుండుట

రోము, ఏప్రిలు 11:—

ప్రస్తుతము ఇటలీలో మొత్తమువిూద 10 లక్షలమంది సైనికులు ఆయుధముల యందోడ్డుటకు సిద్ధముగ నున్నారని రూఢిగ తెలియుచున్నది. ఇంకను కొంతమంది రిజర్వు తరగతి సైనికులను సేవయందు చేర్చుటకు ఉత్తరువులు ప్రకటింపబడినవి.

బల్గేరియా రాజకీయములు

జర్మనిప్రోత్సాహము గల రాజకీయపక్షము రద్దుచేయబడుట

సోఫియా, ఏప్రిలు 11:—

బల్గేరియాలో రత్నజి అను రాజకీయపక్షము జర్మనిప్రోత్సాహముచే రాజ్యమునం దంతయు ప్రబలుచుండెను. రాజ్యమున అన్ని ప్రాంతములందును ఈ పక్షమునకు శాఖలు ఉపసంఘము లుండెను. కొంతకాలము క్రితము ఈ సంఘము రద్దుచేయుచు ప్రభుత్వమువారు చట్టము గావించిరి. గాని అనేక కారణముల వల్ల ఈ చట్టము అమలు జరుపబడలేదు. ఈ చట్టమును అమలునకు తెచ్చుచు రత్నజి పక్షమును రద్దు చేయుచు బల్గేరియా జేనియాంగమంత్రి ఉత్తరువులను ప్రకటించిరి. ప్రస్తుతమున్న ప్రభుత్వ నిర్మాణమును రద్దుచేసి కొత్తరకపు ప్రభుత్వ నిర్మాణము స్థాపింపవలె నని ఈ పక్షమువారు కుట్రలు సలుపుచుండిరనియు ఈ కారణమువల్ల ఇట్టి కఠినమగు చర్య తీసికొనవలసిన అవసరమేర్పడినదనియు ప్రభుత్వమువారొక ప్రకటన గావించిరి. ఈ పక్షపు నాయకుడు ప్రొఫసరు కౌంటరాపెట్రుగారు అరెస్టు చేయబడి నిర్బంధమునం దుంచబడిరి. ఈపార్టీ రద్దుచేయబడుట బల్గేరియాప్రజలకు సంతృప్తిని కలుగజేసినది.

నాలుగువేలు ఖరీదుచేసే జవహరలాలుగారి బంగారుడబ్బీ

అలహాబాదు మ్యూజియంలోనుంచి దొంగిలించబడుట

అలహాబాదు, ఏప్రిలు 11:—

జవహరలాలు గారు వెనుకసింగపూరు వెళ్లినప్పుడు అక్కడిభారతీయులు జవహరలాలుగారికి 4 వేల రూపాయిలు ఖరీదుచేసే బంగారు డబ్బీ యిచ్చారు. జవహరలాలుగారు దానిని భారత కాంగ్రెసు సంఘాని కిచ్చివేశారు. అలహాబాదు మ్యూజియంలో దానిని ప్రదర్శించేందుకు భారత కాంగ్రెసు సంఘంవారు దానిని మ్యూజియం అధికారుల కిచ్చారు. కన్నపుకొంగ యింటికస్వమీదట నున్న రంధ్రంగుండా లోపలికిదిగి అడ్డాలగోడగుండ అడ్డాలను పగులగొట్టి ఆడబ్బీని తీసుకొని పోయాడు. అయితే అతని వేళ్లముద్రలు స్పష్టంగా కనపడ్డాయి. వాటికి ఫోటోసువారు ఫోటోలు తీయించారు.

ఈ బంగారుడబ్బీ అడుసుభాగం పొడుసు 12 అంగుళాలు, వెడల్పు 4 అంగుళాలు. దీనా దేశపు గట్టిబంగారంతో దీనిని చేశారు. దీని అడుగున దీనిని మూస్తూవున్నట్టు రెండు దంతపు యేసుగ బున్నాయి. (అ. ప్రె)

భగవద్గీతా సప్తాహము

జక్కులవెరువు, ఏప్రిల్ 10:—

అనంతపురంజిల్లా గుత్తితాలూకా, జక్కులవెరువు గ్రామము, సుగుభక్త సమాజంవారి యాజమాన్యమున 12-6-39 మొదలు తొమ్మిదిదినములు భగవద్గీతా సప్తాహము జరుగును. (ఎ. వి.)

ప్రజాప్రతినిధి ప్రభుత్వముపై ధ్వజము

సర్ రాజా ఆలీగారి ఆక్రోశము

ఢిల్లీసభవిషయమై ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 11:—

పత్రికలకు ఒక ప్రకటన గావించును సర్ రాజా ఆలీగారిట్లు చెప్పిరి:—

ఏప్రిలు 9; తారీఖున ఢిల్లీలో జరిగిన సభలో నన్ను అవమానము చేసినందుకు వ్యక్తులనెడల నాకు కోపమేమియు లేదు. 30 సంవత్సరముల నుండియును నేను ప్రజాహితజీవనమునందు పాల్గొనుచుంటిని. కాని యిదివరకెప్పుడును నన్నట్లు అవమానము చేయలేదు. దక్షిణ ఆఫ్రికాలో యిబ్బందుల నొందుచున్న మన సోదరులకు సహాయము చేయవలెనని కోరుటకు ఈ సభ సమావేశపరుపబడెను. నేను ప్రజలలో నొక్కడనుగా సభకు వెళ్లియుండలేదు. సభానిర్వాహకుల కోర్కెలపైనను, ముఖ్యముగా శ్రీమతి పరోజినీ నాయుడుగారి ఆహ్వానముపైనను నేను సభకు వెళ్లితిని. ఉపన్యసింపవలెనని శ్రీమతి పరోజినీ దేవి నన్ను కోరియుండెను.

ప్రజాహిత జీవనమునందు పాల్గొనుచున్న నాయనలకంటె నాకు దక్షిణాఫ్రికావిషయమై యెక్కువగా తెలియును. అనేక కష్టముల నందుచున్న మన సోదరులకు సాయము చేయవలెనను ఉద్దేశ్యముతోనే నేను ఉపన్యసింప లేచితిని. నేను ఏజంటు-జనరలుగా నుండగా, భారతీయులకు నష్టము కలుగజేయు శాసనమేమియు చేయబడియుండలేదు. నాకాలములో నట్టి శాసనము చేయబడియుండినచో నేను రాజీనామా నిచ్చెడివాడనని అందరికు తెలిసియే యున్నది.

రెండుగోజులక్రిందట హైదరాబాదు ఆంధ్రోభనము నిరసించుచు నేను ఢిల్లీసభలో ఉపన్యసించినందులను నన్ను మాట్లాడ నివ్వకపోయిరని అపోనియే పెద్దు ప్రెసు విలేఖరి వ్రాసియుండెను. నేను లీగుప్రతినిధిగా నాలుగుసూచనులక్రింద కేంద్ర యెసెంబ్లీ కెన్నుకొనబడితిని. లీగునకు ఒకానొకసమయమున నేను అధ్యక్షుడుగా నుంటినియు సభానిర్వాహకులకు తెలియనదిగాదు. రాజకీయవిషయములకును దక్షిణఆఫ్రికాయందలి భారతీయుల సమస్యకును సంబంధమేమో నాకు తెలియదు.

కాంగ్రెసువాది, ఆర్యసామాజికుడు కానిదోషము

నేను కాంగ్రెసువానినిగాని, ఆర్య సామాజికుడు గాని కాకపోవుటవలన నన్ను మాటాడనివ్వలేదనుట స్పష్టము. యెంత ముఖ్య విషయమైనను సదే కాంగ్రెసు వాదులను సుస్థిరపరిచి నవారుసు ఒక్కసభలో మాట్లాడవీలులేదని ఈ ఉదంతమువలన తెల్లమగుచున్నది. పట్టపగ్గములు లేని ప్రజాప్రతినిధిప్రభుత్వ మని దానిని చెప్పవచ్చును. ఈదేశములో బాధ్యతాయుతప్రభుత్వ మేర్పరుపబడినతరువాత యిట్లెజరుగుననుట కిది సూచనయగుచో తలలవే తెక్కిపెట్టుటపై నాధారపడు ప్రజాప్రతినిధిప్రభుత్వమును మహమ్మదీయులు తీవ్రముగా ప్రతిఘటింపదగునాయని విచారించుకొనవలెను. మధ్యపాననిషేధమువలన ప్రజలకు ప్రాథమికవిద్య నేర్పరుపవీలుండదు. పంజాబు బెంగాలులలోతిప్పి తక్కినరాష్ట్రముల లోను అధికారము హిందూముసల్మానులలో నుండును గనుక అంగ్లపద్ధతిపై నీదేశములో ప్రజాప్రతినిధిప్రభుత్వము నేర్పరుచుట అసాధ్యమగును. (అ. ప్రె.)

ఆయుర్వేద వైద్యాభివృద్ధి

బొంబాయిప్రభుత్వ తోడ్పాటు

బొంబాయి, ఏప్రిల్ 12:—

ఇటీవల బొంబాయి శాసనసభవారిచే గావింపబడిన మెడికల్ ప్రాక్టిషనర్సు ఆక్టుక్రింద త్వరలో భారతదేశ వైద్యమును నిర్వహించు ఒక బోర్డు యేర్పరుపబడును. దీని బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అని యందురు. ఇందుకు ప్రభుత్వమువారు నిబంధనలను తయారుచేయుచున్నారు. ఇది యిట్లుండ ఆయుర్వేద, యునానీ వైద్యము బోధించు కొన్నిసంస్థలకు ప్రభుత్వమువారు విరాళముల నిచ్చినారు. ధూతపాపేశ్వరు ఆయుర్వేద కళాశాల (కొలాబా జిల్లాయందలి పన్వెలు)కు 2 వేలు, పూనా ఆయుర్వేద కళాశాలకు 21 వేలు, అహమ్మద్‌నగరు ఆయుర్వేదిక్ కళాశాలకు 21 వేలు, సతారా ఆర్యాంగ్ల కళాశాలకు 21 వేలు, బొంబాయిలోని మహారాష్ట్ర ఆయుర్వేద కళాశాలకు 1 వేయి, నాసిక్ ఆయుర్వేదిక్ కళాశాలకు 1 వేయి, ఢిల్లీలిత్తియా కళాశాలకు 1 వేయి విరాళమిచ్చినారు. లిత్తియా కళాశాలలో పరిశోధన నిమిత్తమై మరి 2 వేలు యివ్వబడెను.

బెల్గాములో నొక ఆయుర్వేదపాఠశాలను, సుజరాతులో మరియొక పాఠశాలను ప్రభుత్వమువారు స్థాపింప సంకల్పించుచున్నారు. ఈ రెండు పాఠశాలలకు అనుబంధముగా ఆసుపత్రు లుండును.

ఈ పాఠశాలలో బోధింపబడు విద్య ముందే నేర్పరుపబడుచున్న బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ క్రిందనుండును. ఈ రెండు సంవత్సరములలోను బొంబాయినగరమున స్థాపింపబడిన ఇందు యునానీ కళాశాలలకు సహాయము చేయు విషయమై గూడ బోర్డువారు విచారింపవలసి యున్నది.

ఈరెండు ఆయుర్వేద కళాశాలలు అట్టిబగులలో ప్రారంభింపబడవచ్చును. మొదటి రెండేండ్లకు పాఠశాలలకు ఒక ప్రధానాచార్యుడు, 6 గురు ఉపన్యాసకులు నుందురు. ప్రధానాచార్యునికి 150 నుండి 300 రూపాయిల వరకు జీతముండును. రెండు సంవత్సరములైన తరువాత యింకను ఆచార్యులు యక్కువ చేయబడుదురు. గ్రామములలో ఆయుర్వేద, యునానీ వైద్యులు నివాసమేర్పరచుకొనుటకు తాము ప్రయత్నసహాయము చేయుమని జిల్లాబోర్డులవారికి ప్రభుత్వమువారు తెలిపినారు. ఆర్థికవైద్యులు కావలెనా, అయుర్వేద వైద్యులు కావలెనా యను విషయమును గ్రామస్థులే నిర్ణయించుకొనవలసి అవకాశ మొసంగబడెను. (అ. ప్రె.)

సంగ్లాయి శిశురక్షణ కేంద్రము

రాజప్రతినిధి భార్య ప్రారంభించుట

గ్రామస్థులకు ఉద్బోధము

న్యూఢిల్లి, ఏప్రిలు 12:—

శిశు రక్షణమువకై నేటి లార్డు లంలిగారు సంగ్లాయిలో నేర్పరిచిన శిశురక్షణ కేంద్రమును ప్రారంభించిరి. రాజప్రతినిధి భార్యయగు లిన్‌లిత్గోవ్ ఈక్రింది విధముగా చెప్పెను.

పల్లెతావులలో నొక శిశురక్షణ కేంద్రమును నేను తెరిచి ఒక సంవత్సరమైనది. అప్పటి నుండియు నిందువిషయమై వివిధబిల్లాలలోను జరిగిన అభివృద్ధికి నేనెంతయు సంతోషించుచున్నాను. గతస్థితికాలములో నేను చాల దేశము చూచితిని. ప్రతిచోట నేను శిశు రక్షణ కేంద్రములను చూచుచుంటిని. నేను చూచిన ప్రతిచోట లక్షలును, శిశువులును శిశురక్షణ కేంద్రములకు వచ్చి ఆరోగ్యవిషయములలో సలహాపుచ్చుకొనుచుండిరి. మీరు క్షేమముగా నుండవలెనని నేనెంతో కోరుచున్నానో ఈకేంద్రమును ప్రారంభించుటవలననే మీకు తెలియగలదు. మీక్షేమమును గూర్చియు, మీగ్రామక్షేమమునుగూర్చియు మేయే నిజమైనశ్రద్ధ నైకొనుచున్నాము. ఈవిషయమున బులుపువుచేయుట ఈసంస్థను వృద్ధిచేయుటయే. ఈసంస్థను నేలా లార్డు లంలిగారి భార్యయగు లిన్‌లిత్గోవ్ ఈక్రింది విధముగా చెప్పెను.

కొత్తపద్ధతుల నవలంబింపుడు

పూర్వాచారములను, విశ్వాసములను పోనాడుటకు చాలకాలముపట్టును. ఇంకను సంశయాత్ములైయున్న పిల్లతల్లులు కొత్తపద్ధతుల నవలంబించి చూడవలెనని కోరుచున్నాను. కొత్తపద్ధతిని అవలంబించిచూచినగాని మీరుదానిని తిరస్కరింపమానము. కొత్తపద్ధతినవలంబించి చూచి ప్రాతపద్ధతి మంచిదో కొత్తపద్ధతి మంచిదో అనుభవమువలన కనుగొనవలెను. ప్రాతపద్ధతియే మంచిదని మీరు సంతృప్తికలుగుచో నేను గూడ ప్రాతపద్ధతుల నంగీకరించును. మీ గ్రామములో నేర్పరుపబడిన సంస్థను మీరు అభిమానించి పోషింపదగుదురు. మీకును, మీపిల్లలకును క్షేమము కలుగవలెనని నిస్సందేహము. ఈసంస్థ సాయమును మీరు పైకొనుచో మరల ప్రాతపద్ధతులకు మరలుట అసంభవము. హెల్తు విజిటరు మీ సందేహములను సుస్థిరంగి మీకు క్రొత్త పద్ధతులలో నమ్మకము కలుగజేయును.

పురుషుల కర్తవ్యము

ఈ గ్రామప్రజలకుగూడ నేను నాల్గు మాటలు చెప్పదలచియున్నాను. స్త్రీలు ముందంజవేయదలచునప్పుడు పురుషులు వారిని వెనుకకు లాగుచున్నారు. క్రొత్తపద్ధతులయందు స్త్రీలకంటె పురుషులకే ఎక్కువ సంశయములున్నట్లున్నవి. ఈగ్రామ ప్రజలు హెల్తు విజిటరుకు శక్తినంచనలేకుండా తోడ్పడి యితర గ్రామముల వారికి మార్గదర్శకులుగా నుండెదరు గాక యని కోరుచున్నాను. అన్ని విషయములలోను తమ గ్రామమును వారు ఉత్తమ గ్రామముగా చేయుదురుగాక! తమ గృహములను, వీధులను వారు శుభ్రముగా నుంచుకొందురుగాక! ఇల్లును శుభ్రముగానుంచుకొని వెత్తవెదారి మంతయు వీధిలో వేయుటవలన ప్రయోజనము లేదు. పెంటవలన రోగములుత్పన్నమగును. శుభ్రతలేనిది ఆరోగ్యముండజాలదు. ఆరోగ్యము లేనిది మీరు మీకును మీదేశమునకును సేవచేయజాలరు. మీ రెంతేదిలైనను మీగ్రామమునన గర్వపడి, మీగ్రామమును ఆరోగ్యవంతమైనదిగాను, సుఖవంతమైనదిగాను మీరుచేయవలెను. నవ్వు మొగులపిల్లలు గలిగియుండుటకుగూడ మీరు గర్వపడవలెను. ఇప్పుడు ఈ శిశురక్షణకేంద్రమును నేను తెరతును. మీరుజబ్బుపడినపుడే, లేక ఆరోగ్యవిషయమున మీకు సలహాకావలసినపుడే మీకు సేవచేయగలవారు సర్వదా ఇచ్చటనే తయారుగానుందురు. (అ. ప్రె.)

కేంద్రరయితు సంఘము

రంగాగారు ఉపాధ్యక్షులగుట

గయా, ఏప్రిలు 12:—

జరుగుచున్న సంవత్సరమునకు సెంట్రలు కిసాను కౌన్సిలు కార్యనిర్వాహకులుగా ఈక్రింది వారెన్నుకొనబడిరి. అధ్యక్షుడు ఆచార్య నరేంద్రదేవుగారు, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ రంగాగారు, సహాయసంచాలకుడు స్వామీ సహజానందగారు జనరల్ సెక్రటరీ ఇందులాల్ యాజ్నిక్, దామోదర స్వరూపానంద్, కె. శాస్త్రి, పాలు జేవ రావుగారలు సంయుక్త కార్యదర్శులు. జమునాయా కర్జీగారు కోశాధికారి.

(యు. ప్రె.)

గాంధిమహాత్ముడు

మళ్లీ సరిహద్దురాష్ట్రానికి వెళ్లుట

లాహోరు, ఏప్రిలు 11:—

నేటిదినములలోగా రాజకీయప్రముఖ్య అను మూలంగా పరిష్కారమయినే అగ్గువు మహాత్ముడు మళ్లీ సరిహద్దురాష్ట్రమును దర్శతాడు. దోపిడీలు, హత్యలు, హింసలు మానుకొని పోరాటము నొందిన ఆదేశపుయువకులను గురించి మహాత్ముడు పక్కదేశీయులకు సలహా యిస్తాడు.

మీరాబాయెగారి రాక

నాలుగుసంవత్సరములనుండి సరిహద్దురాష్ట్రంలో బిడ్డల అభివృద్ధినిమిత్తం పనిచేస్తూవున్న మీరాబెనుకన్యగారు యీయుగ్య ఢిల్లీ వచ్చారు. సరిహద్దురాష్ట్రంలో భారతి స్త్రీసంఘ సంఘంవారి తాలుకు యేర్పరచబడిన సరిచిని మహాత్ముడితో మాట్లాడారు. అక్కడ ఉన్నిబట్టలను మూటబట్టలను నేయించుటమును గురించియు మాట్లాడారు.

పంజాబులో రాజకీయఖైదీల విడుదల

పంజాబులో రాజకీయఖైదీలనె విడుదలను గురించి గాంధిమహాత్ముడు తన కేమీ వ్రాయలేదని పంజాబు ప్రధానమంత్రి సర్ సికందరుగారు యీవారాన చెప్పారు. మహాత్ముడు సరిహద్దురాష్ట్రానికి వెళ్లిప్పుడు లాహోరులో ఆరు ఖైదీల విడుదలను గురించి ప్రధానమంత్రితో మాట్లాడుతానని కొన్ని పత్రికలు ప్రకటించాయి. (అ. ప్రె.)

శ్రీమతి ఇందిరా నెహ్రూగారి ఇంగ్లాండుప్రయాణం

అలహాబాదు, ఏప్రిలు 11:—

పండిత జవహరలాలుగారి సమాజ్ఞ ఇందిరా నెహ్రూ కన్యగారు యీవారాన యిక్కడ నుండి బొంబాయి వెళ్లారు. ఈనెల 15 వ తేదీని బొంబాయినుంచి ఇంగ్లాండుకు యీమె బయలుదేరుతుంది. ఈమె ఆఖరుస్థితి యిండియాకు వచ్చినపుడు యీమెఆరోగ్యం సరిగా వుండలేదు కాని యిపుడు సంపూర్ణారోగ్యం కలిగింది. ఈమె అక్టోబరునెలలో కాలేజిలో చేరాలి. అందుకా స్విట్జర్లాండులో వుంటుంది. జవహరలాలుగారు చాయికా స్టేషనుదాకా రైలు యిస్తులో కొనారైవెంట వెళ్లి, అక్కడనుండి అలహాబాదు వచ్చేశారు.

నేషనలు పబ్లికేషన్ సంఘం

వీరోరు విద్యాశాఖ మంత్రి డాక్టరు సయ్యదు మహమ్మదుగారు నేషనలు పబ్లికేషను సంఘంలో సభ్యుడు. ఆసంఘసభలో వాల్గొనడానికి అలహాబాదు వచ్చారు. అంగువల్ల యితడుమాడా స్టేషనుకు వెళ్లి ఇందిరాకన్యగారిని సాగనంపివచ్చాడు. తరువాత ఆనందభవనంలో నేషనల్ పబ్లికేషను సంఘసభ జరిగింది. జవహరలాలు, సయ్యదు మహమదు కే. టి. షా, రఘునందనశర్మగార్లు సభకు వచ్చారు. (యు. ప్రె.)

మైసూరుసంస్థానం

రెండవ స్టేటుకాంగ్రెసు మహాసభ

బెంగుళూరు, ఏప్రిలు 11:—

ఈనెల 15 వ తేదీని బెంగుళూరుకు 60 మైళ్ల దూరంలోవున్న విదురాశ్వత్థంలో స్టేటుకాంగ్రెసు రెండవసభ డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షతక్రింద యీనెల 15 వ తేదీని ప్రారంభ మవుతుంది. ఆసభలో తీర్మానాలను ఉపపాదింపదలచిన సభ్యులు చాలా తీర్మానాలను స్టేటుకాంగ్రెసు కార్యదర్శికి పంపారు.

"1. మైసూరు సంస్కరణల సంఘంవారి నివేదికయున్నూ, దానిమీద దొరతనంవారి ఉత్తరువున్నూ జరుగనీయకుండ స్టేటుకాంగ్రెసువారు నిరీక్షించవలెను. అది సంతృప్తికరంగా వుండకపోతే స్టేటుకాంగ్రెసుసంఘంవారు శాంతియుతమగుచితి పద్ధతులపైని ప్రజాపరిపాలనంకోసం ప్రయత్నం చేయవలెను."

2. పంటలు చెడిపోవడంవల్లనూ చాలా కాలంనుంచి గరలు తగ్గిపోవడం వల్లనూ రైతులదుస్థితి చాలా అధికమయింది. కాబట్టి భూమిశిస్తు ముజరాలు, బాకీలను రద్దు చేయుట, తక్కువ వడ్డీమీదఋణములు, కౌటకపు వారణ కార్యాలు, విద్యాలయాలను పుచితంగా యిచ్చుట, ఆదివులలో ఉచితంగా పశువులను పేషుకోనిచ్చుట, మొదలయిన చర్యలు పాయాలు నన్నిటిని వెంటనే చెయ్యవలెను.

3. స్టేటుకాంగ్రెసును గాంధిమహాత్ముడు స్వయంగా నడిపించాలి. ప్రజాపరిపాలనం వచ్చేదాకా స్టేటుకాంగ్రెసువారు మహాత్ముని ఉత్తరువుల ప్రకారం పనిచేస్తూ వుండాలి.

4. స్థానిక సంఘములలో సభ్యులుగావున్న కాంగ్రెసువారు దొరతనంవారితో కలిసి పని చేయడానికి అనుమతి నివ్వాలి.

5. సంపూర్ణ ప్రజాపరిపాలనమును నేర్పరచవలసని సంస్థానపు సంఘంవారు సూచింపరని అప్పుడే తెలిసింది గనక యిప్పటినుంచి దొరతనంతో ప్రజలు పూర్తిగా సహకరించనిరాకరణం చెయ్యాలి. ప్రజాపరిపాలనంకోసం ఆందోళన చెయ్యాలి" అని తీర్మానంలో వుంటే. (అ. ప్రె)

కాగితపుగుజ్జుపరిశ్రమ సుంకరక్షణము

బర్మాబియ్యమువల్ల మద్రాసు బియ్యమునకు పోటీ

స్టేటుకవున్సిలునభలో సుంకరక్షణచట్టము సవరణతో ఆమోదింపబడెను

ఢిల్లీ, ఏప్రిలు 11:—

అసెంబ్లీసభలో ఆమోదింపబడియుండిన సుంకరక్షణచట్టము నేడు స్టేటుకవున్సిలుసభలో వాణిజ్యశాఖా కార్యదర్శియగు శ్రీగారిచే ప్రతిపాదింపబడెను.

మన్నేషియంక్లోరైడుకున్ను, కాగితములకున్ను, కాగితములనుచేయుట కుపయోగించు కాగితపుగుజ్జుకున్ను, పట్టునూలు, పట్టువస్త్రములకున్ను, బియ్యపునూకలకున్ను, సుంకరక్షణమును నిర్ణయించెడి చట్టము ఇది, దీనిని ప్రతిపాదించుచు శ్రీగారిట్లు చెప్పిరి.

మగ్నీషియంక్లోరైడు విషయములోను కాగితములవిషయములోను, టారిఫుబోర్డు వారాసంగిన సలహాలను గూర్చి గవర్నమెంటువారు వెంటనే శ్రద్ధవహించక కాలహరణముచేసిరని భారతవర్తక వాణిజ్యమండలి ప్రెసిడెంటు ఆక్షేపించియుండెను. మగ్నీషియంక్లోరైడు విషయములోను, కాగితముల విషయములోను టారిఫ్‌బోర్డువారు సూచించిన రక్షణ సుంకపురేట్లను గవర్నమెంటువారు తగ్గించుటకు గల కారణమేమనగా టారిఫ్‌బోర్డువారి లెక్కమదింపులయందు కొన్ని లోపములు కలవు. వారు చేసినమదింపులు ప్రాతకాలపు మదింపులను కారణముచేత కాగు.

కాగితపు గుజ్జువిషయములో అసెంబ్లీ సభ్యులు తూకమునుబట్టి రూ 35 లచొ॥ సుంకము ఉండవలెనని నిర్ణయించిరి. కాని నూటికి రూ 30/ లేదా సరకు కిమ్మతునుబట్టి నూటికి రూ 25/ చొ॥ సుంకము ఉండవలెను, అని యిప్పుడు సవరణ చేయగోరుచున్నారు.

పట్టు పరిశ్రమ విషయములో టారిఫ్‌బోర్డు వారి నివేదిక జనవరి మాసాంతమున గవర్నమెంటువారికి చేరెను. ఢిల్లీ అసెంబ్లీసభలోను, స్టేటుకౌన్సిలులోను సమిష్టి కుండుటవల్ల ఆ నివేదికను పరిశీలించుటకు వ్యవధి లేకపోయెను. అందువల్ల ఆవిషయమును పరిశీలించుటకు మరుసటి సంవత్సరమువరకు నిలిపియుంచబడెను.

బియ్యపు నూకలమీద 0-2-0 చొ॥ రక్షణ సుంకమును ఇనివరలో విధించియుండుటవల్ల సహజం, ఇండోచైనాయిండియాకు దిగుమతి అగుచుండిన బియ్యపునూకల సరకు చాల వరకు తగ్గినది. ఆనూకలలో బలమైన ఆహార సారముకూడా లేదు.

మగ్నీషియంక్లోరైడు యీదేశంలో ఎక్కువగా తయారగుచున్నది. అందువల్ల యీదేశంలోని మగ్నీషియం క్లోరైడు విదేశాలకు కూడా ఎగుమతి అగుచున్నది. విదేశీపోటీ దీనికి అంతగా లేదు. కనుక మగ్నీషియం క్లోరైడుకు రక్షణసుంకమును తగ్గింపవచ్చును. కాని, రక్షణ సుంకమును పూర్తిగా తొలగించే యెడల జపాను సరకు అమితంగా దిగుమతి కావచ్చును.

పండిత కుంజ్రూగారు

టారిఫ్‌బోర్డు నివేదికలను ప్రచురించుటలో కాలహరణము చేయుట ఎంతమాత్రము బాగుగా లేదు.

కాగితముల విషయములో రక్షణసుంకమును పీటైనంతవరకు తక్కువగానే విధింపవలెనని గవర్నమెంటుయొక్క సంకల్పమైన యెడల, స్వదేశీకాగితాలను దొరకగా తయారుచేయుపద్ధతులను కనుగొనుటకు పరిశోధనలు చాలామందుకంగా సాగింపవలెను.

ఈ దేశంలో తయారుచేయబడు కాగితపు గుజ్జులో సూటికి 33 వంతు గడ్డిలోనుండి తీయబడు గుజ్జుగానున్నది. కనుక గడ్డికాగితపు గుజ్జుకు రక్షణసుంకము ముఖ్యంగా కావలసియున్నది.

రామదాసుపంతులుగారు

బర్మాబియ్యము మద్రాసురాజధానికి ఎక్కువగా ఎగుమతియగుచుండుటవల్ల మద్రాసు రాజధానిలోని ధాన్యంధరల్ని పరిపంటపండించే ఆసాములకు నష్టముకలుగుచున్నది. కనుక బర్మా బియ్యపు పోటీవిషయమై ఇండియా గవర్నమెంటు శ్రద్ధగా ఆలోచించవలెను 0-12-0 రక్షణ సుంకము చాలును.

డేగారి ప్రత్యుత్తరము

గవర్నమెంటువారు యుద్ధపూర్వకముగా టారిఫ్‌బోర్డు నివేదికలను ప్రచురింపక నిలిపియుండినది నిస్సందేహమైనది. ఈ ఆలస్యము అనివార్యమైనది. టారిఫ్‌బోర్డులను ప్రచురించుటకును అటు పిమ్మట వానిని పరిశీలించి గవర్నమెంటుయొక్క నిర్ణయములను ప్రకటించుటకును తగిన వ్యవధి లేనేలేదు. గవర్నమెంటువారు తమ నిర్ణయములను తెలియజేయుటకు ముందుగా టారిఫ్‌బోర్డు నివేదికలను ప్రకటించియుండిన దేశములో వాద ప్రతివాదములు జరుగుదేయును. వ్యాపారస్థులకు అనేక అభిప్రాయములు కల్గుచుండును.

గడ్డిలోనుండి తయారగు కాగితపు గుజ్జుకు ప్రత్యేకంగా రక్షణసుంకము ఎప్పుడును విధింపబడలేదు. 1925 సం॥లోను 1931 సం॥లోను టారిఫ్‌బోర్డువారి నివేదికలలో, అట్టి ప్రత్యేకసుంకరక్షణకుకూడ వివరించబడెను. గడ్డిలోనుండి కాగితపు గుజ్జును తయారుచేయుటకొక ఫ్యాక్టరీ యిప్పుడు స్థాపితమైనది. ఆ ఫ్యాక్టరీ వారు తమకు రక్షణ సుంకం పొందుటకు కలుగజేయుచున్నారని ఆరోపణగాను, బర్మా బియ్యపు దిగుమతి అగుచుండినదని ఆరోపణగాను, బర్మా బియ్యపు పోటీవల్ల గోధుమలు తగ్గుచుండిన విషయమును ఇండియా గవర్నమెంటు పరిశీలించుచున్నది.

సుంకరక్షణ బిల్లును సభవారు చర్చింపవలెనను తీర్మానమును ఆమోదింపబడెను.

సవరణ తీర్మానము

కాగితపు గుజ్జుకు రూ 35 ల వరకు రక్షణ సుంకము ఉండవలెనను సవరణ తీర్మానము అసెంబ్లీ సభలో ప్రతిపాదింపబడి గవర్నమెంటుకు యిష్టములేకపోయినను ఆమోదింపబడెను. కాని రూ 35 ల రక్షణ సుంకము అక్కరలేదనియును 30 ల రక్షణ సుంకము మాత్రమే ఉండవలెననియు డేగారు స్టేటు కవున్సిలులో తిరిగి సవరణ తీర్మానమును ప్రతిపాదించిరి.

శ్రీ రామదాసుపంతులుగారు యీసవరణను ప్రతిఘటించిరి. అసెంబ్లీ సభలోని ప్రతిపక్షము వారితో ప్రభుత్వము వారు సంప్రతించి రాజిపడి యీమార్పుకు అంగీకరించినట్లుగా మాకేమియు తెలియబడలేదు. కనుక అసెంబ్లీసభ ఆమోదించిన సవరణను మేమిప్పుడు మార్చుటకు అంగీకరింపజాలము.

హుస్సేను ఇమాముగారు

ఈసవరణ తీర్మానము సదరు సరకును తయారుచేయువారికిని, సదరు సరకును వినియోగించుకొనువారికిని క్షేమకరమై యున్నది.

లాలా రామకిషనదాసుగారు హసనుఇమాముగారితో ఏకీభవింపలేదు. రామదాసు పంతులుగారి వాదమునే బలపరచిరి.

డేగారి ప్రత్యుత్తరము

అసెంబ్లీసభలోని వేర్వేరుపార్టీల వారితో రాజీపడుటవలన యీసవరణను అసెంబ్లీసభ్యులు కూడ ఆమోదింపగలరు. రూ॥ 7 సంవత్సరాల వరకును రూ 30/- సుంకరక్షణ కాగితపుగుజ్జుకు చాలును.

ఈసవరణకు వోట్లుగైకొన నక్కరలేకుండా ఆమోదింపబడెను.

ఈసవరణ ఆమోదింపబడిన పిమ్మట ఈసవరణతో సహా సుంకరక్షణ బిల్లును సభవారు ఆమోదింపవలెనను తీర్మానము ప్రతిపాదింపబడెను.

పండిత కుంజ్రూగారు-అసెంబ్లీ సభ్యులలోని భిన్నపక్షములతో రాజీ ఏకారణములవల్ల కలిగినదో తెలియజేయలేదు.

హసను ఇమాముగారు-వెనుకటి లోనుండి కాగితపుగుజ్జును తయారుచేయువారికి సుంకరక్షణము కలదు. కాని గడ్డిలోనుండి కాగితపుగుజ్జును తయారుచేయువారికి రక్షణసుంకము లేదు. ఇది అక్రమము.

సర్ జగదీశ ప్రసాదుగారు- రక్షణ సుంకపు చట్టమునిగూర్చి వోట్లుగైకొన నక్కరలేకుండా సభలో ఆమోదింపబడెను.

బొగ్గుగనులలో అపాయనివారణ చట్టము

జగదీశ ప్రసాదుగారు- బొగ్గుగనుల కమిటీ నివేదిక నిన్నటే యీస్టేటు కవున్సిలు సభలోని వారికి అందజేయబడెను. బొగ్గుగనుల అపాయ నివారణచట్టము నేటి సాయంకాలమే అర్థరాత్రి వచ్చినది. కనుక యీచట్టమును గురువారంవరకు నిలిపియుంచవలెను.

గురువారంనాడు తిరిగి సభసమావేశమగును. అసెంబ్లీసభవారు ఆమోదించిన చట్టము లేజవ మన్నయెడల దానినిగూర్చి శనివారము చర్చింపబడును. (అ. ప్రె.)

చెన్నపురి మండల ఆంధ్రకాంగ్రెసు సంఘము

జలియన్‌వాలాబాగ్ స్మారకదినము

13-4-39 వ తేది గురువారము సాయంకాలము 6 గంటలకు పై సంఘ యాజమాన్యమున హైకోర్టు బీచి నాగేశ్వరఘట్టములో రాజమండ్రి పురపాలకసంఘాధ్యక్షులయిన శ్రీ క్రొవ్విడి లింగరాజుగారి అధ్యక్షత క్రింద మహాసభ జరుగును.

శ్రీయుతులు, ముల్లిగ్రాడి పట్టాభిరాజు, బి. యస్. మూర్తి, న్యాయవాది నారాయణమూర్తి మున్నగువారు ఉపన్యసించెదరు.

చెన్నపురి ఆంధ్రమహాసభ

పై సభ సారస్వత శాఖ యాజమాన్యమున రేపు 13 వ తేదీ సాయంకాలము 6 గంటలకు సభాభవనమున (విక్టోరియా పబ్లికు హాలు) పిఠాపురము వాస్తవ్యులు శ్రీ పెండ్యాల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు, నన్నయ్య, తిక్కన సరించి ఉపన్యాస మొసగెదరు. అందరు విచ్చేయ ప్రార్థితులు.

శ్రీ యం. బాపిసీడుగారు

మదరాసు, ఏప్రిల్ 12:—

ప్రచరణ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి, శ్రీ యం. బాపిసీడుగారు నిన్న రాత్రి కలకత్తా మెయిలులో బెజవాడకు వెళ్ళిరి. వారు ఏప్రిలు 21 వ తేదీ వరకు చెన్నపురికి రారు.

రఘురామ వ్యాయామ మండలి రాయపురము

రాయపురము సూర్యనారాయణ చెట్టివీధి నెంబరు 102 గృహమున రఘురామ వ్యాయామ మండలి ప్రారంభోత్సవమును కార్పొరేషను కమిషనరు డి॥ బి॥ ఆర్. సుబ్బయ్యనాయుడుగారు జరిపెదరు. ఎల్లరు విచ్చేయ ప్రార్థితులు.

మతిపల్ల గారలు తప్పుచుండిన విషయమయి ఇండియా గవర్నమెంటు పరిశీలించుచున్నది.

సుంకరక్షణ బిల్లును సభవారు చర్చింపవలెనను తీర్మానమామోదింపబడెను.

సవరణ తీర్మానము

కాగితపు గుజ్జుకు రూ 35 ల వరకు రక్షణ సుంకము ఉండవలెనను సవరణ తీర్మానము అసెంబ్లీ సభలో ప్రతిపాదింపబడి గవర్నమెంటుకు యిష్టములేకపోయినను ఆమోదింపబడెను. కాని రూ 35 ల రక్షణ సుంకము అక్కరలేదనియును 30 ల రక్షణ సుంకము మాత్రమే ఉండవలెననియు డేగారు స్టేటు కవున్సిలులో తిరిగి సవరణ తీర్మానమును ప్రతిపాదించిరి.

శ్రీ రామదాసుపంతులుగారు యీసవరణను ప్రతిఘటించిరి. అసెంబ్లీ సభలోని ప్రతిపక్షము వారితో ప్రభుత్వము వారు సంప్రతించి రాజిపడి యీమార్పుకు అంగీకరించినట్లుగా మాకేమియు తెలియబడలేదు. కనుక అసెంబ్లీసభ ఆమోదించిన సవరణను మేమిప్పుడు మార్చుటకు అంగీకరింపజాలము.

హుస్సేను ఇమాముగారు

ఈసవరణ తీర్మానము సదరు సరకును తయారుచేయువారికిని, సదరు సరకును వినియోగించుకొనువారికిని క్షేమకరమై యున్నది.

లాలా రామకిషనదాసుగారు హసనుఇమాముగారితో ఏకీభవింపలేదు. రామదాసు పంతులుగారి వాదమునే బలపరచిరి.

డేగారి ప్రత్యుత్తరము

అసెంబ్లీసభలోని వేర్వేరుపార్టీల వారితో రాజీపడుటవలన యీసవరణను అసెంబ్లీసభ్యులు కూడ ఆమోదింపగలరు. రూ॥ 7 సంవత్సరాల వరకును రూ 30/- సుంకరక్షణ కాగితపుగుజ్జుకు చాలును.

ఈసవరణకు వోట్లుగైకొన నక్కరలేకుండా ఆమోదింపబడెను.

ఈసవరణ ఆమోదింపబడిన పిమ్మట ఈసవరణతో సహా సుంకరక్షణ బిల్లును సభవారు ఆమోదింపవలెనను తీర్మానము ప్రతిపాదింపబడెను.

పండిత కుంజ్రూగారు

అసెంబ్లీ సభ్యులలోని భిన్నపక్షములతో రాజీ ఏకారణములవల్ల కలిగినదో తెలియజేయలేదు.

హుస్సేను ఇమాముగారు

సహకార విచారణ సంఘం

సభ్యులనియామకము

మదరాసు, ఏప్రిలు 11:—

సహకారోద్యమము నందు జరుగుచున్న అవినీతి సంబంధములనుగూర్చి విచారణ చేయుటకు నియమించిన సంఘమునకు సభ్యులుగా ఆర్థికశాస్త్రజ్ఞులు ప్రభుత్వ అధికారులు 1938 సం॥ నాటి 16-వ నేటి ప్రభుత్వ ప్రకటనలో తెలిపియున్నారు. అందుకుగాను యిప్పుడు యీ క్రింది వారిని సహకార విచారణసంఘ సభ్యులుగా ప్రభుత్వము నియమించినట్లు తెలియవచ్చినది.

(1) శ్రీ బి. బి. [illegible] విజయరాఘవాచారియర్ కే. వి. ఇనాయత్ అల్లి అధ్యక్షులు (2) శ్రీ టి. ఎం. రామచెంగా రెడ్డియార్ యం. యల్. సి. కొయంబుత్తూరు పాండ్యనాడు (3) అబ్దుల్ రహమాన్ ఖాన్ బహదూర్ యం యల్ సి అడ్వకేటు, కడప్పాలు (4) శ్రీ కె. భోగ్యం యం యల్. ఏ. అడ్వకేటు మైలాపూరు (5) శ్రీ బి॥ బి॥ శ్రీ చేవుఖాషుని మెంబిల్యారు యం. యల్. సి. మదరాసు (6) రావు బి॥ యం॥ రెడ్డి అరప్ప (7) శ్రీ కె. వెంకట్రావు యం యల్. సి. అమలాపురం (8) శ్రీ సి. కరుణాకర మీనన్ యం యల్. సి అడ్వకేటు, క్యాలికట్టు (9) శ్రీ వి. పి. కూర్మయ్య యం యల్. సి. పురుసువాక్కం (10) శ్రీ ఏ. నాచియప్ప గౌండర్ సేలంగ్లోబోర్డు అధ్యక్షుడు (11) డా॥ బి. పట్టాభి సీతారామయ్య మచిలీపట్నం (12) గౌ॥ బి. రామదాసుపంతులు, మైలాపూరు (13) డా॥ బి॥ సి. ఎన్ రత్నశాస్త్రి సుబ్బయ్యగారు కోయంబత్తూరు (14) శ్రీ యస్. సత్యనారాయణ అయ్యంగార్ తూ॥ గో॥ దాపరి జిల్లా (15) శ్రీ యం. సదరాపు పిడెరు, పుత్తూరు, దక్షిణకనరాజిల్లా (16) శ్రీ కే శివషణ్ముగంపిళ్ళై యం యల్ సి., నంగంబాక్కం (17) శ్రీ ఆర్. సూర్యనారాయణంగారు, భారత సేవాసంఘము రాయచోటి (18) డా॥ సి. కే. రామనాథన్ ఆర్థికశాస్త్రజ్ఞులు, మదరాసు విశ్వవిద్యాలయం (19) సహకార సంఘముల రిజిస్ట్రారుగారు

సహకార సంఘముల డిప్యుటీ రిజిస్ట్రారు శ్రీ కే. సుబ్రహ్మణ్యంగారు కమిటీ కార్యదర్శిగా వుండును. ఆ అవసరమైన యడల వ్యవసాయ, పశ్చిమ వాణిజ్యశాఖల డైరెక్టరులను సభ్యులుగా యీ కమిటీ చేర్చుకోవచ్చును. పశ్చిమ పరిశ్రమలు, కార్మికశాఖలమంత్రి జస్టిస్ మంత్రి కార్యదర్శి శ్రీ టి. యస్. [illegible] కమిటీ సమావేశములందు హాజరగుటకు ఆయనకు లేవని కమిటీఅధ్యక్షుడు కోరబడుచున్నాడు. ప్రయాణ బత్తాలక్రింద ఖర్చుపెట్టవలసిన ఉద్యోగులతో కమిటీ సమావేశము కార్యమైనందు వలన [illegible] ప్రభుత్వము సూచించ [illegible]

బాలభట ఉద్యమములు

డా॥ అరుండేలుగారి ప్రకటన

మదరాసు, ఏప్రిలు 11:—

బాలభటుల ఉద్యమము గురించి యీ క్రింది ప్రకటనమును డా॥ అరుండేలుగారు గావించినారు.

చెన్నరాజధానిలో ప్రస్తుతము రెండు బాలభట సంఘములుండుట ప్రజలకు బహుశా తెలియనియున్నది. హిందూస్థాన్ బాలభటుల సంఘ మొకటి. మనకటినుండియుండే దేశసేవక బాలభటుల సంఘము మరొకటి. ఈ రెండు సంఘములు ఏకముగా నేకముంటకు కొంతకాలము యిచ్ఛబడినవి. భారతదేశము యితరస్థలములందలి ప్రయత్నములు కొనియింపబడెను. కాని వాంఛితము సిద్ధించలేదు. హిందూస్థాన్ బాలభటుల [illegible] కు చేరిన మా వంటవారి సంఘ సంఘము చేర్చబడి క్రొత్త సంఘము స్థాపించి అధికారస్థానములు వలదనికూడ మా సంఘము లేకపోయి, రెండు సంఘము ఒకటిగా చేయవలెనని బలాత్కారపరచబడియుండెను. పై ప్రయత్నములు స్థానము కానందువలన యీకమీటీవారు హిందూస్థాన్ బాలభటుల సంఘమే యథార్థమైన పక్షపాతమును విరోధించి సంఘమును రాజధానియందలి అభివృద్ధిచేయుటకు నిశ్చయించియున్నాను. రెండు సంఘముల కలయికను యిక మీదట ఆలస్యము వలన ప్రయోజనమేమిలేదని గాయత్రీప్రాయము. హిందూస్థాన్ బాలభట కమిటీవారుగా నేను బాలభట ఉద్యమమును రాజధానిలో అభివృద్ధి చేయుటకు యత్నింపనున్నాను. ఇతర స్థానిక సంఘము యిష్టపడి యెంచేరినా చేరవచ్చును. ఈ కార్యమునందు అధికారులు, మిత్రులు ధనముతోను యితర విధములలోను సహాయపడవలెనని నావిన్నపము.

బెజవాడ తాలూకా గ్రంథాలయ మహాసభ

14-4-39 వ తేదీ శుక్రవారము ఉదయము 8 గంటలకు పటమటలంక గ్రామములో బెజవాడ తాలూకా గ్రంథాలయమహాసభ జరుగును

అధ్యక్షులు—శ్రీ కంగుల వీరులరెడ్డిగారు, కర్నూలుజిల్లా ఆంధ్రదేశగ్రంథాలయ సంఘసహాయ కార్యదర్శి

(బెజవాడ తాలూకా గ్రంథాలయసంఘము మాసి ఈసంచికలో ప్రకటించిన కార్యక్రమము చేయబడును.)

కాన బెజవాడతాలూకాలోని గ్రంథాలయ ప్రతినిధులు, ఉద్యమాభిమానులు తప్పక విచ్చేయగోరెదను

పా. నాగభూషణంగారు,
కార్యదర్శి, ఆం. దే. గ్రం. సంఘము
[illegible] నెల్లూరు, 10-4-39

పంటలు లేకపోయినా శిస్తువసూలగుట

సుబ్బయ్యశాస్త్రి మహిమ

(స్వకీయవిలేఖరి)

కడప, ఏప్రిలు 9:—

ఈ జిల్లాలో పన్నాభావము చేత పైరులు చక్కగా పండకున్నను, రాజంపేట తాలూకాలో భూమిశిస్తు వసూలు చాలా బాగుగా అయినదనియు, రంగుకు ఒక్కసానిపేషుమిత్యగారు ప్రచారమే ముఖ్యకారణమని రాజంపేట సబ్ కలెక్టరుగారైన శ్రీ టి. యస్. స్వామినాథన్ గారు తెలుపుచున్నారు.

కొంగసారాయి చేయుచుండెను ఒకరోజున దానిపండులను రాయచోటి తాలూకా పీరబల్లి కాపురస్తుడు యస్. నాసలుగాడు అను వానిని రాయచోటి సబ్ మేజస్ట్రేటుగారు రెండువేలు కరిగార్థ విధించిరి

తెనాలి లక్ష్మీప్రెస్ లాకౌట్

సానుభూతి సమ్మె

తెనాలి, ఏప్రిలు 8:—

నేటికి 28 రోజులనుంచి లాకౌట్ వల్ల కష్టాలుపడుచున్న లక్ష్మీప్రెస్ పనివారికి సానుభూతి నెల్లడించుటకు నిన్న ఒకరోజు తెనాలిలోవున్న యితర ప్రెస్సులలోని పనివారందరు సమ్మెచేసిరి. భారతీప్రెస్ పనివారు మాత్రం మధ్యాహ్నంవరకు సానుభూతి సమ్మెలో చేరిరి.

జిల్లా కాంగ్రెస్ సంఘంవద్దకు డెప్యుటేషన్

లక్ష్మీప్రెస్ లాకౌట్‌యొక్క వివరములను నివేదించుటకు ప్రెస్ వర్కర్సు యూనియన్ పరిధిగల 6 సరస్ ప్రతినిధులు వేంకటేశ్వర టౌన్ హాలులో సమావేశమయి గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘమువారివద్దకు మధ్యాహ్నం 1 గంటకు వెళ్లిరి. ఆకమిటీ సభ్యులలో నోకరునికొడాలి ఆంజనేయులుగారు సభా ప్రారంభమున లక్ష్మీప్రెస్ [illegible] పనివారికికరిగే నష్టములను, కార్మికపోరాటములను కాంగ్రెస్ బలపరచవలసిన అవసరములను వివరించగా పనివారికి అన్ని విధాలా సహాయపడవలసినదిగా సభికులను కోరిరి. దీనినిగురించి విచారించుటకు జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు రేపు ప్రెస్సు యజమానుల వద్దకు వెళతానని తెలుపుచున్నది

బహిరంగసభ

సాయంత్రం 5 గంటలకు అన్ని ప్రెస్సులలోని పనివారూ కలిసి పెద్దఊరేగింపుతో ముఖ్యరోడ్లనుండా తిరిగి 6 గంటలకు కోట్లమునసబ్ లైబ్రరీ వద్దకుచేరిరి. అచ్చట పి. వి. సత్యయ్యగారి అధ్యక్షతన బహిరంగసభజరిగెను. సభలో ము. మాధవాచార్య, కా. సుబ్బారావు, కా వెంకయ్య, పి. నరసింహమూర్తి, పి లోకనాథంగార్లు మాట్లాడిన పిమ్మట లక్ష్మీప్రెస్ పనివారిని, కాకినాడ ప్రెస్సు పనివారినీ బలపరుస్తూ కాకినాడలో అరెస్టులు, లాఠీచార్జీలు జరిపిన పోలీసు అధికారుల చర్యలను ఖండిస్తూ, లక్ష్మీప్రెస్ పనివారికి ఆర్థిక సహాయం చేయవలసినదిగా ప్రజలను, ప్రజాసంఘాలను కోరుచూ తీర్మానములు చేయబడెను

ప్రెస్సులో పనిచేస్తున్న పనివారు

ప్రస్తుతం లక్ష్మీప్రెస్సులో పనిచేస్తున్న ఇరవయి వారు ఇద్దరు 6-4-39 నాడు ఆంధ్రప్రభలో 8 మంది కొత్త పనివారు పనిచేస్తున్నట్లు ప్రకటించబడింది. అది అబద్ధం. అప్పటికి ప్రెస్సులో పనిచేస్తున్న కార్మికులు 8గురు మాత్రమే ఆ 8 గురిలో నుంచిఒకడు ఈరోజున మానుకున్నాడు. (ఒ. వి.)

హిందూపురంలో ఖద్దరు అమ్మకము

హిందూపురం, ఏప్రిలు 8:—

హిందూపురంలో చరకాసంఘపు ఖద్దరు బ్రాంచి యజమానులైన శ్రీయుత బానా గంగారయ్యగారు, వీధులవెంట తిరిగి ఖద్దరు విక్రయించిరి. (1 వ తేదీన) శ్రీ వారిరావుగారు హాజరా వారితో తిరిగి సహాయపడిరి. రు. 50/- ల ఖద్దరు అమ్ముకమైనది. (ఒ. వి.)

ప్రఖ్యాతనటీమణి మరణం

విజయనగరం, ఏప్రిలు 8:—

శ్రీయుత నాగయ్యదేవిగారు మద్రాసులో ఆగస్టు 4 వ తేదీన స్వర్గస్థురాలైరని వ్రాయుటకు విచారమగుచున్నది. వీరు ఆంజనేయ సి. యస్. నటేశంగారి సతీమణి. ఈమెయు తనభర్తతోబాటు నాట్యరంగస్థలమున వేషధారణమొనర్చి సీత, కైక, యశోద, చంద్రసేన, శకుంతల, మొదలగు పౌరాణికపాత్రములనేగాక వసంతసేన మొదలగు సాంఘికపాత్రములనుగూడ నభినయించి ఆంధ్రదేశమున మిక్కిలి పేరెన్నికగన్నవారు. శ్రీ అయ్యను మహాత్మకరపాత్రమును దేశమంతటను ఉప్పించినారు. అసామాన్యమయిన తమ కృషిచేతను నాటకసంఘమునకేగాక నాట్యకళకు విశేషోత్కర్షగిడ్డించిన వీరి యకాలమృతి ఆంధ్రులెల్లరకును దుఃఖావహము. పరమేశ్వరుడు వీరి ఆత్మకు శాంతిచేకూర్చుగాక యనికోరుచు నాహృదయపూర్వకసానుభూతిని ఆ మృతభర్తకును బంధుకోటికిని తెలుపుచున్నాను.

పిఠాపురనాథకవిరాయ.

విజయనగరములో రామయాగము

శ్రీరామప్రతిమ ఏనుగుపైఊరేగింపుట

(స్వకీయవిలేఖరి)

విజయనగరము, ఏప్రిలు 8:—

మంగళవాద్యము, భజన తాళములతో యేనుగుపై శ్రీరామప్రతిమను, నిన్న ఊరేగించిరి. శ్రీ బ్రహ్మానంద మహర్షి వారిశిష్యులు శ్రీ చేకూరి లక్ష్మణమూర్తిరాజుగార్లు పనుకకాపుతో అనుగమించిరి.

గత పదిదినములనుండి ప్రతిదినము అగ్నిహోత్రముతో యజ్ఞములు, వేదపఠనము, పురాణ గోష్ఠులు జరుగుచున్నవి. అన్నదానము విరివిగ జరుగుచున్నది. ఆర్థికమైలు చుట్టు కొలతగల స్థలమునందు విశాలముగ పందిళ్లువేసి జాతిపేరోలగముగ శాఖలు యేర్పరచి భోజన సంతర్పణ జరుగుచున్నది. ఇట్లు 41 దినములు జరుగును.

కావలిలో దొంగతనములు

ఏనాదివాడు పట్టుబడుట

(స్వకీయవిలేఖరి)

కావలి, ఏప్రిలు 9:—

కావలి టౌన్‌లో కొంతకాలమునుండి పొట్లూరివారసయ్యఅను యాదవునికిచెందిన యిండ్లు సందులలోనుండు పాత్రసామానులను దొంగలించుచూ కొంటేటి లక్ష్మయ్య అనునతనికి విక్రయము చేస్తూవున్నట్టు కావలి పోలీసువారికి తెలియవచ్చి సదరు కొంటేటి లక్ష్మయ్యయింటిని సోదా చేయగా అనేకవస్తువులు దొరకుటయు, అంతట కొందరు గ్రామస్థులచ్చటనవచ్చి తమతమ వస్తువులను గుర్తించుటయు జరిగినది. మిగతవస్తువు లెవరివాయని పోలీసువారు విచారణ గావించుచున్నారు. యిందునుగురించి పోలీసువారు పైయిద్దరను అరెస్టుచేసి కొంటేటి లక్ష్మయ్యఅను నతనిని జామీనుపై విడిచిపెట్టిరి. యీ సందర్భములో సబ్ యినస్పెక్టరు అప్పారావుగారు మిక్కిలి శ్రద్ధవహించి కడు నేర్పరిగా పనిచేసిరి.

ప్రొహిబిషన్ చట్టము క్రింద నేరము

గ్రామకరణమునకు ఉద్యోగము పోవుట

(స్వకీయవిలేఖరి)

కడప, ఏప్రిలు 9:—

రాజంపేట తాలూకా ఓబన్నపల్లె గ్రామకరణం గారైన సి. నారాయణయ్య అనునతడు మద్యపాననిషేధచట్టము (1) (ఏ) సెక్షన్ క్రింద నేరస్థునిగా భావించి రాజంపేట సబ్ మేజస్ట్రేటుగారు రు 50/- జరిమానా విధించిరి.

రాజంపేట సబ్ కలెక్టరుగారు ఆకరణమును ఉద్యోగమునుండి తొలగించిరి.

జిల్లా కలెక్టరుగారికి అపీలుచేయగా జిల్లా కలెక్టరుగారైన శ్రీ టి. శివశంకరం, ఐ. సి. యస్. గారు అపీలు రద్దుచేయుచూ, కరణము గాంజాయి త్రాగుటకు అలవాటు పడినవాడని తేలుచున్నది. ఆ మాలికయే అతనిని స్వాధీనము చేసుకొనినది. అతను గ్రామాధికారిగా యుండి అటువంటి నేరములను పట్టిచ్చుటకు మారుగా అతనే ఆలాగు చేయుట క్షమాపణ యోగ్యము కాదని తలిసిరి.

ఆల్ ఇండియా స్యాసంజర్సు డే

బెజవాడ, ఏప్రిలు 8:—

ప్రయాణీకుల న్యాయసంబంధమైన హక్కులను తెలుసుకొని అమలులోనికి తెచ్చుకొనుటకు ప్రయాణీకులకు బోధపరచుటకుగాను ఏప్రియల్ 30 వ తేదీన గాని, మే 7 వ తేదీన గాని భారతదేశమంతటను ఒకేరోజున "అఖిల భారతీయప్రయాణీకుల డే" ను ఏకకాలమందు జరుపుట మంచిదనే సూచన రైలుప్రయాణీకుల సంఘాలవారు కొందరు సూచించుటవలన "అఖిల భారత ప్రయాణీకులసంఘ ఫెడరేషను" సదరు "ఆల్ ఇండియా స్యాసంజర్సు డే" జరుపుటకు నిశ్చయించినది.

ఈ "దినము" ప్రతి ప్రయాణీకులసంఘము, ప్రయాణీకులకై పాటుబడుచున్న తదితరసంఘములు, వ్యక్తులు ఆయాస్థలములలో జరుపగలందులకు ప్రార్థించుచున్నాము. జరుప నిశ్చయించువా రెల్లరు నాకువ్రాసిన అవసరమగు పోస్టర్లు, ప్రచురణలు, బ్యాడ్జీలు సప్లయిచేయబడును. తేదీ నిర్ణయించుటకున్ను, ఎవరెవరికి ఎన్నిప్రచురణలు కావలయునో తెలుసుకొనుటకుగాను దయచేసి వెంటనే తెలుపగోరెదను.

సూ. సంజీవరాయణం,
గౌరవకార్యదర్శి, అఖిలభారత ప్రయాణీకులసంఘాల ఫెడరేషను.

బెజవాడ, ఏప్రిలు

తర్తూరు పశు ప్రదర్శనము

కలెక్టరుగారు అధ్యక్షత వహించుట

(స్వకీయవిలేఖరి)

నందికొట్కూరు, ఏప్రిలు 10:—

కర్నూలుజిల్లా తర్తూరు గ్రామంలో జరుగు శ్రీరంగస్వామి ఉత్సవము సందర్భమున పశువుల ప్రదర్శనము ప్రథమపర్యాయము ఏప్రిలు 6 వ తేదీన జరిగినది. సుమారు పందుమందల పశువులు ప్రదర్శింపబడినవి. కర్నూలు జిల్లా కలెక్టరు యస్. యస్. అరుణాచలం యం. ఏ., బి. యల్. గారు అధ్యక్షతవహించిరి. కే. రామనాథం, పశువైద్యుడుగారు ప్రదర్శనమునుచూచి మెచ్చుకొనిరి. ప్రదర్శన సంఘాధ్యక్షుడు జవ్వాది సుంకన్నగౌడుగారు అస్వస్థులైనందున వారి స్థానంలో పి. వెంకటరెడ్డి, యం. యల్. ఏ. గారు చదివిరి. బహుమతికి అర్హములైన పశువులను కమిటీవారు నిర్ణయించిరి.

అరుణాచలంగారి సతీమణి బహుమతులను పంచిపెట్టిరి. కర్నూలు ప్రముఖులు ప్రదర్శనమునకు వచ్చిరి. జి॥ బోర్డు ప్రెసిడెంటు బి. వి. సుబ్బారెడ్డిగారు 5 వ తేదీన ప్రదర్శనమునకు వచ్చిరి. బోర్డువారు ప్రదర్శనమునకు రు 50 బు ఇచ్చిరి. అగ్రహారోపన్యాసము, వందనములతర్వాత సభ ముగిసెను.

ఫారెస్టు మేత ఫీజు

మార్కాపురం, ఏప్రిలు 10:—

కర్నూలు జిల్లాకాంగ్రెసు సంఘ సమావేశమునందు మార్కాపురం తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులైన యక్కల రామయ్యగారు డిపార్టుమెంటల్ రిజర్వులకువలెనే "ఫారెస్టు పంచాయతీలలో గూడ మేత ఫీజు వసూలు చేయవలెననియు, తేకున్న వానిని డిపార్టుమెంటు రిజర్వులలో చేర్చవలసినదనియు ప్రభుత్వమును కోరుచు ప్రతిపాదించిన తీర్మానము అంగీకరింపబడినది. (స్వ. వి.)

కొట్లాటలో మరణము

నందిగామ, ఏప్రిలు 10:—

ఈతాలూకా అనిగండ్లపాడు గ్రామంలో స్థలంగురించి జరిగిన కొట్లాటలో ఒక యువకుడు మరణించెను. ఇంకొకనికి తీవ్రమైన దెబ్బలు తగిలినవి. పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు. (స్వ. వి.)

అనకాపల్లిలో ఉపన్యాసములు

(ఒకవిలేఖరి)

అనకాపల్లి, ఏప్రిలు 10:—

అనకాపల్లి స్థానిక "సోదరసమితి" వారి యాజమాన్యమున "జాతీయజ్యోతులు" తే 7-4-39 దిని సాయంకాలము 5-30 గంటలకు హైస్కూలు హెడ్‌మాష్టరు అగు శ్రీ అడిదం నారాయణమూర్తిపంతులు గారి అధ్యక్షతక్రింద శ్రీ కొబ్బరి వెంకటానందఘనరావు బి. ఏ. గారు "ఆంధ్రోద్యమము" విషయమై గంభీరమైన ఉపన్యాసము నిచ్చిరి. అట్టుపైని శ్రీరాఘవరావుగారు "నక్షత్రమండలము—ఆకాశగంగ" అను అంశముపుంజి చక్కని ఉపన్యాసముతో మధ్యమధ్య మేలికక్కలాంతరిగుండా నక్షత్రగ్రహచిత్రములను చూపుచూ, భారతమును పురాణములను నిజస్థితిని రుజువుపరచిరి.

రోడ్డు ట్రాఫిక్ బోర్డు

కడప, ఏప్రిలు 9:—

రోడ్డు ట్రాఫిక్ బోర్డు సమావేశములో జిల్లా బోర్డు బస్సు సర్వీసును తీసుకొనుట గూర్చి చర్చింపబడెను. జిల్లాబోర్డు అధ్యక్షురాలగు శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు బస్సు సర్వీసు తీసుకొను విషయమై ప్రభుత్వమువారు అనుమతి యొసగిన వెంటనే ప్రణాళిక పంపబడునని తెలుపగా ఆ ప్రణాళిక మొదలు రోడ్డు ట్రాఫిక్ బోర్డువారికి 153-రూలు ననుసరించి పంపవలెనని జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారికి తెలుపబడెను. (స్వ. వి.)

ఆం. భా. సహకార సమ్మేళన మహాసభ

జబల్పూరు, ఏప్రిలు 9:—

మహాకోసల స్థానికసంఘముల ఉద్యోగుల మహాసభయును, అఖిలభారత సహకార సంస్థల సమ్మేళనము, అ. భా. సహకార రాష్ట్రీయ బ్యాంకుల సంయుక్త మహాసభయును నేడిచట సమావేశమయ్యెను. స్థానికోద్యోగుల సభకు నారాయణరావు కేల్కారుగారును, సహకారసంయుక్త మహాసభకు గౌ॥ వి. రామదాసుపంతులుగారును అధ్యక్షత వహించిరి.

పీచుకూలీలపై లాఠీచార్జి

తూ. గో. జిల్లాకాంగ్రెసు సంఘఖండన

కాకినాడ, ఏప్రిలు 7:—

నిన్నటిరోజున జరిగిన తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘసభలో పీచుపనివాండ్ర సమ్మె సందర్భమున పోలీసువారి చర్యను గర్హించుటకు ఒక తీర్మానము చెల్చిరి. దానిని శ్రీ పొరపాటి పట్టాభిరామయ్య, మట్టూరి అన్నపూర్ణయ్య, ప్రసంకట్టాచారిగార్లు బలపరచిరి. కొంతే చర్చ జరిగినపిమ్మట అధ్యక్షునిచే తేబడిన యీతీర్మానము సభ్యులచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

తి 4-4-39 ఉదయం 10 గంటలకు కాకినాడలోని పీచుకూలీలపై జరిపిన లాఠీచార్జి అమానుషమని యీ సభ నాగ్రహిప్రాయపడుచు ఖండించుచు సరించి కార్యనిర్వాహకవర్గమువారు వెంటనే విచారణజరిపి తప్పుచర్య తీసుకొనవలె నని తీర్మానించుచు మయినది.

ఈరోజున తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గ సమావేశములో కాకినాడలోని పీచుకూలీల పికెటింగు సందర్భమున పోలీసువారు అవలంబించిన అక్రమచర్యను సరించి దర్యాప్తు చేయుటకు కార్యదర్శి శ్రీ నరసింహారావుగారి సత్యనారాయణగారిని నియమించడమైనది. (బ. వి.)

మీనరములు జీర్ణశక్తి పక్రమస్థితిలోనున్నయెడల మీకు బాగుగా నిద్రపట్టును.

"ఓవల్టయిన్" ప్రసిద్ధిజెందిన బలవర్ధకమగు ఆహారపానీయము. అది నరములు, దేహము, మెదడునకు పోషణ యొసంగును. అదిజీర్ణకోశమునుగూడ బాగుపరచును.

రాత్రి పడుకుండుటకు ముందు "ఓవల్టయిన్" త్రాగుము. అది హాయిగా గాఢనిద్ర పట్టించును. నిద్రపోయినపుడు అది నరములను పోషించి మంచి శక్తి, బలము నొసంగును. అందుచేత ఉదయమువ్రేమీరు లేచునపుడు ఉత్సాహముగాను, శ్రద్ధతోనుగాను నుందురు.

"ఓవల్టయిన్" ప్రకృతిసిద్ధమైన పోషణము. అది పరిపూర్ణమైన ఆహారము గూడ. బాగుగా పండిన బార్లీయొక్క మాల్టు, అవులు చిక్కని మీగడపాలు, ఆరోగ్యము, బలము, జీవశక్తికి అవసరమైన ప్రతిపదార్థములు చేర్చియున్నవి.

మూడిలీలను వాడవద్దు. ఓవల్టయిన్" శ్రేష్ఠమైనది. నాణ్యదనములోను, ప్రమాణములోను, విలువలోనుగూడ అది హెచ్చుగా నుండును.

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:—జేమ్సు రైట్ లిమిటెడ్, 85 ఏ, రివన్ స్ట్రీటు, కలకత్తా, విజయనగరమునకు సబ్ డిస్ట్రిబ్యూటర్లు అబ్దుల్ కరీం అండ్ కో. మరియు బొంబాయి, మదరాసు, కరాచి.

DV/517

ఆర్థిక, వ్యాపారవిషయములు

చెన్నపురి ధరలు

మదరాసు, ఏప్రిల్ 12.

మారకము

బి. సి. రేటు తంతి	పె 17.27/32
బి. సి. రేటు దర్శనము	17-27/32
బ్యాంకు అమ్మకము తంతి	17-29/32
బ్యాంకుఅమ్మకము దర్శనము	17-29/32
బ్యాంకు (కొనుగోలు) దర్శనము లండనుమీద	18/-
కొనుగోలు రేటు 3 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-3/32
కొనుగోలు రేటు 6 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-5/32

మార్కెటు నిలుకడ

ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము	1805 ఫ్రాంకులు రు 100 కు
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము	85½ మార్కులు రు 100 కు
అమెరికా డాలర్సు బ్యాంకులు(అమ్మకము దర్శనం	రు 287½ లు 100 డాలరులకు
అమెరికా డాలర్సు బ్యాంకు(కొనుగోలు)దర్శనము	రు 280 లును డాలరులు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు 157-1/4 లు 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము	రు 152 లు 100 డాలరులు
హాంకాంగ్ (అమ్మకము)	65¾
షాంగాయ్ ,,	60
జపాను బ్యాంకులు(అమ్మకము) దర్శనము	లేక తంతి రు 100 యెన్ 79
జావా బ్యాంకు(అమ్మకము) దర్శనము	లేక తంతి 65 రు 100 లకు
జావా బ్యాంకు (కొనుగోలు)	తంతి నామకము
ప్యారిస్ లండన్ క్రాస్	1.76.79 ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు
లండన్ - న్యూయార్కుకు.	లండన్ 4.68.13 పౌను స్టర్లింగులకు

వడ్డీ రేటు

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా	వడ్డీరేటు 3%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్ రేటు	6% (12-4-1939) నుండి

గవర్నమెంటు పత్రములు

2½% 1948/52 పత్రములు	97-12-0 నుండి
3% 1958/65 గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఋణము	96-15-0
3% మదరాసు ఋణము 1941	101-10-0
3% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు	రు 99-12-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు రూపాయి కాగితము	రు 94-0-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణములు	రు. 103-8-0 నుండి
4% ఋణము 1943	106-14-0 నుండి
4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 109-8-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణ పత్రములు	రు 115-0-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు	రు 100-14-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణములు	రు 104-3-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 113-8-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు బాండ్లు	రు. నుండి
3% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1956-61	100-14-0 నుండి
3½% మైసూరు స్టేటు ఋణములు 1951-58	రు 105-6-0 నుండి
4% మైసూరు స్టేటు 1958-68 ఋణములు	రు 111-14-0 నుండి
5% మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు	రు 124-10-0 నుండి
5½% మైసూరు ప్రభుత్వ 1938 ఋణము	రు నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 105-0-0 నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము	109-12-0 నుండి
5% కొచ్చిను గవర్నమెంటు 1943-53 ఋణము	107-2-0 నుండి
3½% తిరువాంకూరు ఋణము 1956-61	నుండి 102-12-0
3½% కొచ్చిను గవర్నమెంటు 1956	103-2-0 నుండి
3% మద్రాసు గవర్నమెంటు 1952 ఋణము	99-0-0
3% మద్రాసు ఋణము 1958	99-0-0

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఏప్రిల్ 11:—

నేటి దినము బొంబాయి స్టాకు ఎక్సుఛేంజి మార్కెటు నందు అన్ని స్టాకుల ధరలు తగ్గుదలలో నుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు కూడ కొద్దిగ తగ్గెను.

ముగింపు ధరలు ఈ క్రింది విధమున నుండెను.

మారకము

తంతిద్వారా (తయారు)	పె 1/5-29/32
	పె 1/5-29/32
డిమాండు బ్యాంకుబిల్లు	పె 1/6-1/16
న్యూయార్కు టి. టి.	286⅞

ఎప్పటికప్పుడు వోజరు వడ్డీ 2¾%

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% ,,	1948/52	98-0 0
3% ,, ఋణము	1941	101-11 0
3% ,,	1951/54	100-0 0
3% ,,	1963/65	97-0-0
3½% వడ్డీ ప్రభుత్వపత్రములు		98-10-0
3½% ఋణము	1947/50	103-10-0
4% ,,	1943	107 8 0
4% ఋణపత్రము	1960/70	109-6-0
4½% ,,	1955/60	115 6-0
5% ,,	1939/44	100-10-0
5% ,,	1945/55	113-9-0
5% ,,	1940/43	104-3-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	376-4-0
బొంబాయి కలంకారి	761-4 0
సెంట్రల్ ఇండియా (ఆ)	208.8 0
సెంచరీ	217 0-0
కోలాబా	110 0 0
గోకాక్	127-8-0
ఇండియన్ స్లీపింగ్	102-0-0
కోహినూర్	215-0-0
పానుక్	220-0-0
షోలాపూరు	3200-0-0
సింప్లెక్సు	69 0-0
స్వదేశి	238 8 0
నిస్సు మిల్లు దూది	1055-0-0

మిశ్రమములు

అల్కాలి	320 0-0
బెలాపూర్ షుగర్	174 0 0
బొంబాయి, బర్మా (పాతది)	427 8 0
బొంబాయి బర్మా (క్రొత్తది)	147 8 0
బొంబాయి స్టీం	214-0-0
బొంబాయి టెలిఫోన్	80 0 0
బొంబాయి ట్రామ్ (ఆ)	127.0 0
బ్రిటిష్ బర్మా పెట్రోల్	3 5 9
సింధియా స్టీం నావిగేషన్ కంపెని	15 12-0
దేవ్‌రాజ్‌పూరు	35-4-0
ఆంధ్రవల్లి	1365-0-0
టాటా పవర్ (ఆ)	1225.0 0
టాటా హైడ్రో (ఆ)	146-0-0
టాటా స్టీల్ (డిఫర్డు)	1182 8-0
టాటా ,, (అర్డినరీ)	257 0 0
పెరిమియర్ కన్‌స్ట్రక్షన్	60-0-0
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ (ఆ)	27 10
బర్మా కార్పొరేషన్	5-10-0
ఇండియన్ కాపర్	2 0 6
ఎలక్ట్రిక్ సిటీ అల్మీగు	11-14 0
బొంబాయి సుబర్బన్	141-4-0

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని	112-8-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	34-6-0
టాటా స్టీల్ 6% 1-వ ఋణము	205-0-0
7½% 2-వ ఋణము	156-0-0

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకు	32-4-0
ఇంపీరియల్ (పూర్తిగా చెల్లించినది)	1507-8-0
,, (సగము చెల్లించినది)	367-8-0
బ్యాంకు ఆఫ్ ఇండియా	136 12-0
రిజర్వు బ్యాంకు	110 12-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఏప్రిల్ 11:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో బేల్ (జూలై-ఆగస్టు-1939) ప్రత్తిధర రు లతో మొదలు ప్రారంభ మైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధర వివరము ఈ క్రింది విధముగా ఉన్నవి:—

	రు. అ. పై
బేల్ జూలై-ఆగస్టు (1939)	151-4-0
ఉగ్రా జూలై-ఆగస్టు	151-0-0
,, మే	138-14-0
,, జూలై	139-0-0
బెంగాల్ మే	113-6-0
,, జూలై	113 14 0
బేల్ (జూలై-ఆగస్టు)అత్యధికధర	151-8-0
,, అత్యల్ప ధర	150 10-0

లండను మార్కెట్టు

(రూ. స్వా. కేబిల్)

లండను, ఏప్రిల్ 11:—

నేటి దినము లండను స్టాకు ఎక్సుఛేంజి మార్కెటు నందు మధ్య ఐరోపాఖండము నందలి విషమ రాజకీయ పరిస్థితుల వల్ల స్టాకుల ధరలు కొద్దిగ తగ్గెను. చక్కెర ధర స్థిరముగ నుండెను. పొదరసము ధర పెరిగినది. స్పెయిను దేశము నుండి పొదరసము స్టాకులు తగ్గి పోవునను భయము ధరలు పెరుగుటకు కారణమని చెప్పవచ్చును. వాల్ స్ట్రీటు వ్యాపారము మందముగ నుండెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఏప్రిల్ 11:—

బంగారు 100 తులములకు	తయారు	52-11-0
ఇందులో వాయిదా (డ్యూటీతో)		52 8-0
అదనపు వాయిదా	,,	52.6-0
వెండి తులాల బంగారు తయారు	రు 1-కి	37-0-9
వెండిలో వాయిదా (డ్యూటీతో)		37-1-6
అదనపు వాయిదా		37.2 0
పవర్సు	1-కి	28-11-0

(రూటరు) లండను, ఏప్రిల్ 11:—

	కడపటిధర	నేటిధర
గెడి పోజరు	20/-	20/-
వాయిదా	19-11/16	19-11/16
హాన్సుబార్ బంగారు పౌ.	7 8/6	7 8-6

వెండి సెనగలు

చెన్నపురి, ఏప్రిల్ 12.

కోరమాండెల్ మెషిన్ పప్పు ఫ్రెంచి	25-0-0
,, క్రొత్తది మెషిన్	
వీరు సెనగసూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి) ఎక్సుపెల్లర్	
బ్రాడ్డుబూరు రెడి	42 8-0 42-12-0
కర్నూలు రెడి రు.	42-8-0 42-12-0
టి. జెలీ ఆయిల్ (బరంగల్) టిన్	5 0-0
వేరుశనగసూనె కొండి కొబ్బరకము 500 పౌనులు గలది వెల	
కొచ్చిలో	53-0-0
కుప్పుబనూనె (89½ పౌనుల డబ్బాలు గల డబ్బా) బరంగల్ రకము స్టాకులేదు	
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు	
పర్ ఇంపీరియల్ కొండి 500 పౌనులు గలది	55-0-0

(రూటరు) లండను, ఏప్రిల్ 11:—

బోర్డుమాండెల్ తీరపు	కడపటిధర	నేటిధర
వేరుసెనగ టన్ను 1	
10-6-3	మే	10-6-3
విక్రేతలు		విక్రేతలు
10-7-6	జూన్	10-7-5
విక్రేతలు		విక్రేతలు

చక్కెర ధరలు

చెన్నపురి, ఏప్రిల్ 12:—

చక్కెర (2 పౌండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
స్వదేశీ కృష్ణబెల్ పంచదార	30-4-9
జావా రెడి	33-6-9
ప్యారిస్ "యస్" షుగర్ బస్తా	30 4-9
బెంగాలు ఇండియన్ షుగర్	స్టాకులేదు
రీఫైండు బ్రిటిష్ చక్కెర	30 8-9

విదేశదరలు

(రూటర్ ప్రత్యేక స్వీస్)

లండను స్టాక్ మారకము

లండను, ఏప్రిల్ 11:—

	కడపటిధర	నేటిధర
కాలాయిపత్రములు 3½% పా	69/-	69/-
కన్సోల్సు 2½% పా	67⅜	65⅜
స్వర్ణ మదలోను 3½% 1961	94⅛	93⅛
యుద్ధపత్రములు 3½ 1952 పా	95⅜	94⅜
ఫంచిందులోన్ 4% 1960/90	105½	104½
బ్యాంకు బాండ్లు 4% పా	104⅞	104/-
గార్డన్ బ్యాంకు ఐ ఎ అండ్ డి.	8⅛	8/-
తూసరస్ బ్యాంకు పా	5½	5½
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు పా	83/-	82½
చినువల్ బ్యాంకు ఆఫ్ ఇండియా పా	29⅛	29⅛

లండను మారకము

లండను, ఏప్రిల్ 11:—

తెంలేమీద	కడపటిధర	నేటిధర
లండను - న్యూయార్కు	4.68.13	4.68.13
లండను - ప్యారిసుకు	176.79	176.78
,, బెర్లినుకు	11.64	11.67
,, మాడ్రిడ్	42.25	42.25
,, మాంట్రియల్	4.70-3/16	4.71-1/16
,, ఆమ్స్టర్‌డామ్	8.81-3/4	8.82-1/8
,, బ్రుస్సెల్సుకు	27.82-1/4	27.82¼
,, మిలాన్	89.02	89.02
,, జరగాసు	20.86¾	20.87⅝
,, బొంబాయి (కొ)	1/5.59/64	1/5-15/16
,, కొలంబోకి	1/5-61/64	1/5 61/64
,, హాంగాయి (కొ)	0/8⅛	0/8⅛
,, హాంగాయికి (అ)	0/8-3/8	0/8-3/8

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, ఏప్రిల్ 11.

		నిన్నటిధర	నేటిధర
ఏప్రిల్	,,	4 51	4.52
మే	,,	4 50	4 51
జూన్	,,	4.40	4 41
జూలై	,,	4.33	4 34
ఆగస్టు	,,	4.30	4.30
సెప్టెంబరు	,,	4 27	4.27
అక్టోబరు	,,	4 27	4 27
నవంబరు	,,	4.26	4 27
డిసెంబరు	,,	4.28	4.28
జనవరి	1940	4.29	4 29
ఫిబ్రవరి	,,	4 30	4 30
మార్చి	,,	4.32	4 32
ఏప్రిల్	,,	4.33	4.33
మే	,,	4.34	4.34
జూలై	,,	4.36	4.36
అక్టోబరు	,,	4.37	4.37
మధ్యరకము హోజరు		4.92	4 84

ముగింపుసమయమున ధరలు నిలకడగా నుండెను.

ఈజిప్టు దూది

లివర్‌పూల్, ఏప్రిల్ 11:—

సాకెల్లారిడిస్	నిన్నటిధర	నేటిధర
ఎఫ్. జి. ఎఫ్. హోజరు	6.53	6.48
(అప్పర్)		
మే ,,	5 40	5 44
జూలై ,,	5.43	5.46
సెప్టెంబరు ,,	5 43	5.46
అక్టోబరు ,,	5.45	5.49
నవంబరు ,,	5.43	5.47
జనవరి 1940	5.44	5.49
మార్చి ,,	5 47	5 52
ఎఫ్. జి. ఎఫ్. స్పాట్	5 63	5.56
(గీజ నెం 1)		
మే ,,	6.05	5 90
(గీజ నెం 2)		
మే ,,	6.32	6.37
జూలై ,,	6.40	6.44
సెప్టెంబరు ,,	6.40	6.44
అక్టోబరు ,,	6.48	6.52
నవంబరు ,,	6.48	6.52
జనవరి 1940	6 50	6.54
మార్చి ,,	6 50	6 54
ఎఫ్. జి. ఎఫ్.	6.53	6 48

మార్కెటు నిలకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఏప్రిల్ 11 —

	కడపటిధర	నేటిధర
మే	7.99	7.99
జూలై	7 80	7 76
అక్టోబరు	7.50	7.49
మధ్యరకము హోజరు	8 74½	8.74½

నామకము

అవిసెనూనె

లండను, ఏప్రిల్ 11

	కడపటిధర		నేటిధర
పొట్టుతీసినది లండను-బాంబే పైటు			
,,	24/-	ఏప్రిల్	24/1½
	విక్రేతలు		విక్రేతలు
,,	24/-	మే-ఆగస్టు	24/1½
	విక్రేతలు		విక్రేతలు

మార్కెటు నిలకడగా నున్నది.

లండను ధాన్యాదులు

(రూటరు) లండను, ఏప్రిల్ 11 —

ఓట్సు, రోలియా	కడపటి		నేటిధర
రేపటి డెలివరీ	11-7-6	ఏప్రిల్-మే	11 7-6
	విక్రేతలు		విక్రేతలు
ఆముదపుగింజలు బొంబాయి టన్ను			
	10 7 6	ఏప్రిల్-మే	10-7 6
	విక్రేతలు		విక్రేతలు
ప్రత్తిగింజలు			
అమెరికా నిల	5-7-6	ఏప్రిల్	5 5 0
	విక్రేతలు		చెల్లించినవి-విక్రేతలు

మదరాసు బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఏప్రిల్ 12 —

పవరను 1-కి (బోరుధర)		23-12-6
పవరను 1-కి (విల్లరధర)		23-12-9
మింటుబార్ గోల్డు తులము 1-కి	(వా)	37-1-0
,, ,,	(రెడి)	36-15-6
గోల్డుమూసా తులము 1-కి		36 8-0
వెండి ,,	(రెడి)	53-10-0
సీమవెండి తులము 100-కి	(వాయి)	52-8-0
వెండి తులము 1-కి		0-9-0

మద్రాసు మార్కెటు రిపోర్టు

(12-4-1939)

స్వదేశీ మిల్లుమూలు ధరలు

	రు. అ. పై
60 నెంబరు ఇండియా నూలు (5 పౌనుల కట్ట) మధుర మిల్లులు	రు. 6-9-0
60 నెంll నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్సు	4-13-0
40 ,, (5 పౌనులకట్ట) కోయంబత్తూరు మిల్సు	4-14-0
82 నెంll ఇండియన్ నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్సు	స్టాకులేదు
80 నెంll నూలు (5 పౌనులకట్ట) ,, మధుర మిల్సు	2-14-0
20 నెంll నూలు (10 పౌనులకట్ట) ,, మధుర మిల్సు	4-0-0
,, గోకాక్ మిల్సు	

ఇత్తడి రాగిరేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ "డిక్‌నూబ్"	173-0-0
ఎ. సి. సి.	172-0-0
రాగిరేకులు(బారువ)1-కి రు 20 × 30	226-0-0

లోహములు:—రపౌనులధ నిలుకడతో నున్నను స్థానిక మార్కెట్టు సరసమై యున్నది. మద్రాసులో యీచౌకనైఖరి కలుగుటకు కారణ మేమనగా బొంబాయినుండి తక్కువధరతో బంగారము దిగుమతియగునని నిరీక్షింపబడు చున్నది.

సిమెంటు ధరలు

గల్లుహోం ("చెయ్యి" బ్రాండు) పీపా 1-కి	9-2-0
,, 94 పౌను బస్తా 1-కి	2-4-0 2-6-0
చార్ మినార్ బ్రాండ్ షాహామాద్ సిమెంటు 112 పౌను బస్తా 1-కి	రు 2-2-0
"నీలగిరి" బ్రాండ్ కోయంబత్తూరు సిమెంటు మూట 112 పౌనులు	2-2-3

పదునుచేసిన తోళ్ల ధరలు

ఆవుతోలు (8-8½) ఆఫ్ కంట్రీ	రు.0-9-3 టు 0-9-6
పదునుచేసిన ఆవుతోలు ఆఫ్ కంట్రి (7-7½) ,,	రు 0-9-6 టు 0-9-9
,, (5½-5¾)	రు 0-10-9 టు 0-11-0
,, (8-8½)	రు 0-9-6 టు 0-9-9
పదునుచేసిన (5½-5¾)	రు 0-11-0 టు 0-11-9
బెజవాడ (7-7½)	రు 0-9-6 టు 0-9-9
గేదతోలు (10 పా 12)	రు 0-7-0 టు 0-7-3
(రకం) టు	0-8-9. లేలిక 0-9-6
గేదమూడతోలు	రు 0-10-6 టు 0-11-0
ఆవుదూడతోలు	రు 1-0-6 టు 1-2-0

పదునుచేసిన మేకచర్మములు

5½/6 ప్రైమాస్	రు 1-5-6 టు రు 1-7-3
ప్రైమ్స్ మెలురకము	రు 1-6-6 టు1-8-0
7/8 ప్రైమ్స్	రు 1-9-8 టు రు 1-10 2
9/10 ప్రైమ్స్	రు 1-10-8 లు టు రు 1-10-9

పదునుచేసిన గొర్రెచర్మములు

సూపర్ ప్రైమ్స్	రు 1-5-6 నుండి 1-7-6
మేలురకము	రు 1-4-6 నుండి 1-5-0
నెండిగల్ మీడియం	రు1-6-6 లు నుండి రు 1-7-0
రిజక్సు	రు 0-13-0 లు నుండి రు 1-0-0

శ్రీ కృష్ణరాజేంద్రమిల్లు నూలు ధరలు

మదరాసు, ఏప్రిల్ 12 —

నెం 12½	రు 10 రతులు	పె 1 కి రు.	3-6-0
20	10 రతులు	,,	4-0-0
30	10 రతులు	,,	5-2-0
40	10 రతులు	,,	6-0 0

విదేశమారకములు

లండన్, ఏప్రిల్ 11:—

నేడు మధ్యమమున ధరలు

న్యూయార్కు	4.68.13
ప్యారిస్	176.76
బర్లిన్	11.66½
మాడ్రిడ్	42.25 (విక్రేతలు)
ఆమ్‌స్టర్డాము	8.81-7/8
నెంకి	20-0/0 19-11/16
బంగారు	7-8-6
న్యూయార్కుదూది ప్రారంభధర	జూలై 7.78
లివర్పూలుదూది ముగింపుధర	,, 4.33

(రూటరు)

కొలంబోరబ్బరు

కొలంబో, ఏప్రిలు 11:—

నేటి మధ్యాహ్నము 2-15 గంటలకు రబ్బరు వెల యీ క్రింది విధముగా నుండెను.

చాప 40½	క్రేప్ 45 సెంట్లు.

బుధవారమునాటి ముగింపుధర.

చాప 41	క్రేప్ 45½ సెంట్లు

షేర్ మార్కెటు

హాంకాంగ్ డైలీ ప్రెస్ పిలగ్రా హాంగ్‌కాంగ్ స్టాటు మీ 13 హాంగ్‌కాంగ్‌లో పెల్మమల్లా రబ్బరు మీ 12

సింహళముపంటలు

కొబ్బెర బాయిల 1-కి రూ. 27/75 కొబ్బెర నూనె (యస్ ఓ. బి.) రు. 181/25. చేరము జరిగెను. (అ. ప్రె.)

మద్రాసుస్టీమరువార్తలు

మద్రాసు హార్బరులోని స్టీమర్లు

పేరు	నెర్లుస్థలము	బయలుదేరుతేది
		మార్చి
రాణి	(బొంబాయి)	-
పీటో	(కలకత్తా)	-
బాల్టోరా		-
ఎల్లెంగా	(రంగూను)	14
సిటి ఆఫ్ కారిన్సు	(రంగూను,కలకత్తా)	14

మదరాసుకు రానున్న స్టీమర్లు

		ఏప్రిలు
షిలాంగ్	(కలకత్తా)	14
కాంగెల్లా	(దక్షిణఆఫ్రికా)	15
రాజులా	(కలకత్తా)	15
మద్దాలూరు	(కలకత్తా)	15
ఇథియోపియా	(ట్రైయెస్టు)	16
జపాను	(కలకత్తా రంగూను)	17
తమగాపమారు	(జపాను)	
సుపోబ్రా	(మార్సెయిల్సు లండన్)	18
ముంద్రా	(ఆస్ట్రేలియా)	19

రైళ్ల రాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 7 10	ఉ. 7 45
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 7 45	రా. 6 5
పూరీ ప్యాసింజరు	రా. 7 30	ఉ. 11 0
కావలి ప్యాసింజరు	మ. 12 35	మ. 2 40
బొంబాయిమెయిలు	రా. 8 55	ఉ. 6 0
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 20	సా. 5 55
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9 25	సా. 3 40
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 45
రేణిగుంట ప్యాసింజరు	—	రా. 9 30
బెంగ్లూరు మెయిలు	రా. 9 30	ఉ. 6 15
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 20
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 30	రా. 8 15
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 30
తోలాల్పేట ప్యాసింజరు	మ. 12 55	మ. 2 0
కాట్పాడి ప్యాసింజరు	సా. 5 30	—
అర్కోణం ప్యాసింజరు	సా. 6 30	—

యస్. ఐ. రైల్వే (సెంట్రలు)

కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా. 7 16	ఉ. 8 35
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 6	ఉ. 7 30
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 15	ఉ. 6 35

యస్. ఐ. ఆర్. (ఎగ్మోరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా. 7 16	ఉ. 8 35
పెన్కోటాప్యాసింజరు	ఉ. 7 30	రా. 7 5
కడలూరు ప్యాసింజరు	మ. 3 40	ఉ. 11 5
తిరువేంద్రం ఫాll ప్యాll	రా. 9 40	ఉ. 6 0
తిరుచినాపల్లి పార్సలు	రా. 10 20	ఉ. 5 30

(కార్డులైను మీదుగ)

తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 20	ఉ. 7 15
ధనుష్కోటి ఫాll ప్యాll	ఉ. 11 35	మ. 2 50
,, (నెం 25) ,,	రా. 7 40	ఉ. 7 50

యస్. ఐ. రైల్వే (బీచిస్టేషను)

కంటీవరం ప్యాసింజరు	ఉ. 6 19	ఉ. 9 27
,, ,,	మ. 1 26	సా. 5 56
,, ,,	సా. 5 56	రా. 8 37

కలకత్తా-మేడ్రాసు రేటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఏప్రిల్ 6.—

నేడు దినము కలకత్తా స్టాకు ఎక్సుచేంజి మార్కెటు నందు జనసమ్మర్దము వాటాల ధరలు స్థిరముగ నుండెను. బొగ్గు వాటాల ధరలు వ్యాపారము మందముగ నుండెను. తేయాకు వాటాల వ్యాపారము అల్పముగ నుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు కొద్దిగ తగ్గెను.

ముగింపు ధరలు ఈ క్రింద వివరమున నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

	రూ. అ. పై.
3½% జి. పి.	98-7-0
2¾% బుణము 1949-52	97-8-0
3% బుణము 1951/54	99-0-0
3% కొత్తబుణము 1963-65	97-0-0
4% బుణము 1960-70	109-7-0
5% బుణము 1940-43	104-4-0
5% బుణము 1945-1955	113-6-0

బ్యాంకులు

ఇంపీరియల్ పూర్తిగా చెల్లింపబడ్డవి	1510-0-0
విజయ్	110-0-0

దూది వాటాలు

బెంగాల్ నాగపూర్	10-4-0
బోయర్ మిల్స్	64-8-0

బొగ్గుగనులవాటాలు

బెంగాల్	295-0-0
జారియా	10-6-0
నజీరా	7-10-0

నారమరలు

అగర్పరా	17-0-0
ఆల్బియన్స్	195-0-0
ఆక్లాండ్	178-0-0
బార్నాగూరు	1-[illegible]0-0
బెల్విడెర్	346-0-0
చాంపదానీ	155-0-0
క్లయివు	28-6-0
హుగ్లీ	16-8-0
గౌరీ	55-0-0
లారెన్స్	123-0-0
నేమనాలు	22-10-0
నార్త్‌బ్రూకు	126-0-0
న్యూ సెంట్రల్	13[illegible]-0-0
నడ్డియా	43-4-0
పెసిడెన్సీ	3-10-0

మిశ్రమములు

బ్యాంకు కార్పొరేషను	5 10 0
ఇండియన్ కాపర్	2-0-0
డాల్మియా సిమెంటు (ఆ)	9-0-0
డిటో (ప్రిఫర్డు)	91-0-0
జకార్తా ఎలెక్ట్రిక్	19-0-0
హుకుంచంద్ స్టీల్	6-12-0
డిటో డిఫర్డు	1-12 0
ఇండియన్ గాల్వనైజింగ	18-10-0
ఇండియన్ ఐరన్	27-8-0
స్టీల్ కార్పొరేషను ఆర్డినరీ	11-5-0
డిటో ప్రిఫరెన్సు	93-8-0
అపోసియేటెడ్ హోటలు	1-6-0
డిటో (ప్రి)	75-0-0
టి. ఎ. కార్పొరేషను	2-9-0
డిటో (ప్రి)	141-0-0
బ్లూమౌంట్ అండ్ కో	0-5-0
టెబుఘుర్ షుగరు	12-12-0
హనుమాయిన్ ఆస్తి (ప్రి)	0-8-0
ఇండియా జనరల్ నావిగేషను (ఆ)	94-0-0
డియోరియా (చక్కెర)	10-2-0

తేయాకులు

బన్మేటియ	11-8-0
కొడాల	13-0-0
న్యూదూయర్సు	817-0-0
తేజ్‌పూరు	5-4-0
తిలక	10-4-0

బారభాయింపంటలు

బొంబాయి, ఏప్రిల్ 11:—

గోధుమలు	(మే)	రూ. 2-3-6
అవిశెగింజలు	(మే)	5-3-8

లివర్పూలుదూది

బొంబాయి, ఏప్రిల్ 11:—

లివర్పూలు దూది ప్రారంభ ధరలు మే నెల తెలుపబడలేదు.

జూలై 4.33 అక్టోబరు 4.21

(అ. ప్రె.)

వింత ఉత్తరువు

కలకత్తా, ఏప్రిలు 8:—

బెంగాలు రాష్ట్రీయ రిక్షా సంఘము రాష్ట్రీయ సభల మహాసభను నేడిచట జరుగవలసియుండెను. ప్రభుత్వ అర్థికమంత్రియగు ఎస్. ఆర్. దాస్‌గారు ఈసభను ప్రారంభోత్సవ మొనర్చుట కంగీకరించిరి. కాని, రిక్షా సంఘము రాష్ట్రీయ కార్యకర్తలు ఎవరును ఈసభకు వెళ్లరాదని రిక్షా జనులకు ఉత్తరువు చేయుటచే మహాసభా సమావేశము నాయిగా చేయబడెను. (అ. ప్రె.)

అనంతపురం

జాతీయవారము

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, ఏప్రిలు 7:—

కాంగ్రెసు అధ్యక్షుడును, గాంధిగారును ఆదేశించిన మేరకు జాతీయవార ప్రారంభోత్సవసందర్భమున జిల్లా కాంగ్రెసుసంఘమువారు బ్యాంకు మైదానంలో బహిరంగసభ జరిపిరి. భగవత్ప్రార్థన, వందేమాతరం పాడినతర్వాత శ్రీ॥ హట్టి శంకరరావుగారు అధ్యక్షతవహింపగోర బడిరి. వారు, జాతీయవారము జరపడానికి కారణము జలియన్ వాలాబాగులో జరిగిన దురంతము లేనని యు, తత్ఫలితముగనే దేశములో స్వాతంత్ర్యవాంఛగల్గి అప్పటినుండి జాతీయత అనేకవిధములుగా విజృంభించుటచే ఏప్రిలు ఆరవతేదీ గణనకెక్కినదని చెప్పిరి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంయుక్త కార్యదర్శియగు శ్రీయుత యన్. సంజీవరెడ్డిగారును, శ్రీ. కల్లూరు సుబ్బరావు ఎం. ఎల్. ఏ గారును ఈ వార ప్రాముఖ్యమునుగురించి ప్రసంగించుచూ ఈవారమునకోజులైనను భారతీయులందరూ దేశసేవచేసి సంపూర్ణస్వాతంత్ర్యము అవతికాలములోనే సంపాదించుటకు దీక్షవహింపగోరిరి.

తర్వాత సుబ్బరావుగారు త్రిపురి కాంగ్రెసులో జరిగిన అహింసాతత్వ విజయమునుగురించి కొంచెం తెలియజేసిరి. బంగాలీసభ్యులు కొందరు తెలివిమాలి తెలియకనో సమావేశములో గానించిన అనర్థవాదానికి ఆగ్రహమునకు లక్షకు పైబడిన సదస్యులందరూ ఆందోళనపడక, అల్లరికి విరోధభావముగాని ఆక్రోశముగాని చూపక నిగ్రహముతో సహించుకొనియుండుట అహింసాతత్వం ప్రజలలో నాటుకొన్నందుకు రుజువు గలిగినది. ఆమహాత్ముని అహింసాసిద్ధాంతమే ముందు మనకు మార్గదర్శకమని చాటి చెప్పినదియే త్రిపురిలో జరిగిన ముఖ్యతీర్మానమని తెలియచేసిరి.

నిన్నటిదినము నుండలి కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలనుటచే జిల్లాలోని అన్నిప్రాంతాలనుండి కాంగ్రెసుసభ్యులును, అభిమానులును అనేకమంది సభకు వచ్చియుండిరి.

అమ్మకపుపన్నుకు ఆమోదము

జాతీయవార సందర్భమున నిన్న శంకరరావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ప్రభుత్వమువారు మద్యనిషేధమునకు పూనుకొనియుండుటకు హర్షించుచూ దానివలన కలుగు ఆర్థికనష్టము భర్తీచేయుటకును, ప్రజాసౌకర్యములు కల్గించుటకును ద్రవ్యోత్పత్తి కలుగచేయుటకు అనుసరించుచుండు పన్నులవిధానము ఒకరుగూడా భిన్నాభిప్రాయము వెలిబుచ్చక అంగీకరించిరి.

తొలుత శ్రీ యన్. సంజీవరెడ్డిగారు పన్నును బలపరచుచూ ప్రధాని రాజగోపాలాచార్యులు బీదలనుండి పన్నుభారము తగ్గించి భాగ్యవంతులనుండి వసూలుచేయుటకు ప్రయత్నించుచున్నారనియు, కోస్తా అంతటిలోను మద్యపానపు బాధచేతను పారద్రోలి ప్రజల ఆర్థికాభివృద్ధికి సహకారముగానుండు ఈపన్నులవిధానము ఎవరుగాని అడ్డుతగులవలసినవిషయము కాదనియు, తగినంత ఆర్థికోత్పత్తిగల్గిన రైతుల పన్నుభారము తగ్గింపుమని కోరుటకుగూడ అవకాశముండునని యు, ఈ పన్ను రైతులనుగాని, వర్తకులనుగాని యేయొక లెగనుమాత్రమే బాధించక ప్రజలందరును సమానముగ భరింపవలసినది గనుక ఇన్నాళ్లును వేనకవేలు లాభము గడించుచు పైసాయైన పన్ను చెల్లించక, కొయకష్టముచేసి కాసోరవో సంపాదించు రైతులు అధికభాగము అర్పించు చతురు వానముతో తమ సంరక్షణార్థి పౌరకార్యముల బడయుచుండు వర్తకవర్గమువారు దీనిని ప్రతిఘటించుటలో భాగ్యములేదనియు అందరును ఈపన్ను విధాన మామోదించి ప్రజలకు వివరింపవలెననియు కోరిరి.

ఈ పన్నువిషయమై వివరింపవలసినదిగా సభ్యులు కోరినందున శ్రీ కల్లూరు సుబ్బరావు ఎం. ఎల్. యే గారు ఇట్లనుపన్యసించిరి.

ఈ అమ్మకపుపన్నునుగురించి దేశంలో జరుగునందు ఆందోళన ముఖ్యముగా వర్తకులుచేయుచుండు అనర్థవాదము, ఈ పన్ను వారి ఆదాయమునుగాని వ్యాపారమునుగాని ఏవిధముగను బాధించదు. వస్తువులుకొను ప్రతియొకరూ చెల్లించవలసినది. పంటలూ, పరిశ్రమలూ, వ్యాపారము దేశములో యెక్కడైనా యెక్కడలాభం జొక్కడానికి రావడానికి అనుసరించిన విధాన మిది. ఇది భారతదేశములో క్రొత్తగా కనుపించినా నాగరక ప్రపంచంలో ప్రబలమైన ఆర్థికోత్పత్తి అవసరమైనపుడు విధింపబడుచు ఇప్పుడిటి సుమారు ఇరువది దేశములు అవసరవస్తువులపై 2నుండి 5% వరకును, విలాసవస్తువులపై 5 నుండి 15% వరకును విధింపబడుచున్నది. దేశీయపరిశ్రమలకూ, వ్యాపారములకూ అడ్డులేకుండా ఇతరదేశములతో వ్యాపారపోటీలతో క్రుంగిపోకుండ చేయుటకు పరిస్థితులలో పట్టాన్ని తీర్చి పెట్టుటకు ప్రతివారులకు యెక్కువ అవకాశ మివ్వబడినది. రైతాంగంనుండియే సుప్పాలికముల్పీపను పన్ను వసూలుచేసి పట్టణంలో వసించువారి భోగనిలాసములకు ఖర్చుచేయుట న్యాయముగాదు. వర్తకులు దానగర్మములకని వసూలుచేయు మొత్తముల మానుకొని సరకుపై రూపాయి కొకపైసా తీసికొనుచున్న సులభముగ చెల్లించవచ్చును. జనులందరూ దీనితత్వము గ్రహించి సంపూర్ణ ఆమోదము తెలుపవలెనని కోరుచున్నాను, అని తెల్పిరి. కాంగ్రెసువారు ప్రజాశ్రేయస్సులో పన్నులు విధించునని తెల్పియుండినవిషయ మిదే చెప్పిరి.

పిమ్మట శ్రీ పి. రామాచార్యులుగారుగూడ పైవాదమునే బలపరచుచూ ఈపన్నువిధానమును ఆమోదింపబడెను.

గన్నవరము

తెన్నిసుకోర్టు రేడియోయంత్రము ప్రారంభోత్సవము

(స్వకీయవిలేఖరి)

గన్నవరం, ఏప్రిలు 9:—

గన్నవరము గ్రామములో శ్రీ జాన్ కొరనేషన్ టవుక్‌హాలులో స్థాపించబడిన రేడియో యంత్రమును, పదవ టవుక్‌హాలుపై సంబంధించిన తెన్నిసుకోర్టు ప్రారంభోత్సవము జిల్లా చుట్టుపక్కల టవుక్‌హాలు కమిటీవారు పంపిన ఆహ్వానమునకు అంగీకరించి కృష్ణాజిల్లా కలెక్టరు టి. భాస్కరరావు నాయుడు ఐ. సి. యస్. గారును, వారి ధర్మపత్నిగారును, కృష్ణాజిల్లాబోర్డు ప్రెసిడెంటు, చల్లపల్లి సంస్థానాధీశులును, అయిన శ్రీ రాజా యార్లగడ్డ శివరామప్రసాదు బహద్దరు వారలును 8-4-39 తేది సాయంత్రము 6 గంటల ప్రాంతమున టవుక్‌హాలుకు దయచేసిరి. అనేకమంది గౌరవనీయులు హాజరైరి. సాయంత్రము 6½ గంటలకు అల్పాహారము జరిగిన పిమ్మట జిల్లాబోర్డు ప్రెసిడెంటువారును, జిల్లా కలెక్టరు దొరవారును తెన్నిసుకోర్టును ప్రారంభము చేసిరి. వ్యవధి లేకపోవుటచేత, తెన్నిసుకోర్టు ఆర్గనైజరు శ్రీ యడవల్లి రామమూర్తిగారును, జిల్లాకలెక్టరువారును 10 నిముషములసేపు తెన్నిసు ఆడిరి. తదుపరి జిల్లాకలెక్టరుగారు రేడియోయంత్రమును పాడించిరి. తదుపరి గ్రామస్థులును, టవుక్‌హాలు కమిటీవారలును, జిల్లాకలెక్టరు, బోర్డు ప్రెసిడెంటువార్లకు వినతి, స్వాగతపత్రములను సమర్పించిరి.

శ్రీ జిల్లాకలెక్టరుగారు స్వాగతపత్రములోగల యంశములన్నిటికిని తగురీతిని సమాధానము చెప్పెను, టవుక్‌హాలు మెంబర్లను ఎక్కువగా చేర్పించి వృద్ధిచేయవలసినదిగా హెచ్చరించిరి. గన్నవరం ప్రజలకు ఆధారభూతమయిన మంచి నీళ్ల చెర్వు (కోనాయి చెర్వు) మరమ్మత్తు చేయించుటలోను, బోర్డు హైస్కూలు విద్యార్థులకు కావలసిన వసతి సదుపాయములు ఏర్పాటు చేయించుటలోను తన శ్రద్ధ నుంచి, వాగ్దానమైనంతవరకు సహాయము చేయించెదనని జిల్లాబోర్డు ప్రసిడెంటుగారు చెప్పిరి. బోర్డు హైస్కూలు విద్యార్థులు తమయొక్క యిబ్బందులను గురించి వారి ధర్మకర్తలకును బోర్డువారికిని తెలుపుకొనకుండా జనవరి నెలలో విద్యార్థులు జద్దాచిన సమ్మెమునుగురించి విచారించుచు అందుకు తమ అసంతృప్తిని బోర్డు ప్రెసిడెంటుగారు తెలియచ్చిరి. గన్నవరంలో పంచాయితీబోర్డు నెలకొల్పుటను గురించి మాట్లాడుచు పంచాయితీబోర్డు ఏర్పాటు అయినతర్వాత కలిగే కష్టసుఖములను ప్రసిడెంటుగారు చక్కగా విమర్శించిరి.

పిమ్మట, టవుక్‌హాలుయొక్క అడిట్ రిపోర్టును, కార్యదర్శిగారైన జాస్తి తాతయ్యచౌదరిగారు చదివిరి. తదుపరి యీ గ్రామ బోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు జోసఫ్‌గారును, సుప్తాబావగారు శ్రీ శంకర వెంకటేశ్వరరావుగారును అభినందనలతోను రాత్రి 7½ గంటల ప్రాంతమున సమావేశమును ముగించిరి.

కొప్పరింపు

గన్నవరంగ్రామ సమీపమునుండి బుద్ధవరం, అజ్జంపూడిగ్రామములు కలవు. బుద్ధవరం వాస్తవ్యులు, గొర్రి వనీయులు భూస్వాములు అయిన శ్రీ గూడవల్లి లక్ష్మణరావుగారు, తమచే అజ్జంపూడి గ్రామములో పలురకముల ఫలభారితవృక్షములతో చేయబడిన 'ఆనందబాగు' అను తోటలో గ్రాత్తగా నిర్మించినగృహమందు తి 8-4-39 తేది రాత్రి 9 గంటల ప్రాంతమున కృష్ణాజిల్లా కలెక్టరు టి. భాస్కరరావు నాయుడు ఐ. సి. యస్. గారికిని, వారి ధర్మపత్నిగారికిని, కృష్ణాజిల్లాబోర్డు ప్రసిడెంటు చల్లపల్లి రాజావారైన శ్రీ రాజా యార్లగడ్డ శివరామప్రసాదుబహద్దరువారికిని విందు (డిన్నరు) గావించిరి. సదరు విందునకు ప్రధానులు వెయ్యిమంది విందునకు హాజరైరి.

"కాంగ్రెసుమంత్రులు అవలంబించిన క్రొత్త పన్నుల విధానమునకు ఈ సభవారు సంపూర్ణమోదముకనబరచుచు అమ్మకపుపన్నునుండి వచ్చు ఆదాయముతో మంత్రులు సాధ్యమైనంత త్వరలో రాష్ట్రమంతటను మద్యనిషేధము నమలులో నుంచవలయునని కోరుచున్నారు.

మండల యువజన సంఘము

మండల యువజనసంఘసమావేశము 6వ తేదీన శ్రీయుత యన్. శ్రీరాం, బి. యస్. సి గారి అధ్యక్షతను జరిగెను. సుమారు నూరుమంది సభ్యులు హాజరైరి. ఐ. పదాశివన్‌గారు సభ్యులందరినీ యెరుకపరచిరి. అనేకవిషయములు చర్చించి తీర్మానింపబడెను. ముఖ్యముగా మే నెలలో హిందూపురం పట్టణమున సమ్మర్ స్కూలు ప్రారంభించవలసినదిగను, అందుకు ఏర్పాట్లు చేయుటకు సన్మానసంఘము నేర్పాటుచేయుటకును ఒక ఉపసంఘం ఏర్పాటుచేసి 14వ తేదీ సమావేశమునట్లు తీర్మానము జరిగెను. పాఠశాలలో నేర్పవలసిన పాఠ్యక్రమము (సిలబస్) తయారుచేయుటకు శ్రీ కె. వి. రామకృష్ణారెడ్డి యం. ఏ. బి. యల్. విద్వాన్ విశ్వం మొదలగువారిని నియమించిరి. ప్రతిశాఖాకార్యదర్శులను కొంతధనము వితరణములు వసూలుచేయవలసినదిగా నియమించి వారినాకాశి కొన్నిరసీదుపుస్తకములను వైశాఖ యివ్వబడెను. ఉపన్యాసకుల జాబితా మొదలు ప్రచురింపబడును.

నంద్యాల

ఫెడరేషను గురించి ఉపన్యాసములు

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, ఏప్రిల్ 9:—

"ఫెడరేషను" అను నంశముపై పట్టణ కాంగ్రెసు సంఘ కుటుంబమువారు నిన్నటి సాయంత్రము చౌకు బజారు వద్దకొక బహిరంగసభ జరుగబడెను శ్రీయుత గుంటూరు అల్లయ్యశ్రేష్ఠి గారధ్యక్షత వహించిరి. శ్రీయుత బి. వెంకటరెడ్డి యం. యల్. ఏ. గారు ప్రసంగించెను, ప్రస్తుతము బ్రిటిషు సామ్రాజ్యగారులు భారతీయులపై అమలు జరుపుచున్న ఫెడరేషను, ఏ తీరున దేశానర్థదాయకమైనదియు, దేశశాస్త్ర శృంఖలములను సుస్థిరపొనర్చునదియు వివరించిరి. కాంగ్రెసు మంత్రివర్గములు జేయుచున్న దేశసేవైక కార్యములను, అమ్మకపు పన్నును విశదీకరించిరి. ఉపన్యాస మనంతరమున, డాక్టరి. బోధునందు పైకోకమునకెక్కి, తాము దీర్ఘోపన్యాసమును కాంగ్రెసు వారు చేసిన పనులకు మేలుజేయుచుండు నట్లనుపించుచు లేదనియు, నంద్యాల చెరువులందు, కాలువలు పారకము ఆగిపోవుటనే, ఆయకట్టు రైతులు మిక్కిలి యిబ్బంది పడుచుండిరనియు, పైర్లు బొందుబోవుచున్నవనియు, కాంగ్రెసువారు మాత్రము ఉట్టి సభలు దప్ప వారి విషయమున శ్రద్ధగొని ఏమాత్రమును సహాయపడుటలేదని నిందించిరి. శ్రీయుత బి. వెంకటరెడ్డిగారును, పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత కొదరబాబ్, నర్సింగరావుగారును అంశముల కుచితరీతి సమాధానమొసంగిరి. కామ్రేడ్ ఆర్. బలరాంసింగ్ గారు, ఆ విషయమై మాట్లాడెను, ప్రస్తుతపు కొనుగు నీటి యిబ్బందికి స్థానిక మునిసిపల్ కమీషనరగు యొక్కయు, చైర్మన్ గారి యొక్కయు అశ్రద్ధయే కారణము లనియు, మునిసిపాలిటీయందు కాంగ్రెసు పక్షమే అధికారము నందుండెను, యీ తీరున జరుగుటను విమర్శించిరి.

సభా ప్రారంభమునకు పూర్వమే పుష్పవనము పురముఖ్యులకులనుండా జరిగెను.

చోరీ గురించి అరెస్టులు

మూడు క్రిందట పుసులూరు గ్రామములో జరిగిన దొంగతనము 8,000 రూపాయల విలువగల బంగారు నగలు మున్నగు ఆస్తి కర్ణఘోరీ సందర్భమున చోరీ వివరములు యింకనరుకుండే ఆంధ్ర పత్రిక యందు ప్రకటింపబడినవి. నంద్యాల పోలీసు సర్కిల్ యిన్స్పెక్టరగు శ్రీ యస్. ఆర్. పిళ్లగారును, వారి క్రింద నుండు పోలీసు సబ్ యిన్స్పెక్టర్లును, దర్యాప్తు గావించి, యిప్పటికి దొంగతనము 3,000 విలువగల దొంగిలింపబడిన ఆస్తిని రాబట్టియున్నారు. రూపనూరు సమీపమున బల్లపూరు గ్రామ వాస్తవ్యులగు శ్రీ తిమ్మారెడ్డిగారిని, తోగర్చేటి బుద్దులేటి అను వారిని అరెస్టుజేసి, నంద్యాల సబ్ జైలులో రిమాండునందుంచి యున్నారు. యింకను కొందరు సహకారులైనట్లు యున్నట్టులను, వారిని బట్టుటకై ప్రయత్నములు జరుగుచున్నట్టులను తెలియనగు దున్నది.

తాయి దెబ్బవల్ల మరణము

యిచ్చటికి సమీపమున నుండు హ్యాంగ్రామునందలి కల్లు దుకాణమునందు, యిబ్రాహీం అను వెంకటమ్మతో, ముచ్చెల నాగప్పయను ఆ గ్రామ వాస్తవ్యుడే యనుయొక జట్కాబండి వాడు సురపానం సాయంత్రము కలసియుండి, ఆమెకు, ఒక తాయి గాని విసరెనేమి, అది ఆమెకు దుడుకు ప్రక్కనే కిల్లు ప్రాంతమునకు తగులియున్నదా? ఏమవునో? వచ్చెననియు, ఆ దెబ్బచే వెంటనే అతడు మరణించినట్టులను దెలియుచున్నది. ఆ విషయము తెలిసిన వెంటనే నంద్యాల పోలీసు సర్కిల్ యిన్స్పెక్టరు గారచ్చటికి వెళ్లి విచారించి, ముచ్చెల నాగప్పను అరెస్టుగావించి యున్నారు.

పార్వతి పరదేవతా ప్రతిష్ఠ

గత మాసము 30-వ తేదినుండి 6-వ తేదివరకును శ్రీ పార్వతి పరదేవతా ప్రతిష్ఠా మహోత్సవము, శివసప్తాహము మహోత్సవము క్షేత్రమున అత్యంతవైభవముగా జరుపబడెను. ప్రతిష్ఠా మహోత్సవమును శ్రీ శృంగేరి మఠకళ్యాణానంద భారతీస్వాములవారు జరిపించిరి.

ఆ సందర్భమున అచట పెక్కుచేలనుండి జనులకు అన్నదానమును గావించిరి. భక్తులెల్లరును సర్వవిధముల అందులకు తోడ్పడిరి. క్షేత్ర ధర్మకర్తగారగు శ్రీ భైరవజోస్యుల మహానందయ్యగారును, శ్రీ యం. వి. స్వామిగారును మిక్కిలి కృషి సల్పిరి.

కైకలూరు గ్రామరైతు సంఘము

కైకలూరు, ఏప్రిలు 10:—

కైకలూరు గ్రామరైతు సంఘమునకు అధ్యక్షులు ఖాదర్ గారు అగ్రస్థులుగను, లక్కింశెట్టి రామయ్యశెట్టిగారు, ఉపాధ్యక్షులుగను, మహమ్మద్ గాలిబ్‌గారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. (ఇ. వి.)

గుడివాడసభ

గుడివాడ, ఏప్రిల్ 10:—

ఆకెళ్ల వెంకటప్పయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు కౌశిపట్నం వ్యవహారాలనుగురించి ఉపన్యసించిరి. పోలీసువారి అత్యాచారములను ఖండించుచు తీర్మానింపబడెను. (ఇ. వి.)

శ్రీహరికథాగానము

మదరాసు, ఏప్రిల్ 12:—

10-4-39 తేదీ సాయంకాలము మ॥రా॥శ్రీ మంత్రిప్రగడ నరసింహంపంతులు గారింట్లో, విజయనగరాస్థానపండితులు, హరికథా పితామహులునగు బ్రహ్మశ్రీ శ్రీమద్భాగవతుల నారాయణదాసుగారిచే శ్రీరుక్మిణీ కల్యాణము నృత్య, గీత, వాద్యములతో హరికథాగానము గావింపబడినది. ప్రముఖులు శ్రీ ఎలను సాంబమూర్తిగారు, యస్. అండ్. పేడీ సుబ్బారెడ్డి సుబ్బారావుగార్లు, యస్. సూర్యా వెంకటరెడ్డి నాయుడు డిగారు, యస్. పేపా బాపేశంగారు, యస్. అల్లా కృష్ణస్వామి అయ్యగారు, ఆనరబుల్, జస్టిస్, బి. సోమయ్యగారు, మదరాసు మేయర్, కె. వెంకటస్వామి నాయుడుగారు, దివాన్ బహద్దూర్, ఆర్. వి. కృష్ణ అయ్యరుగారు, దివాన్ బహద్దూరు పంతి శ్రీహరిరావు నాయుడుగారు మున్నగువారు విచ్చేసిరి. శ్రీదాసుగారి నిగుపహావ సంగీత సాహిత్యముల నందరు మిక్కిలి కొనియాడిరి. శ్రీనరసింహంపంతులుగారు శ్రీదాసుగారి యొక్క ప్రతిభను కొనియాడుచు సంగీత, సాహిత్యములనుండెట్టి సామర్థ్యముగల వారాంధ్ర దేశమున నిదివరలో జరింపలేదు, దీనముండు జరింపబోరని సుకవి శ్రీదాసుగారికిచ్చిచీనాంబరములతో గూడిన యుచిత సన్మానము జేసిరి. నరసింహము పంతులుగారిని శ్లాఘించుచు మూడు పద్యములను శ్రీదాసుగారు ఆశువుగా చెప్పిరి.

(ఇ. వి.)

అన్నిటికిన్నా ప్రథమచికిత్స

ప్రమాదము కలిగినప్పుడెల్ల వైద్యుడు వెంటనుండుట తటస్థించదు. ఇంటిలో చిన్నచిన్న ప్రమాదములు జరగుట సహజమే గదా. క్రేళ్లు జారికొనిపోవుట, చిన్నపిల్లలకు తరుచు మోకాళ్లపై దెబ్బలు తగులుట సామాన్యముగా ప్రతియింట నిత్యకృత్యములగు జరగుచున్న విషయమని యెల్లరకు తెలియనే యున్నది. అట్టి ప్రమాదములు జరిగినప్పుడు ఉపశీర్షంచినవెంట ఒకప్పుడు గాయముపడినచోట విపరీతముగా యేర్పడవచ్చును. అందువలే గాయములకు గాని, యెదుగు దెబ్బలకు గాని ప్రథమ చికిత్స యొనర్చుట కడుఅవసరము ప్రథమచికిత్సకొరకు ఒక చిన్నపెట్టెను యేర్పాటుచేసికొని దానిలో 1 అంగుళములు వెడల్పుకలిగిన 3 బ్యాండేజీలు, 2 అంగుళములు వెడల్పుకలిగిన 3 బ్యాండేజీలు, ఒక ప్యాకెటు లింటు, బోరిక్ లింటు, తెలుపు మూది, బోరిక్ ఆయింటుమెంటు, కత్తెర, సేఫ్టీ పిన్నులు, డెట్టాల్ బుడ్డి, యూస్పిరిన్, త్వరలో అయోడిన్ తెప్పు, ఒక చిన్న పుస్తకము మున్నగు వాటిని అమర్చుకొనుట కడు శ్రేయస్కరము. ప్రథమచికిత్సకొరకు పైవస్తువులు ఇమిడియున్న ఒక చిన్నపెట్టెను యావన్మంది యెల్లప్పుడు వెంట నుంచుకొనినచో ప్రమాదములవలన అంతగా కష్టము, అపాయము కలుగదు. ఈ విషయమును సూచింపబడినది.

వేసవి కాలము వచ్చినది!

ఐస్ క్రీం పుచ్చుకొను కాలమిదియే!

కాని వీధులలో తీసికొనివచ్చి అమ్ము ఐస్‌క్రీం చెడ్డదియు, పరిశుద్ధము కానిదియు నైయుండును.

స్వీడనులో చేయబడిన

ఈ "రిలయన్స్"

—మెషీన్ ఒక దానిని కొని మీ యింట్లో ఉంచుకొనుడు.

నలచినపుడు ½ పౌండు మొదలు 10 పర్యంతము శ్రేష్ఠమైన ఐస్‌క్రీం తయారు చేసికొనవచ్చును.

ఈ మెషీనువల్ల తయారుచేయబడిన ఐస్‌క్రీం మిక్కిలి శుభ్రముగను, మృదువుగను, కొరుపుకలియనిదిగను, శుద్ధమైనదిగను నుండును.

మిక్కిలి సులభముగ చేయవచ్చును.

ఈ మెషీను దీర్ఘకాలం పనిచేయగలదు. దీనియందు చెడిపోవునట్టి సామాను లేమియు లేవు. ఐస్‌క్రీం చేసిన పిదప ఈ మిషనును కడిగి శుభ్రముచేసి యుంచుకొనవలెను.

వెల మున్నగు వివరములకు వెంటనే వ్రాయుడు.

కె. ఎస్. పి వ్‌జి అండ్ కంపెనీ, బ్రాడ్వే - మద్రాసు.

కట్టిన పండ్లు మురికిగా ఉంటే వాటిలో క్రిములు చేరవచ్చును

దంతవైద్యుడు చెముదంరములను లాగి క్రొత్తపండ్లను ఇచ్చియున్నాడు. అశ్రద్ధగా ఉండవద్దు. కట్టించుకొన్న పండ్లు మురికిగా ఉంటే అనేకరకముల క్రిములు అచ్చట చేరుచుండును. బ్రష్‌తో తోమితే క్రిములు మరణింపవు. 'స్టెరడెంటు' కట్టినపండ్లను బాగుగ శుభ్రపరచునని 10,000 మందికిపైగా దంతవైద్యులు కొనియాడిరి. వానినే వాడుడు.

కొంచెము 'స్టెరడెంటు' పొడిని వెచ్చని నీటిలో వేసి, కట్టిన పండ్లను 20 నిమిషములు రాత్రి దానిలో నుంచుము. ఉదయం వాటిని కడుగుము. అవి పరిశుభ్రముగా నుండును. క్రిములుండవు.

'స్టెరడెంటు' మరకలను పోగొట్టును. పుగాకు మరకలు, తెమల పాకు మరకలు పోవును. కట్టించుకొనిన పండ్లను అవి చెడుపుచేయదు. ఒక రాత్రి దానిని వాడిచూడుము.

ఇంగ్లండులో చేయబడినది.

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్,
21-1 బెల్లా రోడ్, కలకత్తా.

Steradent
REGD

కట్టుడుపండ్లను పరిశుభ్రపరచును.

Advertise in Andhra Patrika,
The Premier Telugu Daily,
& increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ ఏప్రిల్ తేది 12 బుధవారము

ఒరిజినల్ గుజరాత్ 101 వాషింగ్ సబ్బు

కాళీపట్నం సత్యాగ్రహులకు నెల్లూరిలో స్వాగతం

డా॥ పట్టాభిగారికి అన్నపూర్ణయ్యగారి జవాబు

జైలులో స్త్రీ ఖైదీలను హింసించుట

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, ఏప్రిలు 11:—

నేడు 11-4-39 మధ్యాహ్నము - నెల్లూరు జైలు నుండి విడుదలయిన స్త్రీ కాళీపట్నం సత్యాగ్రహులు వచ్చి వీరివెంబడి పాలుతాను కూనలుకూడా యుండిరి. వీరితోకూడ శ్రీ అల్లూరి సత్యనారాయణగారువచ్చిరి. వీరందరును నెల్లూరుజిల్లా కాంగ్రెసుఆఫీసులో విడిసిరి. గూడూరులో వీరిని శ్రీ మద్దురి అన్నపూర్ణయ్యగారు కలుసుకొనిరి.

నేటిసాయంకాలము తిప్పరాజువారి పత్రికు వద్ద శ్రీ నాగసూరి వీరభాధువయ్యగారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగినది. ఆ సభకు సుమారు (1000) వేయిమంది పౌరులు వచ్చిరి.

టౌనుకాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముతరాజు గోపాలరావుగారు కాళీపట్నం సత్యాగ్రహులను కొనియాడి వారికి స్వాగతము యిచ్చిరి.

మద్దురి అన్నపూర్ణయ్యగారు కాళీపట్నం కథఅంతా స్పష్టంగా వినిపించి - భూదాన్యోద్యమములను విషయములను ముచ్చటించగూడదనిరి.

రినిన్యాయ మంత్రి ప్రకాశంగారు లాఠీచార్జి జరిగిన వెంటనే కాళీపట్నంవెళ్లి అన్ని విషయములను స్వయంగా విచారించి పోలీసులపైచూపిన శ్రద్ధ సానుభూతులను వారాలాశ్లాఘించిరి. దేశంలో జరిగిన ఆందోళనకు ఫలితంగాను, రినిన్యాయమంత్రిగారి ప్రత్యేకశ్రద్ధవలనను కాళీపట్నం ఖైదీలు విడుదలయినారనియు, పెండింగుకేసులు రద్దుచేయబడెననియు చెప్పిరి. అందులకు కాంగ్రెసు ప్రభుత్వం వారి నిహృదయపూర్వకముగా అభినందించిన్నది. కాని ప్రభుత్వమంతటితో ఊరుకొనకూడదనియు, అమానుషమైన లాఠీచార్జీకిని, జాలీయజందాకు జరిగిన అవమానమునకును బాధ్యులైన ఉద్యోగస్థులపై తగుచర్య తీసికోవలెనని కూడ హెచ్చరించిరి చిట్టివలస కాల్పులు, కాళీపట్నం లాఠీచార్జి, కాకినాడ కార్మికులపై 4 వ తేదీని జరిగిన లాఠీచార్జి యీ మూడును రెండు మాసాల స్వల్పకాలంలో జరుగుటవల్ల పైన కాంగ్రెసు గవర్నమెంటుపై లక్ష్యంలేకుండా పోలీసులెట్లు జంకు గొంకు లేకుండా నిర్భయంగా స్త్రీలపై పైశాచికము లాఠీచార్జి చేయుచున్నారో విచారించి అట్టి విపరీత మానసికతత్వమును పోలీసులలో నశింపజేసినకాని లాభము లేదనియు నుడివిరి.

పట్టాభిగారికి జవాబు

ఉపన్యాసానంతరము సభలో నొకరు యీ క్రిందివిధంగా ప్రశ్నించిరి. ప్రశ్న:- పట్టాభిగారు ఏలూరులో కాళీపట్నం విషయంలో యిచ్చిన ఉపన్యాసాన్ని చదివినారా? అందు మీ మీద చేసిన ఆరోపణలకు యేమి జవాబుచెప్పెదరు.

అన్నపూర్ణయ్యగారి జవాబు:- నేనీవిషయములో నేను వివాదంలోదిగుటకిష్టంలేక ఊరకుంటిని, అసలు లాఠీచార్జీ జరుగలేదనియు, బెబ్బలు అసలే లేవనియు కలెక్టరుగారు పత్రికలలో స్టేటుమెంటుయిచ్చగా దానిని పూర్ణతగల రాష్ట్రకాంగ్రెసుసంఘంవారుగాని, జిల్లా కాంగ్రెసుసంఘంవారుగాని స్వయంగావిచారణ చేసి ఖండించనప్పుడు, నేను కాళీపట్నంవెళ్లి స్వయంగా విషయంతెలుసుకొని సత్యమును వెల్లడించుచూ కలెక్టరుకిపోర్టులోని అసత్యములను ఖండించుచు స్టేటుమెంటునిచ్చితినేకాని వివాదములలోకిదిగలేదు. కాని కడుగ్యూనికి కాలుగువ్వుచు శ్రీపట్టాభిగారే రాష్ట్రకాంగ్రెసు వర్కింగుకమిటీకి తీర్మానంయిందుచూ పైదులకు సహాయంచేసినవారిపై "లాఠీచార్జువిధించి" రనియు వ్రాయించినందాయిపోరవలసెనని తీర్మానించిరి నిజము అస్వస్థుడవిధేక ఆ అపరిచితతీర్మానానికి సంతకమిట్టితిని. పట్టాభిగారు "లాఠీచార్జీ జరుగలేదని స్టేటుమెంటు నిచ్చి తమమాటపై సత్యగ్రహులు నిచ్చి తమ రాకకు ఎదురుచూస్తున్నామని పైదుల ప్రతినిధులు తమకు తంతి పంపినను మొంటవరకు కాళీపట్నం వెళ్లనంటూ శ్రీ పట్టాభిగారే మనమధ్యనే యివ్వవలసి యుండునని యును నేను జెప్పితిని. దీనికే పట్టాభిగారు "లాఠీచార్జు రుష్యుట" అనినారు అదివారంకోరు వ్యక్తిమాత్రము. "అర్థరాత్రిలో సంగతేటుగా" వెళ్లెను. పట్టాభిగారని నేను వ్రాసినట్లు శ్రీ పట్టాభిగారు అన్నారు. ఇది కేవలము అసత్యము. నేనెక్కడా నా స్టేటుమెంటులు అట్టి మాటలను అనలేదు. మళ్ళీ ఒకసారి నా స్టేటుమెంటు చదువుకొంటే పట్టాభిగారికే యీ సంగతి బోధపడుతుంది. కి. ఐ. డి. రిపోర్టులను ఆధారం చేసుకొని గాంధీగారికి పట్టాభిగారు రిపోర్టు చేశారని నేను వ్రాసినట్లు శ్రీ పట్టాభిగారు అనుకున్నారు. అది నా స్టేటుమెంటులో యెక్కడాలేదు. కోర్టులో కేసుల్ప్రసంగాల కొక వ్యక్తికి శిక్ష వేయడానికి ముందు పోలీసు రిపోర్టుల్లు ప్రమాణం చేసి ఉపన్యాసాలకు సరియైన సాక్ష్యాలు వేయ్యాలి. అట్టి సందర్భంలో సోషలిస్టుల ఉపన్యాసాలను కేవలం వినికిడి మాటలను నమ్మి, దౌర్జన్యపూరితములని గాంధీగారికి రిపోర్టు చేయుట తప్పు అని క్రొత్త మేనేజరుకు వ్రాశాను. సంగతి సందర్భాలు ఇట్లుంటే నా స్టేటుమెంటులోని విషయాలను నాపై ఆరోపించి నాపై "రాళ్ళురువ్వుట" పట్టాభిగారివంటి భాగ్యతగల నాయకునికి కూడనిపని యని ప్రచారంగా మనవి చేయుచున్నాను. ఇంతకూ పట్టాభిగారు కాళీపట్నం వెళ్లక పోవడానికి కారణం మాత్రం చెప్పలేక పోయినారు. పైగా వాదాన్ని విడిచిపెట్టి ఆత్మస్తుతికి పరనిందకు పాల్పడ్డారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణగారు కాళీపట్నం చరిత్ర తెలిపి, యీ వూరుకు యీనాడు వచ్చిన స్త్రీల నందరిని ఆశేసినెలల చూపుకు శిక్షపేసి జెయిలుకు పంపినారు. కాంగ్రెసు గవర్నమెంటు న్యాయము తెలుసుకొని వారినందరిని విడుచుట లేదినారు. వారిని వెంట వెట్టుకొని వచ్చుటకు నేను వెల్లూరి వెళ్లివచ్చినాను. వారి నందరిని జెయిలులో చాలాఘోరముగ హింసించినారు. మోసాలు లేని బగుళులు మోయించినారు. ఒక స్త్రీకి విపరీతమైన బరువెత్తుటవలన ఆమె నేలపై పాలుబుచే కంటికి తీవ్రగాయము తగిలినది. నేటికిని అది పుండుగానే యున్నది. మరొక వృద్ధ స్త్రీకి బియ్యపు బస్తా మోయించుటవల్ల మూలి ఒక యినుపకమ్మపై బడగా గజ్జయునకు పెద్ద గాయము తగిలినది. ఆమె నిన్నటివరకును జెయిలు ఆస్పిటల్లోనే పడియున్నది. ఆగాయము యిప్పటికిని చీము కారుచునే యున్నది. మొత్తం మీద స్త్రీ లందరును ఏకోదిగముగా హింసింపబడిరి. కాంగ్రెసు గవర్నమెంటు సహాయముతో యీ ఘోరములు జరుగుచుండుట శోచనీయము. పోలీసు, జెయిలు, మొదలగు ఏ శాఖలోను కూడ యింతవరకు మార్పు కలుగక పోవుటచేత మన కాంగ్రెసు మంత్రులు తమ క్రింది అధికారుల నడవడికను సమర్థించు చుండుటయే తీవ్రతకు కారణముగా తోచుచున్నది. అంతే కాక మనమంత్రులు కొందరు యూనియన్ జాక్ క్రింద కూడుకొని పనులు చేయుటకూడ కాంగ్రెస్ గౌరవప్రతిష్ఠలకు భంగకరము. కొలది కాలములోతిరిగి స్వాతంత్ర్యదినము ధీకరణమునకు ప్రారంభము కానున్న స్థితిలో మనమంత్రులు మరింత జాగరూకులై మెలగవలసి వచ్చు హానికలదు. గిరన్నగ్లసున్న ప్రత్యేకాధికారాలను వారు ఎదుర్కొనవలసివచ్చు మనమంత్రులకు ప్రజాభిప్రాయమే శరణ్యమని గుర్తెరుగవలెను. ప్రత్యక్ష పోరాటముద్వారానే సంపూర్ణ స్వాతంత్ర్యము సాధించవలసుటే మానవీకప్రవృత్తిరీ మనమంత్రులు మరువకుండునట్లు చేయగలదు కృషిసలుపవలెను. అన్నింటికి వర్గసంఘముల నిర్మాణము, కాంగ్రెసు సంఘములను స్వాతంత్ర్య పోరాటమునకు, బలపరుచుట, యీ వాటినుండియే జరుగవలెను. మీ పురవాసులందరు, యీ విధముగా కాళీపట్టణపు ఖైదీలను సన్మానించినందులకు మిమ్ము నేను హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను" అనిపల్కిరి.

భారత కాంగ్రెసు సంఘ సభకు యేర్పాట్లు

భారత సోషలిస్టుపార్టీ సభనుకూడా జరపదలచుట

కలకత్తా, ఏప్రిల్ 11:—

ఈనెలలో కలకత్తాలో భారత కాంగ్రెసు సంఘసభ జరుగుచున్నది. దీనికిసంబంధించిన ముఖ్య విషయాలను గురించి బోసుగారితో మాట్లాడడానికి యీవారాంతమున్న భారత కాంగ్రెసు కోశాధ్యక్షుడు నరసింహంగారు అలహాబాదునుంచి ఝూరియాకు వచ్చారు. బోసుగారితో మాట్లాడి యీవారాంతం సాయంకాలమే మళ్లీ అలహాబాదు వెళ్లారని ఝూరియానుంచి వార్త వచ్చింది.

"కలకత్తాలో యీనెలలో భారతకాంగ్రెసు సంఘసభ జరిగినపుడు భారతకాంగ్రెసుసోషలిస్టు పార్టీసభనుకూడా జరపవలెను. త్రిపురీకాంగ్రెసు మహాసభలో సోషలిస్టుసభ్యులు పంతుగారితీర్మానమునుగురించి అనుకూలముగానుప్రతికూలంగాను కూడా వోటు చేయ గూడదు - అని సోషలిస్టు పార్టీ కార్యదర్శి చేసిన నిర్ణయమునకు మే మెంతమాత్రము అంగీకరింపజాలము. కార్యదర్శి యీలాగు నిర్ణయించడం వల్ల కాంగ్రెసులోనూ, సోషలిస్టు పార్టీలోను వికసుత్వానికి భంగం కలిగింది" అని నాకహాలీ నుంచి అయిదుగురు సభ్యులు ప్రకటించారు.

(అ. ప్రె.)

పాలకొల్లుపట్టణ కాంగ్రెసు సంఘము

పాలకొల్లు, ఏప్రిలు 10:—

పై సంఘకార్య నిర్వాహకవర్గ ఎన్నికలు ఈ 16 తేదిన జరుగును. (స్వ. వి.)

డాక్టరు పట్టాభిగారి ఆరోపణలు

కొ. సత్యనారాయణమూర్తిగారి సమాధానము

తెణుకు, ఏప్రిలు-10:—

ఆం. రా. రైతు సంఘాధ్యక్షులు కొ. మాజీ శాసనసభ్యులు సత్యనారాయణమూర్తిగారు రిట్లువ్రాయుచున్నారు:—

ఆం. రా. కాంగ్రెసు సంఘాధ్యక్షులైన డా॥ పట్టాభి సీతారామయ్యగారు యీ నెల 7 వ తారీఖు సాయంకాలము ఏలూరు నందు యిచ్చిన ఉపన్యాసములో కాళీపట్టణ వ్యవహారములగురించి యిచ్చిన ఉపన్యాసభాగమును 10 వ తేదీ ఆంధ్ర పత్రికలో చూచితిని. ఆ వుపన్యాసభాగము ఆశ్చర్యము, విచారము కలిగించుచున్నదిగా నున్నది. ఆశ్చర్య మెందుకన్న యితరులను బాధ్యతారహితులుగ ప్రవర్తించువారని నేరమారోపించునపుడు బాధ్యతగలవారు విషయ పరిశీలకులు పత్రికలలోని నానావంటి అల్ప విద్యాధికుల స్టేటుమెంటులలోని విషయములను సరిగా పరిశీలించకయే నిందమోపులు ఆశ్చర్యముకాదే. మార్చి 31 వ తేదీ ఆంధ్రపత్రిక, తత్పూర్వము, దరిమిలా ఆంధ్ర ప్రభ మున్నగు పత్రికలలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘము కాళీపట్టణమునుగురించి చేసిన తీర్మానము అక్రమమని స్పష్టపరచుచూ నేను సుందరయ్యగారు స్టేటుమెంటులో ప్రకటించితిమి: అందు తాము (పట్టాభి) కాళీపట్టణమువచ్చిన రైతులకు బలము చేకూరుచుండు. కాబట్టిఅక్కడకు వెళ్ళలేదని నర్సాపురం తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులైన ఉద్దరాజు రామంగారితో అన్నారని మేము వ్రాసినట్లు పత్రికా పాఠకులందరకు యెరుకయే. దానికి శ్రీ సీతారామయ్యగారు వారి ఆ అభిప్రాయాన్ని సాయిలా పాయిలాగా నాతో (కొ. సమూర్తి) అంటే నేనుదానిని ప్రకటించానని యును, బాధ్యతగల పెద్దమనిషి అలా ప్రకటిస్తే తిట్లు పడటం తప్పవిధి కాబోలునని ఊరుకొనినట్లుగా బహిరంగసభలో ఉపన్యసించుట, బాధ్యతగలవారు పత్రికలలోని వాక్యములను సరిగ పరిశీలించకయే నిందమోపుటలో వారి ఉద్దేశ్య మేమనుకొనవలయును.

ఎంకైవ్వరీగురించి స్టేటుమెంటు

నేను కాళీపట్టణము రైతుల ఎంకైవ్వరీలో పాల్గొనవలదని ప్రకటించితిని. దరిమిలా శ్రీ నారాయణరాజుగారితో మాట్లాడినవిమ్మట పైరులను విచారణలో పాల్గొనవలసినదిగా కోరుచూ మరల నేను ప్రకటనచేయుట, రోజుకొక స్టేటుమెంటు నావంటివాడు యివ్వలదు గాని తమవంటివారు యివ్వజాలరని తెల్పిరి. నిజమే దూరదృష్టిగలవారికి, లేని నావంటివారికి తేడా యుండుట సహజమే. కాని యీ సందర్భమున నా ప్రథమ ప్రకటనలోని భావము అవలోకించినచో, ఏ కలెక్టరైతే అచ్చట జరిగిన వ్యవహారముల కన్నిటికి బాధ్యులో, అట్టివారిని ప్రభుత్వము విచారణకర్తగా నియమించుటవలన రైతులకు అన్యాయము కలుగునని స్పష్టపడుచున్నది ప్రభుత్వము ఏ ఉద్దేశ్యముతో విచారణ సాగించుచున్నదో, విచారణలో ఏ పద్ధతిని అవలంబించదలంచినదో, ప్రభుత్వ ప్రకటనలో స్పష్టముగా లేనప్పుడు, నేను ప్రథమమున ఒసంగిన ప్రకటన పొరపాటు కాదేరదని నేటికిని స్పష్టముగ చెప్పగలను. నేను ఆ ప్రథమ ప్రకటన చేయకముందే ఆ విషయమై శ్రీ నారాయణరాజుగారికి ఉత్తరము వ్రాయగా, వారికది చేరకపోవుట, వారు నాకు జవాబు యివ్వకపోవుటవలన, విచారణ కాలము సమీపించుటవలన రైతుల శ్రేయస్సునకే విచారణలో పాల్గొనవలసినదిని. సాధారణముగా కోర్టులోని జడ్జీగానైననూ, పక్షపాతము వహించి విచారించుచున్నాడని ఒకపార్టీకి తోచినప్పుడు, తమకేసును, మరొక జడ్జీగారికి మార్చవలసినదని కోరుట న్యాయము వాంఛించు ప్రతివారికి స్వాభావికము, న్యాయసమ్మతమైన హక్కు. శ్రీ నారాయణరాజుగారు ఏలూరు వచ్చినతరువాత వారితో మాట్లాడిన విషయములనుబట్టి యీ విచారణవలన రైతులకు అన్యాయము కలుగదని తోచినందున, రైతుల శ్రేయస్సుకొరకు, విచారణలో పాల్గొనవలసినదని మరల హెచ్చరించవలసివచ్చినది. యిట్లు మార్పుకొనుటలో తప్పుగాని, బాధ్యతారహిత వర్తనకలదని నేనుకొనజాలను. ఏ బాధ్యతగల వ్యక్తియైనను రైతుల శ్రేయస్సులో సమయానుకూలముగ వ్యవహార ధోరణిని మార్చుకొనవలసి యుండు నను నిర్వివాదాంశము. నేను నా స్వప్రతిష్ఠకై దేవులాడువాడ నగుచో, బాధ్యతారహితముగ వర్తించువాడ నగుచో, ఆందోళనాపోరాటమును పురికొల్పుటయే నాభావము లగుచో, నా ప్రథమ ప్రకటనను మార్చుకొన నగత్య ముండెడిది గాదని పాఠకులు గమనించి యుందురు.

సమాధానమునకు తయారు

కాళీపట్టణము వ్యవహార సందర్భమున శ్రీ సీతారామయ్యగారికి ఒక్క విషయమును హృదయ పూర్వకముగా విశదపరచు చున్నాను. అదేమన వారు ఎంత విషయపరిశీలనతో జమీందారు, రైతుల మధ్య వ్యవహారములను సామరస్యముగ పరిష్కరింప జేయ దూచుచున్నామని చెప్పుకొనుచున్నారో, నేనును ఆ వ్యవహారము ఉభయులకు సామరస్యముగను, న్యాయముగను, పరిష్కరింపబడవలయునని నిరేం ద్రుఢముగ వాంఛించుచున్నాను. మరల పోరాటము తీసుకుపోగనే వ్యవహారమును పరిష్కరించి, రయితుల జీవనభృతికి భంగము లేకుండ చేసినవారికి రయితులు, నేను ధన్యవాదాలు అర్పించ గలము అట్టి పరిష్కారప్రయత్నములకు మా సంపూర్ణ తోడ్పాటు ఉండునని విశ్వసింపగోరుచున్నాను.

మందలింపు

శ్రీ పట్టాభిగారి ఉపన్యాస మంతయు పరిశీలించుచో కాంగ్రెసు సోషలిస్టు నాయకులు, రయితుసంఘములవారు బాధ్యత లేని అల్లరిపిల్ల వాండ్రుగను, పోరాటముల పురికొల్పు అరాజకులుగను కన్పట్టు చున్నది. దేశ స్వాతంత్ర్యము కొరకు కారాగారముల కరిగియు, పలు ఇరుమలకు లోనగుచును, పెక్కుమంది తమ ఆర్థిక దుస్థితిని సరకు గొనకయే అహర్నిశములు దేశ స్వాతంత్ర్యముకొరకై కృషి చేయుచున్న యువకులు, స్వాతంత్ర్య రథమును ముందుకు నెట్టుకొని పోవజూచు చున్న యువకులు భావి స్వాతంత్ర్య పోరాటమునకు బలి యగుటకు సన్నద్ధులయి, తత్ప్రయత్నములలో, నిమగ్నులయి యున్న యువకులపై, యీ విధముగ రాష్ట్రసంఘాధ్యక్షులు నిందలు మోపుట, స్వాతంత్ర్య పోరాటమున దేశ ఐక్యతను పెంపొందించ వలసిన, బాధ్యత గల శ్రీ పట్టాభిగారి లాంటివారికి ధర్మము, ఉచితము కాదని సవినయముగా విశదపరచుచున్నాను.

53 వ కాంగ్రెసు మహాసభకు ఏర్పాటు

బీహారు రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘ సభ

పాట్నా, ఏప్రిలు 11:—

ఈవారాంత ప్రాంతమున యిక్కడ రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతక్రింద బీహారు రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘ సభ జరిగింది. జిల్లా బోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిలుపుట, 53 వ భారత కాంగ్రెసు మహాసభకు యేర్పాటులు మొదలైన విషయములను గురించి సభలో చర్చ జరిగింది. మహాసభను జరపడానికి తగిన స్థలమును స్థిరపరచి సమిత్తం మే నెల రెండవవారంలో బృందావనంలో మళ్ళీ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ జరుగుతుంది.

(అ. ప్రె.)

గాంధి సేవాసంఘసభకు మళ్లీ వాయిదా వేయుట

మే నెల 8 వ తేదీదాకా మహాత్మునకు తీరుబడి లేదు

పాట్నా, ఏప్రిలు 11:—

మే నెల 2 వ తేదీని బృందావనంలో గాంధి సేవాసంఘసభను ప్రారంభించవచ్చునా అని రాజకోటలో వున్న మహాత్మునికిన్ని సేవాసంఘాధ్యక్షుడు కిశోరీలాలు మశ్రూవాలా గారికిన్ని రాజేంద్రప్రసాదుగారు యీవారాంత ప్రాంతమున్న తంతివార్తలను పంపారు. ఈవారాంత కిశోరీలాలుగారు టెలిఫోనులో రెండు సార్లు రాజేంద్రప్రసాదుగారితో మాట్లాడారు. మే నెల 8 వ తేదీవరకు మహాత్మునకు తీరుబడి లేదని కిశోరీలాలుగారు చెప్పారు. గనుక యీసభ మే నెల 2 వ తేదీని జరగదు. ఎప్పుడు జరిగేదీ నిర్ధారణగా రేపు రాజేంద్రప్రసాదుగారు ప్రకటిస్తారు. (అ. ప్రె.)

శైవయువజన సభాహ్వానం

ఈమని, ఏప్రిలు 10:—

ఈ చైత్ర బహుళ నవమి గురువారం (ఏప్రియలు 13 వ తేదిన) నాడు బందరు నిజాంపేటలో శ్రీశివలింగేశ్వరస్వామందు గారి గృహమందు శైవయువజన సభాసమావేశము జరుపబడును గాన యువక మహాశయులందరు విచ్చేసి సభను జయప్రదము గా నేరవేర్చప్రార్థి కులు.

వి. వి. యస్. ఆరాధ్య,
ఆహ్వానసంఘ కార్యదర్శి.

పెనుకొండ బార్ అసోషియేషను

పెనుకొండ, ఏప్రిలు 10:—

పై అసోషియేషన్ అధ్యక్షులుగ బి. వెంకస్వామిఅయ్యరుగారును, యం. నాగేంద్రయ్యగారు కార్యదర్శిగను, బి. టి. కృష్ణమూర్తియ్యలుగారు ట్రెజరరుగా నెన్నుకొనబడిరి. కీ॥ శే॥ సర్ టి. ముత్తుస్వామియ్యర్ గారి జీవితమును గురించి బి. వి. రామన్ గారు ఉపన్యసించిరి. (ఒ. వి.)



జర్మనీ రీచ్ బ్యాంకు ప్రఖ్యాత మాజీ అధ్యక్షుడు డా॥ షాట్ గారు బొంబాయికి రాగా తీయబడిన ఛాయాపటము.

తూర్పు ఆఫ్రికా భారతీయుల దుస్థితి

నేటాల్ ఇండియన్ కాంగ్రెసు ప్రతినిధిప్రకటన

భారతీయులు అప్రమత్తులై వుండవలసిన ఆవశ్యకత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:—

దక్షిణాఫ్రికా కాంగ్రెసువారు ఈదేశమునకు స్వామి భవాని దయాళుగారిని పంపియుండిరి. ఈయన 20 రోజులనుండి ఢిల్లీలో నుండెను. అక్కడనుండి వెళ్లిపోవుచు ఆయన ఈక్రింది ప్రకటన గావించుచున్నారు: —

మూడువారములనుండి నేను న్యూఢిల్లీలో నుంటిని. ఈకాలములో నేను భారత దేశనాయకులను, ప్రభుత్వోద్యోగులను కలసికొని దక్షిణాఫ్రికాలో భారతీయులు పడుచున్న యిక్కట్టులను తెలిపితిని. ఐరోపీయులనుండి భారతీయులను వేరుపరచి ప్రత్యేకగుడెసులలో నుంచుటకు దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారు. ఈముఖ్యవిషయమందు గాంధియహాత్ముడు గనబరిచిన శ్రద్ధకు నేను కృతజ్ఞుడను. దక్షిణాఫ్రికా యూనియనునందలి భారతీయుల కాయనయిచ్చిన సలహా చాల అమూల్యమైనది. ఇందువిషయమై నెహరూగారు సి. ఎఫ్. ఆండ్రూస్ గారుగూడ చాలశ్రద్ధకైకొనిరి. ఇది వర కెన్నడును చేకూరనటువంటి స్వీట్యాండ్ లెఫ్టినెంటును అమలులోనికి రాకుండ తాము తమ చేతనైనన్ని ప్రయత్నములు చేయుచుండిరని భారతప్రభుత్వ సభ్యులైన సర్ జగదీశ్ ప్రసాదు, సర్ రిజా శంకర్ బాజపాయగారు చెప్పిరి. ఈ శాసనమె అమలులోనికివచ్చినా భారతీయులకు చాల అవస్థలు వాటిల్లును దక్షిణ ఆఫ్రికాలో నీతిగతులు చక్కబడినవి గదాయని భారతీయులు ఉదాసీనభావమువహించి యుండరాదు. ముందు మన అజాగ్రత్తవలన నష్టము కలుగకుండ భారతీయులు చాల జాగరూకులై యుండవలెను.

పత్రికలకు కృతజ్ఞత

యూనియను నందలి భారతీయుల పక్షము వహించి ఈ దేశపత్రికలు వ్రాయుచున్నందుకు నేను కృతజ్ఞుడను. దక్షిణ ఆఫ్రికా భారతీయుల జాతి వైషమ్యమునకు ఆహుతి గాకుండ భారతీయులు సర్వశక్తుల మహాయోగులు గాక యని కోరుచున్నాను."

స్వామిభవాని దయాళుగారు చేపట్టిన అత్యరుగు వెళ్లుచున్నారు. రావోవు కాంగ్రెసువారు వరకు స్వామి భారతదేశములో నుండును. భారతీయులను ఐరోపీయుల నుండి వేరుపరచు సూచనలను ప్రతిఘటించుటకు ప్రతి రాష్ట్రీయువారి సాయమును ఆయన పొంద బ్రయత్నించును.

(అ. ప్రె)

టాంకీ సంస్థానంలో సంస్కరణాలు

నవాబుగారి పుట్టినదినం దర్బారులో ప్రకటన

ఢిల్లీ, ఏప్రిలు 11 —

టాంకులో యీవారాంత నవాబుగారి పుట్టినదినము దర్బారుజరిగినది.

"గ్రామాలలో పంచాయతులూ పరగణాలలో బోర్డులనూ స్టేటు అసెంబ్లీని యేర్పరచవలెను. స్టేటు కౌన్సిలువారు దీనినిసరించి 1939 అక్టోబరు నెలాఖరులోగా నివేదికనుపంపవలెను 1949 జనవరిలో అసెంబ్లీ ప్రారంభంకావలెను అన్ని సంఘాలలోను ప్రజల ప్రతినిధులు వుండవలెను. యూనివర్శిటీ విద్య యిక్కడకు. 25 యేండ్లు అనుభవించాలి ఇప్పుడు పైన 20 యేండ్లుమాత్రమే ఇవ్వబడు యూనివర్శిటీ విద్య నభ్యసించువారి నందరినీ కూడా 20 యేండ్లు పూర్తికాగానే వదలివేయవలెను" అని దర్బారులో నవాబుగారు ప్రకటించారు

(అ. ప్రె)

పంజాబు సంస్థానాల ఏజెంటుపదవి

లాహోరు, ఏప్రిలు 11 —

పంజాబు సంస్థానాలకు గవర్నరు జనరలు యేజెంటుగావున్న సర్ హెచ్. విల్బరు పోర్సు బెలుగారు యీనెల 13 వ తేదీని పుష్యోగమునుంచి విరమిస్తారు. ఆనాడే లాహోరునుంచి వెళ్లిపోతారు. సి. టి. స్క్రీనుగారు ఆనాడు మధ్యాహ్నమే ఏజెంటుపదవిని స్వీకరిస్తారు. అప్పుడు 13 ఫిరంగులను వేస్తారు. (అ. ప్రె)

విశాఖపట్నము జిల్లా జడ్జీ కోర్టులో

O. P. No. 39 of 1939

పిటిషనరు:- ముఖిర సుబ్బారావు.

విశాఖపట్నము కాపరస్తులు లేటు మాదిభట్ల వెంకటకృష్ణదాసుగారు వ్రాసిన రిజిస్టరీలు నామా ప్రకారం రావలసి పోయిన యిన్నూరెన్సు పగైరా పైకములు వగైరా ఇవ్వదగిన పిటిషనరు ప్రకారం చలామణి చేయుటకుగాను పిటిషనరు పైనెంబరున పిటిషను దాఖలు చేసెను. సదరు పిటిషనులో ఆరోపణలు కలవారు పై కోర్టువారి యెదుట 1939 వ సంవత్సరము ఏప్రిల్ నెల 21-వ తేదీ పగలు 11 గంటలకు హాజరయి మనవి చేసుకోవలెను.

విశాఖపట్నం 4-4-1939 } M. V Krishna Rao, పిటిషనరు పరం వకీలు

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 6, 7 & Thambu Chetty Street, G.T. Madras Editor:— S. SAMBHUPRASAD